ANDHRA PATRIKA
Regd. NO. H/HD. 231
ఉదయం

ఆంధ్రపత్రిక

PUBLISHED SIMULTANEOUSLY FROM HYDERABAD & VIJAYAWADA

వ్యవస్థాపకులు : దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

హైదరాబాదు గురువారం 7-1-88 సంపుటం : 74 సంచిక : 277 పుటలు : 8 వెల : 90 పైసలు

వెంగళరావుగారూ,

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, జనవరి 6 :

రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శించే ముందు కేంద్రప్రభుత్వంలోని లోపాలను సరిదిద్దుకోవలసిందిగా ముగ్గురు రాష్ట్రమంత్రులు కేంద్ర పరిశ్రమల శాఖామంత్రి శ్రీ జంగా వెంగళరావుకు సలహా ఇచ్చారు.

పంచాయతీరాజ్ శాఖ మంత్రి శ్రీ కడియం రామచంద్రరావు, రోడ్లు, భవనాల శాఖ మంత్రి శ్రీ కె. జానారెడ్డి, వ్యవసాయశాఖ మంత్రి శ్రీ వసంత నాగేశ్వరరావు బుధవారం పత్రికల వారితో మాట్లాడుతూ, శ్రీ వెంగళరావు విస్మ చేసిన ప్రకటనకు తీవ్ర అభ్యంతరం తెలిపారు.

రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సంక్షోభంలో పడిందనీ, రు 500 కోట్ల బిల్లులు చెల్లించకుండా నిలిచిపోయాయనీ శ్రీ వెంగళరావు చేసిన ప్రకటనను ఆ మంత్రులు ప్రస్తావిస్తూ, కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ రు. 12 వేల కోట్ల లోటులో ఉందనీ, గనుక శ్రీ వెంగళరావు ముందు తన ఇంటిని చక్కదిద్దుకోండి మంచిదని సూచించారు.

అసలు ప్రభుత్వం చెల్లించ వలసిన మొత్తం కోట్లు బిల్లులు గూర్చి వాస్తవం తెలుసుకోవడానికి విలేకరులు ప్రశ్నలు అడిగారు. మంత్రులు దానికి సమాధానం దాటవేశారు.

1982-83లో ప్రణాళికా వ్యయం రు. 564 కోట్లు ఉండగా, 86-87 నాటికి దానిని రు. 1204 కోట్లకు పెంచుకోగలిగామనీ, ఈ వ్యయంలో కేంద్రం అందించిన సహాయం 80-81లో 35 శాతం ఉండగా, 87-88 నాటికి అది 25.3 శాతానికి తగ్గిపోయిందనీ, రాష్ట్ర ఆర్థిక వనరులను పెంచుకోవడంవల్లనే ప్రణాళికా వ్యయం పెంచుకోగలిగామని వాడు వివరించాడు.

ఆ ప్రగతిని విమర్శించి శ్రీ వెంగళరావు ఏదో విమర్శ చేయడం కోసమే యనుచు వాడు అన్నాడు.

కేంద్ర పరిశ్రమల మంత్రిగా, ఈ రాష్ట్ర ప్రతినిధిగా శ్రీ వెంగళరావు రాష్ట్రానికి చేకూర్చిన ప్రయోజనమేమీ లేదని వాడు విమర్శించాడు.

రాష్ట్రంలో కలర్ ట్యూబులు కర్మాగారానికి పర్మిట్ కంపెనీ ముందుకువస్తే కేంద్ర ప్రభుత్వం అనుమతివ్వలేదనీ, నాప్తా కెమికల్ కర్మాగారాలు, సహజ వాయువు ఆధారంగా నెలకొల్పే పరిశ్రమ కోల్కాతా సమీపంలో ఏర్పాటు చేయడానికి అనుమతి ఇవ్వలేదనీ వాడు పేర్కొన్నాడు.

అప్పుడు 5 లక్షల 35 వేల 773 పంప్ సెట్లకు విద్యుత్ సౌకర్యం కల్పించగా, ఇప్పటికి అసంఖ్యాకం 8 లక్షల 71 వేల 856కు పెరిగిందన్నాడు. అప్పుడు 404 విద్యుత్ సబ్ స్టేషన్లు ఉండగా, ఈనాడు 767 ఉన్నాయన్నాడు.

భారత భారీ విద్యుత్ పరికరాల సంస్థ రూపొందించిన 500 మెగావాట్ల జెనరేటర్‌ను రామగుండంలోని ఎన్.టి.పి.సి.కి జూలైలో రావాలనీ, అయితే ఇక్కడ విద్యుత్ కొరత ఉన్నందున నాప్తా కెమికల్ కర్మాగారాలు, సహజ వాయువు ఆధారంగా నెలకొల్పే పరిశ్రమ కోల్కాతా సమీపంలో ఏర్పాటు చేయడానికి అనుమతి ఇవ్వడం లేదనీ వాడు పేర్కొంటూ, శ్రీ వెంగళరావు విస్మ చేసిన ప్రకటనకు తీవ్ర అభ్యంతరం తెలిపాడు.

రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సంక్షోభంలో పడిందనీ, రు 500 కోట్ల బిల్లులు చెల్లించకుండా నిలిచిపోయాయనీ శ్రీ వెంగళరావు చేసిన ప్రకటనను ఆ మంత్రులు ప్రస్తావిస్తూ, కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ రు. 12 వేల కోట్ల లోటులో ఉందనీ, గనుక శ్రీ వెంగళరావు ముందు తన ఇంటిని చక్కదిద్దుకోండి మంచిదని సూచించాడు.

అసలు ప్రభుత్వం చెల్లించ వలసిన మొత్తం కోట్లు బిల్లులు గూర్చి వాస్తవం తెలుసుకోవడానికి విలేకరులు ప్రశ్నలు అడిగారు. మంత్రులు దానికి సమాధానం దాటవేశారు.

1982-83లో ప్రణాళికా వ్యయం రు. 564 కోట్లు ఉండగా, 86-87 నాటికి దానిని రు. 1204 కోట్లకు పెంచుకోగలిగామనీ, ఈ వ్యయంలో కేంద్రం అందించిన సహాయం 80-81లో 35 శాతం ఉండగా, 87-88 నాటికి అది 25.3 శాతానికి తగ్గిపోయిందనీ, రాష్ట్ర ఆర్థిక వనరులను పెంచుకోవడంవల్లనే ప్రణాళికా వ్యయం పెంచుకోగలిగామని వాడు వివరించాడు.

ముందు మీ ఇల్లు చక్కదిద్దుకోండి

మల స్థాపనకు కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇవ్వలేదని ముగ్గురుమంత్రులు తెలిపారు.

ఈ రాష్ట్ర ప్రతినిధిగా కేంద్ర ప్రభుత్వంలో ప్రధానమైన శాఖను నిర్వహిస్తూ శ్రీ వెంగళరావు రాష్ట్ర ప్రగతికి చేసిన కృషి ఏమిటని వాడు ప్రశ్నించాడు.

గత అయిదేళ్ళలో తెలుగుదేశం ప్రభుత్వం ఏమి ప్రగతిని సాధించిందో వార్షికోత్సవాలు నిర్వహిస్తోందని శ్రీరావు చేసిన ప్రకటనను వాడు ఖండించాడు.

1982-83 వరకు 13 లక్షల హెక్టార్లను సాగులోకి తేగా, ఇప్పటికి అది స్తబ్ధం 17.5 లక్షల హెక్టార్లకు పెరిగిందని వాడు చెప్పాడు.

1982-83లో విద్యుత్ ఉత్పాదక శక్తి 2736 మెగావాట్లు ఉండగా, 86-87 నాటికి అది 3600 మెగావాట్లకు పెరిగిందన్నాడు.

అప్పుడు 5 లక్షల 35 వేల 773 పంప్ సెట్లకు విద్యుత్ సౌకర్యం కల్పించగా, ఇప్పటికి అసంఖ్యాకం 8 లక్షల 71 వేల 856కు పెరిగిందన్నాడు. అప్పుడు 404 విద్యుత్ సబ్ స్టేషన్లు ఉండగా, ఈనాడు 767 ఉన్నాయన్నాడు.

భారత భారీ విద్యుత్ పరికరాల సంస్థ రూపొందించిన 500 మెగావాట్ల జెనరేటర్‌ను రామగుండంలోని ఎన్.టి.పి.సి.కి జూలైలో రావాలనీ, అయితే ఇక్కడ విద్యుత్ కొరత ఉన్నందున నాప్తా కెమికల్ కర్మాగారాలు, సహజ వాయువు ఆధారంగా నెలకొల్పే పరిశ్రమ కోల్కాతా సమీపంలో ఏర్పాటు చేయడానికి అనుమతి ఇవ్వడం లేదనీ వాడు పేర్కొంటూ, శ్రీ వెంగళరావు విస్మ చేసిన ప్రకటనకు తీవ్ర అభ్యంతరం తెలిపాడు.

మహారాష్ట్ర, మధ్యప్రదేశ్‌లు ముందు ఈ రాష్ట్రానికి విద్యుత్ సరఫరా చేయిస్తామని శ్రీ వెంగళరావు ప్రకటించినప్పటికీ, ఆ రాష్ట్రాలు ముందు విద్యుత్ రాలేదని వాడు చెప్పాడు. వైజేపీ, కల్పకం విద్యుత్ కేంద్రాలలో ఆంధ్రప్రదేశ్‌కు రావలసిన వాటా రావడం లేదని వాడు తెలిపాడు.

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, జనవరి 6:

హైకోర్టు తమ రీడ్సులో, ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావుపునేరం చేసినట్లు అయిదు అరోపణల్లో ప్రాథమిక సాక్ష్యాధారాలు వున్నాయని చెప్పినప్పటికీ, తెలుగుదేశంపార్టీ పరోక్షంగా ఎన్నుకోలేని దుస్థితిలో వుందని ప్రదేశ్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శ్రీ జి. వెంకటస్వామి బుధవారం మేరిలకం నియ్యం కిలో అడు రూపాయలు పలుకుతున్నదని ఆయన అన్నాడు.

1983నాటికి సుఖంగావున్న సంసారాలు ఇప్పుడు దుఃఖం అనుభవిస్తున్నాయనీ ఎన్.టి.ఆర్. మాత్రం సుఖం అనుభవిస్తున్నారని శ్రీ వెంకటస్వామి తెల్పాడు.

శ్రీ కోట పున్నయ్య మాట్లాడుతూ తె.దే. పార్టీ సమావేశంలో ఎన్.టి.

ఇంకా వంతపాడటం నమ్మలేని విచిత్రం

ఇక్కడ వ్యాఖ్యానించాడు.

తె.దే. శాసనసభ్యుల సమావేశం తీరు చూస్తే, ఎన్. టి. ఆర్. పార్టీకి అతీతుడని, ఆయన లేకుండా ఆపార్టీకి స్వతంత్ర ఉనికి లేదని విదితమయిందని శ్రీ వెంకటస్వామి పత్రికా గోష్ఠిలో అన్నాడు.

పార్లమెంటు మాజీసభ్యుడు శ్రీ కోట పున్నయ్య కూడా పత్రికాగోష్ఠికి హాజరయ్యాడు. ఎన్.టి.ఆర్. వ్యక్తిగత నమ్మకానికి వ్యతిరేకంగా, హైకోర్టు స్పష్టంగా తీర్పు ఇచ్చినప్పటికీ తె.దే పార్టీ ఎన్.టి.ఆర్. చర్యలను సమర్థించడం విడ్డూరంగా వుందని శ్రీ వెంకటస్వామి చెప్పాడు.

మాజీ రాష్ట్రపతి శ్రీ నీలం సంజీవ రెడ్డి చేసిన సూచనను ఎన్.టి.ఆర్. స్వీకరించి, భావిరాలకు ఆదర్శం కావాలని శ్రీ వెంకటస్వామి సలహాఇచ్చారు.

సన్యాసిసుఖ్ సంసారిదుఖ్

ఎన్.టి.ఆర్.హయాంలో 'సన్యాసి సుఖ్ సంసారిదుఖ్' పరిస్థితి ఏర్పడిందని శ్రీవెంకటస్వామి అన్నాడు. ఎన్.టి.ఆర్. అధికారంలోకి రాకముందు, వచ్చిన వెంటనే రాష్ట్రంలో రాజలు అమలు చేస్తామన్నారనీ అయితే రాష్ట్రంలో రాజలు రారాజధాన్ని అంటాయని శ్రీ వెంకటస్వామి చెప్పాడు.

కాంగ్రెస్ హయాంలో మేరిలకం నియ్యం కిలో 1.35 పైసలు వున్నందుకు 150పైసల నియ్యం పరకంపట్ల ప్రజలు మొగ్గుచూపలేదనీ ఇప్పుడు కోరు స్థితిలోపుందని ఆర్థమవుతోందని అన్నాడు. ఎన్.టి.ఆర్. చెట్టులేనిచోట ఆముదంచెట్టు మహావృక్షం అన్నట్లు చెలామణిఅవుతున్నారని శ్రీ పున్నయ్య విమర్శించాడు.

"రాజీనామా చేయటం నైతిక విధి కాదా?"

హైదరాబాద్, జనవరి6

ఇటీవల రాష్ట్ర హైకోర్టు వెలువరించిన తీర్పు ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి. రామారావుకు సంబంధించినంతవరకూ ఆయన అధికార దుర్వినియోగపరచారని స్పష్టం చేసిందని రాష్ట్ర లోకదళ్ అధ్యక్షుడు సర్దార్ గౌతు లచ్చన్న, కార్యనిర్వాహక అధ్యక్షుడు శ్రీ పాండురంగారావు ఉపాధ్యక్షుడు శ్రీ నాదెండ్ల వెంకటేశ్వర రావులు ఒక సంయుక్త ప్రకటనలో అన్నారు.

రాష్ట్రంలోని అత్యున్నత న్యాయస్థానం దృష్టిలో దోషిగా ప్రాథమిక సాక్ష్యాధారాలు లభించిన వ్యక్తి ముందు తన పదవికి రాజీనామా చేసి తరువాత సుప్రీంకోర్టులో అప్పీలు ద్వారా తన నిర్దోషిత్వాన్ని నిరూపించుకోవచ్చునని వాడు సూచించాడు.

టోపోర్స్, ఫెయిర్‌ఫాక్స్ వంటి వాటితో సంబంధంవుందని అరోపిస్తూ, ఆ అరోపణలలో కోర్టుకు వెళ్ళకపోయినా ప్రధాని శ్రీ రాజీవ్ రాజీనామా చేయాలని యితర ప్రతిపక్షాలతో సహా శ్రీ ఎన్. టి. రామారావు, ఆయన పార్టీ డిమాండ్ చేస్తున్నాయని వాడు అన్నాడు. ఈ సమయంలో తనపై అరోపణలలో ప్రాథమిక సాక్ష్యాధారాలున్నట్లు కోర్టు అభిప్రాయపడితే నైతిక బాధ్యత వహించి రాజీనామా చేయటం శ్రీ రామారావు విధికాదా? అని వాడు ప్రశ్నించాడు.

దురదృష్టవశాత్తు శ్రీ రామారావు, ఆయన పార్టీ దానికి రాజకీయ విషయంగా మార్చి ఏ ప్రజాస్వామ్య దోరణికి యింతకు ముందు తెలియని "బల ప్రదర్శన" సాగిస్తున్నారని వాడు ఒక ప్రకటనలో విమర్శించాడు.

శ్రీ రామారావుకు ప్రజాస్వామ్య విలువలపై ఏ మాత్రం గౌరవం వున్నా రాజీనామా చేసి, అప్పీలుకు వెళ్ళటానికి సమయం మించిపోలేదని వాడు సలహాయిచ్చాడు.

87 జులైనుంచి డి.ఎ. పెంపు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, జనవరి 6:

ప్రభుత్వ సిబ్బందికి 1987 జూలై 1వ తేదీ నుండి కడపు బత్తెం పెంచుతూ రాష్ట్రప్రభుత్వం ఉత్తర్వు జారీ చేసింది.

సవరించిన వేతనాల ప్రకారం నెలకు రు. 3,500 వరకు జీతం పొందేవారికి 13శాతం, రు. 3,501 నుండి రు. 6,000 వరకు జీతం గల వారికి 9 శాతం (నెలకు కనీసం రు. 455పు రూపాయి), రు. 6 వేలపైన జీతనం పచ్చేవారికి 8 శాతం, (నెలకు కనీసం రు. 540 రూపాయి) కడుపుబత్తెం చెల్లించబడుతుంది.

ఈ పెంచిన కడుపుబత్తెం 1988 జనవరి జీతనాలతో చెల్లిస్తారు. 1987 జూలై నుండి డిసెంబర్ వరకు చెల్లించవలసిన డి. ఎ. బకాయిలను స్టేట్ ప్రావిడెంటు ఫండ్ అకౌంటులో ప్రభుత్వం జమ చేసి 1989 ఏప్రిల్‌లో ఉద్యోగులకు చెల్లిస్తుంది.

ఏ ఉద్యోగి అయినా రిటైర్ అయినవో లేదా చనిపోయిన సందర్భాలలో 12శాతం వడ్డీతో ఈమొత్తాన్ని వెంటనే చెల్లిస్తారు.

ప్రభుత్వఉద్యోగులకు, జిల్లా ప్రజాపరిషత్తులోని బోధన, బోధనేతర సిబ్బందికి, మండల ప్రజాపరిషత్ సిబ్బందికి, పురపాలక సంఘాలు, గ్రామ పంచాయతీలు, జిల్లా గ్రంథాలయసంస్థలు వ్యవసాయమార్కెట్ సంఘాలలోని సిబ్బందికి ఈ డి.ఎ. పెంపుదల వర్తిస్తుంది.

రెగ్యులర్ పే స్కేలుపై సెంసరిపేతనం పొందుతున్న బోర్డ్ కార్పొరేషన్లలో పనిచేస్తున్న ఉద్యోగులకు గూడా ఇది వర్తిస్తుంది.

ఏలూరులో రాష్ట్రస్థాయి జిల్లా మహాసభలు

హైదరాబాదు, జనవరి 6:

ఆంధ్రప్రదేశ్ ఎన్.జి.ఓ అసోసియేషన్ 12వ రాష్ట్ర మహాసభలు 7 నుంచి 9 వరకు ఏలూరులో జరుగుతాయి. ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు ప్రారంభం చేస్తారు. మంత్రి శ్రీ కె. రామచంద్రరాజు సభనీడు అవిష్కరిస్తారు. శ్రీ కాళీ విశ్వనాథం అధ్యక్షత వహిస్తారు. 9న ఎన్నికలు జరుగుతాయి.

ఇది రాజీనామాకు బంగారంలాంటి అవకాశం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, జనవరి 6:

రాజీనామా కోసం హైకోర్టు బంగారం లాటి అవకాశాన్ని కల్పించిన ఎన్టీ రామారావు ఇప్పటి వరకు ఒక నిర్ణయానికి రాకపోవటం ఆయన మానసిక దౌర్బల్యాన్ని తెలియచేస్తోంది' అని మాజీ ముఖ్యమంత్రి శ్రీ నాదెండ్ల భాస్కరరావు వ్యాఖ్యానించాడు.

బుధవారం సాయంకాలం పత్రికా ప్రతినిధుల సమావేశంలో శ్రీ భాస్కరరావు మాట్లాడుతూ 'హైకోర్టు ఇచ్చిన తీర్పు ఎన్టీఆర్‌కు సంబంధించినంత వరకు స్పష్టంగా వుంది.

ఆ తీర్పుమాదిరేకనపడ్తోంది. తీర్పు వెలువడిన వెంటనే రాజీనామా చేస్తే సబబుగా వుండేది. ఏదేవో కారణాలు చెప్పి ఇప్పుడు రాజీనామా చేశాడను కోండి. స్వచ్ఛందంగా చేసినట్లు కనబడదు" అని మాజీ వ్యాఖ్యానించాడు.

హైకోర్టు ఇచ్చిన తీర్పుపై తె. దే. నాయకులు ప్రస్తుతం చేస్తున్నవ్యాఖ్యలు అర్థంతరకరంగా వున్నాయని ఆయన పేర్కొంటూ ఇలా వ్యాఖ్యానించటం సబబు కాదన్నాడు.

రాష్ట్ర ప్రయోజనాల కోసం నేనలం దించేందుకు తె. దే. శాసన సభ్యుల్లో ఇంకా ఉత్సాహమున్నదని ఆయన అన్నాడు.

"నాలాటి మొనగాడు ఎవరైనా వుంటే వచ్చిహుర్రోంది అంటాడేంటి? ఎమ్మెల్యేలు ఎమ్మెల్యేలు గానేవచ్చారు గాని నాటకాలేసి రాలేదే! అందుకే వాళ్ళు వచ్చి హుర్రోలేదు" అని శ్రీ నాదెండ్ల అన్నాడు.

"నేనో తప్పునేశా ఎన్టీఆర్‌ని రాజకీయాల్లోకి తెచ్చి, శాసన సభ్యులంతా మళ్ళీ ఇప్పుడు అతణ్ణి బలపర్చి మరింత తప్పు చేయవద్దని సలహా ఇస్తున్న"అని శ్రీ నాదెండ్ల అన్నాడు.

ఎన్టీఆర్‌తో పాటు మేమంతా పదవీ స్వీకారం చేశాం. ఆ తర్వాత అతణ్ణి రాష్ట్రపతి భవన్‌లో కూర్చోబెట్టాను. అది జనవరి 9వ తేది. రామన్ వస్తే ఏదైనా ఒక బిల్ పాస్ చేయించు అని చెప్పి వెళ్ళాను. అయితే నాకు తెలియకుండానే నాచేతం తూము మినహాయింపు ఉత్తర్వు జారీ చేయించుకున్నాడు. మొన్న తీర్పు పూర్తి పాఠం నేను చదివి ఆశ్చర్యపోయాను జనవరి 9న ఈ పనికి పాల్పడినట్లుంది. అంతే పదవి స్వీకారంచేయగానే స్వప్రయోజనాలకోసం పాల్పడినాడు" అని ఆయన ఆశ్చర్యాన్ని వ్యక్తం చేశాడు.

పల్లకి మోసినవారేరీ ?

"ఏదీ వాళ్ళంతా ఎక్కడున్నారు! మేనాలమోస్తూ 'వాహోం' 'వాహోం' అన్న వాళ్ళు ప్రజాస్వామ్య రక్షణంబూటుకాలు మీదమోసిన వాళ్ళు నోరు విప్పరే ఈ తీర్పు విషయంలో" అని ఆయన ప్రతిపక్షాలను ఎద్దేవా చేశాడు.

ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ శీనయ్యజంట పిలుపు ధైర్యంకాదేమో అని ఆయనఅన్నాడు.

మరో ప్రశ్నకు జవాబిస్తూ "తప్పు చేసిన వాళ్ళమంతా ఏకమయ్యేతరుణం ఆసన్నమైనట్లు కనపడ్తోంది" అని ఆయన చెప్పాడు.

ఎన్నికల సంస్కరణలపై నెలాఖరులోగా నివేదిక

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, జనవరి 6 :

స్థానిక సంస్థల ఎన్నికల సంస్కరణం బిల్లుపై నియమించ బడిన సెలెక్ట్ కమిటీ ఈ నెలాఖరులోగా నివేదికను ప్రభుత్వానికి సమర్పించగలదని పంచాయతీరాజ్ శాఖ మంత్రి శ్రీ కడియం రామచంద్రరావు తెలియజేశాడు.

సచివాలయంలో బుధవారం పత్రికల వారు మంత్రిని కలుసుకొని, గ్రామ పంచాయతీ ఎన్నికల గూర్చి అడగ్గా, స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు ఎన్నికల సంఘం ద్వారా జరపాలని ప్రభుత్వం ప్రతిపాదించిన ఎన్నికల సంస్కరణలలో పేర్కొనవలసి జరిగిందని అబిల్లుపై నియమించిన సెలెక్ట్ కమిటీ ఈ నెలాఖరు తన నివేదికను ఇవ్వగలదని చెప్పాడు.

జనవరిలోగా గ్రామ పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం హైకోర్టు అనుమతి పొంది ఉన్నప్పటికి ఆయన చెప్పాడు.

సెలెక్షన్ కమిటి నివేదిక ఇచ్చాక ఆ బిల్లును శాసన సభ ఆమోదించవలసి ఉంటుంది.

ఇంకా నిర్ణయం తీసుకోలేదు

ఈ సమయంలో ఆలస్యమయ్యే పక్షంలో పంచాయతీ ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం హైకోర్టును కొంత గడువు కోరుతుంది. లేని పక్షంలో పాత పద్ధతి లోనే ఎన్నికలు నిర్వహించ దలిస్తే ఈ నెలాఖరులోగానే ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేసి, కార్యక్రమాలు ప్రారంభించవచ్చునని మంత్రి అన్నాడు. ఈ విషయంలో ప్రభుత్వం ఇంకా ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు.

జయలలితకు సహకరిస్తే క్రమశిక్షణాచర్య

మద్రాసు, జనవరి 6 :

జయలలితకు సంగ సంబంధం ఏర్పాట్లు చేసే వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని ఎ.ఐ.ఎ.డి.ఎం.కె. పార్టీకి చెందిన రెండు మంది కార్యవర్గ సభ్యులు హెచ్చరించారు.

బహిరంగ జయలలితపార్టీ వ్యవస్థాపకుడు కీ.శే. ఎం. జి. ఆర్. రూపొందించిన నియమ నిబంధనలను వ్యతిరేకంగా పనిచేస్తున్నారని వారు ఒక సంయుక్త ప్రకటనలో అరోపించారు. అమె పక్షంను సమర్థించే వారెవరైనా పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినట్లేనని, క్రమశిక్షణాచర్యకు గురి కావలసి వస్తుందని వారు హెచ్చరించారు.

ఈ బహిరంగ సభకు హాజరయిన వారిపై చర్య తీసుకుంటామని హెచ్చరించిన యీ ప్రకటనపై పార్టీ జనరల్ కౌన్సిల్ అధ్యక్షుడు శ్రీ వీరమణి, సీనియర్ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి శ్రీ రామనాథం, ఉప ప్రధాన కార్యదర్శులు శ్రీ కాలిముత్తు, డాక్టర్ హుండే, కోశాధికారి శ్రీ మాధవన్, లెజిస్లేచర్ కార్యదర్శి శ్రీ మంగళ్యవాడి ముత్తు, యువజన విభాగ కార్యదర్శి శ్రీ ప్రభాకర్, విద్యార్థి విభాగానికి చెందిన శ్రీ రియాజుద్దీన్, కార్మిక విభాగానికి చెందిన శ్రీ నేయిముదుగన్ సంతకాలు చేశారు.



[illegible]

ఆంధ్రప్రదేశ్ పరిపూర్ణ బంద్

9-1-1988 తేదీ శనివారం

శీనయ్య పిలుపు - రాష్ట్రానికి కొత్తమలుపు

నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి (శీనయ్య) బి.ఎ.,బి.ఎల్.
ఎం. ఎల్. ఏ.
(మాజీ రెవెన్యూమంత్రి)

9-1-1988 తేదీ శనివారం రాష్ట్రమంతా బంద్

జయప్రదం చేయప్రార్థన

శీనయ్య సేన

ఏజంట్లు కావలెను

ఈ క్రింది పట్టణంలో ఆంధ్రపత్రిక, ఆంధ్రసచిత్ర వారపత్రిక, కలువబాల, బాలరంజని, భారతి, సినిమా రంజనిలను వారిస్వంతభాధ్యతపై విక్రయించుటకు న్యూస్ వెండర్లు కావలెను.

ఊరు : ధర్మవరం

జిల్లా : అనంతపురం

మేనేజరు, ఆంధ్రపత్రిక

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

సాంఘిక సంక్షేమం, డిప్యూటి డైరెక్టర్ వారి కార్యాలయం, నిజామాబాద్

Rc. No. G/1750/87 తేది : 20-12-87

టెండరు నోటీసు

నిజామాబాద్ జిల్లాలో నడుపబడుతున్న సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలలకు సైన్సు పరికరాలు సరఫరాచేయుటకుగాను రిజిస్టరైన సంస్థల నుండి మాత్రమే సీలుచేసిన టెండర్లు కోరబడుచున్నవి.

టెండరుకుగల షరతులు నిజామాబాద్ జిల్లా సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్స్ సొసైటీ, నిజామాబాద్ వారి పేరున స్టేట్‌బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్, నిజామాబాద్ బ్రాంచిపై తీసికొన్న రూ. 10/- డిమాండ్ డ్రాఫ్టులను చెల్లు పర్చి డిప్యూటి డైరెక్టర్ (ఎస్.జి.జి) సెక్రటరీ, సోషియల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్స్ సొసైటీ నిజామాబాద్ వారి కార్యాలయంనుండి 27-1-88 నుండి 31-1-88 వరకు అఫీసు పేళ్లలో పొందవచ్చును.

సీలుచేసిన టెండర్లు 9.2.88నాడు ఆఫీసు పేళ్లలో అందుకోబడును టెండర్లు తెరచు తేదీ టెండరుదారులకు తరువాత తెలుపబడును.

ఫర్ కలక్టర్/చెయిర్మెన్

ఎస్.జి.జి. రెసిడెన్షియల్ స్కూల్స్ సొసైటీ నిజామాబాద్

తెలుగు సమాచారం Ro. No. 4033/Adl/C2/87

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ఇరిగేషన్ & సి.ఎ.డి. డిపార్టుమెంట్

ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వారి కార్యాలయం మంచిరియాల డివిజన్, హిల్ కాలనీ,

టెండరు నోటీసు

నం. 20/MD/87-88

పైలాన్‌లోని స్టోర్స్ మరియు డిస్పెన్సరీ బిల్.డివిజన్‌లో లభించే ప్రస్తుతం వుపయోగింపబడ్డ కొన్ని యంత్రాలకు చెందిన మిగులు విడి భాగాలను "వున్న దోటనే వున్న విధంగానే" అను పద్ధతిమీద అమ్మకానికి గాను సీలు చేసిన టెండర్లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, మెకానికల్ డివిజను, ఎన్.ఎస్. డ్యాము, హిల్ కాలనీ, వర్గల్ మండలం, మెదక్ జిల్లా, ఆంధ్రప్రదేశ్ (పిన్‌కోడ్-508202 వారిచే వారి కార్యాలయంలో 9-2-1988నాడు మ॥ 3గంటల వరకు అందుకోబడి, అదేరోజు సా. 3.30గంటలకు తెరవబడును.

క్రమ సంఖ్య	విడిభాగాల వివరణ	దరావత్తు రూ.	అమ్మకం వస్తువుతో చేరి టెండరు షెడ్యూలు ఐటెము
1.	వైబ్రేటర్, జాబితా ప్రకారం విడి భాగాలు	2.500	26-25

ఎగ్జిక్యూటివ్ డివిజన్ మంచిర్యాల డివిజన్ హిల్‌కాలనీ-508202

తెలుగు సమాచారం : Ro No. 10/Adl/C2/87

భారత ప్రభుత్వము

ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫిజికల్ మెడిసిన్ అండ్ రిహబిలిటేషన్

హాజీఅలీపార్క్, క్లర్క్‌రోడ్, మహాలక్ష్మి, బొంబాయి-4000034

ఈ క్రింది ఉద్యోగాలకై ధరఖాస్తులు కోరబడుచున్నవి :

1) ఒక అడిషనల్ లెక్చరర్ (ఒకేషనల్ థెరెపీ) షెడ్యూల్డు కులాల వారికి రిజర్వుచేయబడినది.

జీతం స్కేలు : రూ. 1600-50-2300-EB-60-2660

విద్యార్హతలు : (ఎ) థెరాపీలోనందు మాస్టర్స్ డిగ్రీ లేదా దానికంటే ఎక్కువ. (బి) ఒకేషనల్ థెరెపీలోనందు డిప్లమా లేదా తత్సమానమైనది

కోరదగినది : శారీరిక వికలాంగుల వర్గంతో పనిచేసివున్న అనుభవం గల వ్యక్తులకు ప్రాధాన్యత యివ్వబడును.

వయసు : 30 యేండ్ల లోపు.

2) ఒక మెడికల్ సోషియల్ వర్కర్-షెడ్యూల్డు కులము వారికి రిజర్వు చేయబడింది.

జీతం స్కేలు : రూ. 1600-60-2300-EB-60-2600

విద్యార్హతలు : (ఎ) ఒక భారతీయ విశ్వ విద్యాలయంనుండి డిగ్రీ (బి) థెరాపీలోని గుర్తింపబడిన ఒక సంస్థనుండి మెడికల్ సోషియల్ వర్క్‌నందు పోస్టు గ్రాడ్యుయేట్ డిగ్రీ లేదా డిప్లమా లేదా దీనికి సమానమైన విదేశీ అర్హత.

అనుభవం : ఒక దోధవా ఆసుపత్రిలో మెడికల్ సోషియల్ వర్క్‌నందు 2యేండ్ల అనుభవం.

వయసు : 30 యేండ్లు లేదా అలోపు

3) ముగ్గురు స్టెనో టైపిస్టులు : షెడ్యూల్డు కులం, షెడ్యూలు తెగ మరియు మాజీ సైనికోద్యోగులకు ఒకటి చొప్పున రిజర్వుచేయబడింది.

జీతం స్కేలు : రూ. 1400-40-1600-50-2300-ఇబి-60-2606

విద్యార్హతలు : జనరల్ నర్సింగ్ మరియు మిడ్ వైఫరీ నందు డిగ్రి లేదా డిప్లమా.

కోరదగినది : రిహబిలిటేషన్/నర్సింగ్‌నందు అనుభవంనకు ప్రాధాన్యత

వయసు : 30యేండ్లు లేదా అలోపు.

అయితే, పైపోస్టులలో పూర్తిచేసిన పనిదినాలను పై వివరణమేరకు డైరెక్టర్ ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫిజికల్ మెడిసిన్ అండ్ రిహబిలిటేషన్ వారికి 20-1-88 నాటికి చేరునట్లు పంపవలెను.

davp. 554 (78) 87

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by G. Nageswara Rao, at the Andhra Patrika Press Hyderabad - 29. Hyderabad Acting Editor : C. V. Rajagopal Rao, Chief Editor : S. Radhakrishna.

Phones : 66092 66037

ఇటలీ-రష్యాల మధ్య అణ్వస్త్ర తనిఖీ ఒప్పందం

రోమ్, జనవరి 6 :

అమెరికా, రష్యాల మధ్య యిటీవల కుదిరిన ఒప్పందం మేరకు కామిసో క్రూయిజ్ క్షిపణాస్త్రాల తనిఖీకి వీలు కల్పించే పత్రాలను మంగళవారంనాడు ఇటలీ విదేశాంగ మంత్రి శ్రీ గియులియో అంద్రియొట్టి, రష్యా రాయబారి శ్రీ నికొలాయ్ లుంకోవ్ పరస్పరం మార్చుకున్నారు.

ఈనెల మొదటి వారంలో అగ్ర నాయకులు ఒప్పందం కుదుర్చుకున్న వెంటనే, అమెరికా అణ్వస్త్రాలకు స్థావరాలుగావున్న, ఇటలీ, బ్రిటన్, పశ్చిమ జర్మనీ, నెదర్లాండ్స్, బెల్జియం తనిఖీ పద్ధతులను అంగీకరించాయి.

"మధ్యరకపు అణ్వస్త్రశక్తుల కార్యక్రమంపై అగ్రనాయకులుముందు చూపుతో, వైరుధ్యంగాతిసుకున్న నిర్ణయాలను అమలుపరచడానికి మేం కాయకక్షులం కృషిచేస్తాం. ఎందుకంటె యీ ఒప్పందం రాబోయే ఒప్పందాలకు నాంది పలికింది" అని శ్రీ అంద్రియొట్టి విలేకర్లకు తెలిపాడు.

ఈ తనిఖీ ఒప్పందం ఇటలీ పార్లమెంటు యింకా ఆమోదించవలసివుంది.

అగ్ర దేశాలు యీ క్షిపణాస్త్రాల ఒప్పందం పై ఆమోదం తెలిపాక యీ ఒప్పందం అమలులోకి వస్తుంది. దీని వల్ల సిసిలీలోని కొమిసో స్థలాన్ని రష్యా 13 సంవత్సరాల పాటు తనిఖీ చేసే అవకాశం కలుగుతుంది.

ఇక్కడ వున్న పరిమిత వేగం కలిగిన క్షిపణాస్త్రాలను అగ్రనాయకత్వ ఒప్పందం అమలులోకి వచ్చిన 3సంవత్సరాల లోపు నాశనం చేస్తారు.

రాజీనామా డిమాండ్ అర్థరహితం, అవివేకం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 6 :

హైకోర్టు తదితర్పు ఇవ్వకముందే ముఖ్యమంత్రి వదలికి రాజీనామా చేయాలని కాంగ్రెస్, సి.పి.ఐ నాయకులు శ్రీ చెన్నారావును కోరటం వారి అజ్ఞానాన్ని, అవివేకాన్ని దుబుపు చేస్తున్నదని అరుగుడు ప్రభుత్వరంగ సంస్థల చైర్మన్లు విమర్శించారు.

హుసేంగాంధీ చేర్మన్ శ్రీ చంద్రశేఖరరెడ్డి, మాంసం-కోళ్ళ అభివృద్ధి సంస్థ చేర్మన్ శ్రీ రావేటి లక్ష్మీనారాయణ, సైనారిటీ ఆర్థిక సంస్థ చేర్మన్ శ్రీ షరీఫ్, యువశక్తి చేర్మన్ శ్రీ పొట్ల నాగేశ్వరరావు, హస్తకళల అభివృద్ధి సంస్థ చేర్మన్ శ్రీ జాదేపల్లి వెంకట రామశాస్త్రి, విశాఖ చక్కెర కర్మాగారం చేర్మన్ శ్రీ బద్దం నర్సారెడ్డి మంగళవారం నాడు మాట్లాడుతూ పైవిధంగా విమర్శించారు. తె.దే.పార్టీసీ, పార్టీ అధినేతను అప్రతిష్టపాలు చేసేందుకే శ్రీ ద్రోణంరాజు సత్యనారాయణ 196 అరోపణంతో కోర్టులో రిట్ దాఖలుచేయగా, కేంద్రం జోక్యంచేసుకోవల్సిన అవసరం లేదని హైకోర్టు తీర్పువ్యవధంతో తాము ఆశించిన చలితమ దక్కలేదనే విరాశతో కాంగ్రెస్ నాయకులు ముఖ్యమంత్రిని రాజీనామా కోరటం అసందర్భమైన ప్రేలాపనే అవుతుందని వారు విమర్శించారు.

"వారి పొత్తు మాకువద్దు"

కొచ్చిన్, జనవరి 6 :

శ్రీ రాజీవ్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా సమర్థవంతమయిన ప్రతిపక్షాన్ని రూపొందించే కృషిలో తాము ఉభయ కమ్యూనిస్టు పార్టీలలోనూ, ముస్లిం లీగ్‌లోనూ చేసులు కలిపే ప్రసక్తి లేదని బి.జె.పి అధ్యక్షుడు శ్రీ ఎల్.కె అద్వాని స్పష్టం చేశారు.

మూడు రోజుల పాటు జరిగిన పార్టీ జాతీయ కార్యవర్గ సమావేశంలో ఆమోదించిన రాజకీయ తీర్మానం గురించి విలేకరులకు ఆయన తెలిపాడు. "మా పార్టీకి సంబంధించినంత వరకూ వారు యీ కృషిలో మనహాయింపే" అని ఆయన చెప్పారు.

"ప్రతిపక్ష సదస్సుల ద్వారా తయారయ్యే రాజకీయ ప్రత్యామ్నాయాలపై మాకు నమ్మకం లేదు. ఈ సదస్సులు ఏ ప్రయోజనాన్ని సాధించలేవు" అని ఆయన అన్నాడు.

సంబూద్రిపాద్ విమర్శ

కమ్యూనిస్టులపై బి.జె.పి. చేసిన తీవ్ర విమర్శలను సి.పి.ఎం. ప్రధాన కార్యదర్శి శ్రీ ఇ. ఎం. ఎస్. నంబూద్రిపాద్ త్రిప్పికొట్టాడు.

వామపక్షేతర పార్టీలు తమను "వెలి" చేయటంవల్ల ఏర్పడిన "నిస్పృహ"తో బి. జె. పి వాడు యీ విమర్శలు చేస్తున్నారని ఆయన దుయ్యబట్టాడు. కమ్యూనిస్టులు "విదేశీ యజమానులు" అనేకాలు పేరుతో పనిచేస్తున్నారని బి. జె. పి చేసిన విమర్శను ఆయన ఖండించాడు.

బి.జె.పి. భావాలు జాతీయతావాదానికి వ్యతిరేకమైన "హిందూ సంస్కృతి" పై ఆధారపడివున్నవి కనుక వారికి జాతీయత గురించి మాట్లాడే హక్కు లేదని శ్రీ నంబూద్రిపాద్ అన్నాడు.

బి.జె.పి. కరపత్రంలో ఆరోపించినట్లు తాము ఎన్నడూ రష్యా కో, చైనాకో విధేయులుగా వుండలేదని ఆయన అన్నాడు.

పార్కింగ్ స్థలంలో ఆటో నిలిపినా నేరమే!

హైదరాబాద్, జనవరి 6:

లిబర్టీ లాకీస్ సమీపంలోని మొగల్ దర్బార్ హోటల్ వద్ద పార్కింగ్ కోసం కేటాయించిన స్థలంలో తాను ఆటోను నిలిపి ఉంచినప్పటికి, పోలీసులు రు 100లు జరిమానా విధించడమే కాక, ఇదేమిటని అడిగిన నేరానికి నానాబూతులు తిట్టారని, కొట్టారని ఆటోడ్రయివర్ శ్రీ కె.ఎల్. చారి వాపోయాడు.

తాను భారత ఆటోరిక్షా డ్రయివర్ల సమాఖ్యకు నిర్వాహక కార్యదర్శినని, అయినా తాను ఆహోదాలో కాక మామూలు డ్రయివర్‌గా పోలీసులకు తన కష్టాలు చెప్పుకొని, రు100లు కట్టలేనని చెప్పినప్పటికి కనికరం లేకపోగా, తిట్లు, చెప్పులు భరించాల్సి వచ్చిందని ఆయన చెప్పాడు.

యూనిఫారం లేదని నల్లకుంట పోలీసులు అర్నెల్ల కిందట తన డ్రయివింగ్ లైసెన్సు తీసుకొని కేసు నమోదు చేసుకున్నా, రు25లు కట్టాడని విడిపించుకోగల నిస్సహాయ స్థితిలో ఉన్నానని, ఇప్పుడు లర్నింగ్ లైసెన్సు తీసుకొని రు100లు జరిమానా విధిస్తే తనలోటి పిడాకిక్కి డ్రయివర్లు అంత మొత్తం ఎలా చెల్లించగలరని ఆయన తెలిపాడు.

ఆటోరోజు కిరాయి కట్టడమే గగనమవుతున్నదని, ఇంత పెద్ద మొత్తాలే జరిమానాలు విధించి తమ బతుకుల్లో విస్ఫోటం పోయవద్దని ఆయన పోలీసు ఉన్నతాధికారులను అభ్యర్థించాడు.

బొంబాయిలో భవనంకూలి 23 మంది మరణం

బొంబాయి, జనవరి 6 :

దక్షిణ బొంబాయిలోని మస్జిద్‌బందర్ ప్రాంతంలోవున్న సామ్యూల్‌స్ట్రీట్‌లో 5 అంతస్తుల భవనం కూలిపోయిన దుర్ఘటనలో 23 మంది మరణించారు. కొంతమంది శిథిలాల్లో చిక్కుకొని వుండవచ్చునని భావిస్తున్నారు.

బుధవారం వుదయం జరిగిన యీ ప్రమాదంలో బాధితుల సహాయార్థం అగ్నిమాపక వాహనాలు 10 అంబులెన్సులు, 50 మంది కార్మికులు రంగంలోకి దిగాడు.

40 సంవత్సరాల క్రితం నిర్మించబడిన 'శక్తినివాస్' అన్న యీ భవనం ద్వారా పక్క యింటిని దాగు చేయడం కోసం పటుటలను చేర్చేయడానికి ప్రయత్నించినపుడు యీ ప్రమాదం జరిగింది.

తమిళనాడు కోయంబత్తూరులో జరిగిన అఖిలభారత మార్షల్ లా రద్దు నిర్వహించిన రథాల పోటీలో నగదుతో పాటు బహుమతి పొందిన శ్రీ మోహన్‌రావు ఫ్లాట్‌బెడ్ మొదటి డిగ్రీ గెలుచుకొన్నాడు. ఈ పోటీలు మాజీ ప్రధాని శ్రీ జానకి రామన్ ఆధ్వర్యంలో జరిగాయి.

జనవరి 29న టీచర్ల ఊరేగింపు

హైదరాబాద్, జనవరి 6 :

రెండు లక్షల ఉపాధ్యాయులకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సమన్వయ ఫ్రంట్లో ఉపాధ్యాయులు జటిలమైన 12 సమస్యల సాధనకు జనవరి 29న రాష్ట్ర వ్యాప్తంగా పోరాట కార్యక్రమాన్ని చేపట్టాలని జిల్లా పట్టణాల్లో ఊరేగింపులు, బహిరంగ సభలు జరిపి జిల్లా కలెక్టర్ల ద్వారా ప్రభుత్వానికి మెమోరాండం సమర్పించుటనిర్ణయించుట నిర్ణయించిన కారణంగా ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ (ఎ.పి.టి.ఎఫ్) జనవరి 8న రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా కలెక్టర్ల కార్యాలయాల ఎదుట నిరసనధర్నాలు కూడా నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ కార్యక్రమాన్ని ఉపసంహరించుకుంటున్నట్లు ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ సింగిరాజు రామకృష్ణయ్య పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు.

ఫ్యాప్టోలో భాగస్వామి సంఘంగా వున్న ఎ. పి. టి. ఎఫ్ కార్యకర్తలు ఫ్యాప్టో యిచ్చిన పైకార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా వారు విజ్ఞప్తి చేశారు.

కలకత్తా కబ్‌లో రిచర్డ్స్‌కు పరాభవం

కలకత్తా, జనవరి 6 :

వెస్టిండీస్ క్రికెట్ వివియన్ రిచర్డ్స్ దుస్తులు పరంగా పేనుకోసందువల్ల కొత్త సంవత్సరం సందర్భంగా నగరక్లబ్ ఒకదానిలో ఏర్పాటైనపార్టీకి ఆయన్ను ఆహ్వానించలేదు. టి. వి. ఆర్టిస్టు నీనా గుప్తాతో కలిసి రిచర్డ్స్ కుటుంబం సాయంత్రం సాల్ట్‌లేక్ క్లబ్‌కు వెళ్ళవస్తూరు గేటుదగ్గరే ఆయన్ని ఆపేశారు. ఆ పార్టీకి హాజరయ్యేవారు లాండ్‌సూట్ ధరించాలని నిర్బంధించినట్లు చెబుతూ దుస్తులు మార్చుకురమ్మనిక్లబ్ అధికారి ఒకరు ఆయనకు నిర్మొహమాటంగా చెప్పారు. ఆ సమయంలో రిచర్డ్స్ బ్రీజర్ ధరించి ఉన్నారు. సాయంత్రం పార్టీకి దుస్తుల నియమం ఉన్న సంగతి వెస్టిండీస్ బోర్డుకు ముందే తెలియజేశామని క్లబ్ కార్యదర్శి కె.కె. దాదా వివరించాడు. వస్త్రధారణ నియమంపాటించనందుకు నగరక్లబ్‌లలో ప్రముఖులకు ప్రవేశానుమతి నిరాకరించిన రెండో సంఘటన ఇది. దుస్తుల నియమం పాటించని కారణంగా ప్రముఖ సంగీత కారుడు ఆనందశంకర్‌కుకూడా కలకత్తాలో నగర స్విమ్మింగ్ క్లబ్ ప్రవేశానుమతి లభించలేదు.

లెబనాన్‌పై ఇజ్రాయిల్ దాడి: ఆయుధగురి వధ

సైదా, జనవరి 6 :

పాలస్తీనాపై, వీరు దక్షిణ ప్రాంతంపై ఇజ్రాయిల్ దాడి సమయంలో నిర్వహించిన దాడుల్లో అయిదుగురు మరణించారు. 11మంది గాయపడ్డారు. ఇజ్రాయిల్ సైనికదాడుల్లతో యీదాడి జరిపినట్లు ప్రత్యక్ష సాక్షుల కథనం.

పాలస్తీనావారిని విడిచి పెడతాం-ఇరాన్ ప్రకటన

టెల్‌అవివ్, జనవరి 6 :

ఇటీవలి అల్లర్లలో నిర్బంధంచేసిన 100మంది పాలస్తీనా వారిని విడిచి పెడతామని ఇజ్రాయిల్ ప్రకటించింది. వారు నివసిస్తున్న పశ్చిమ ప్రాంతంలో వారు ఘర్షణ అల్లర్లు లేవదీయరన్న నమ్మకంతోనే విడిచిపెడుతున్నట్లు ఇజ్రాయిల్ ఆ ప్రకటనలోపేర్కొంది.

పరశ్రమ వర్గం వార్షికోత్సవాల సందర్భంగా చెలరేగిన యీ అల్లర్లలో ప్రభుత్వం మొత్తం 1200 మందిని నిర్బంధించింది. వీరిలో వందమందిని వివరణ లేకుండానే విడిచి పెడుతున్నారు.

బ్రిటన్‌లో 'న్యూఇయర్' దౌర్జన్యాలు

లండన్, జనవరి 6 :

బ్రిటన్‌లో నూతనసంవత్సరం ఘర్షణలు, దోపిడీలు, దహనకాండ, కత్తిపోట్ల సంఘటనలమధ్య అరుగుపెట్టింది.

లండన్, బకింగ్‌హామ్‌షైర్, తదితర నగరాలలో అల్లర్లకు దిగిన 50మందిని పోలీసులు అరెస్టుచేశారు. ఈ నగరాలలో అల్లరి గుంపులు దుకాణాలకు నిప్పుపెట్టారు. ఒక కెమెరాల దుకాణాన్ని దోచుకుని అద్దాలు పగులగొట్టారు లండన్‌లోనిపాల్స్‌లో లోని ఒక క్లబ్ ఎదుట 100మంది యువకులు అల్లరి మొదలుపెట్టటంతోఘర్షణలుప్రారంభమై నాలుగుదాకిలోదగ్గరలోనిబార్‌పై వారుదాడి చేసి అద్దాలు పగులగొట్టి విపరీతమైన నష్టాన్ని కలిగించారు. ఈ పరిస్థితిని అదుపుచేయటానికి రెండు గంటలు పట్టింది.

లండన్‌లోని బ్రిక్స్‌టన్ స్క్వేర్‌లో దాదాపు 50 నుంచి 60 మంది యిరుక్కుపోయారు. పరిసర వీధులలో సుమారు 50 నుంచి 60 మంది విరిచిపోయారు. పోలీసులపై అల్లరి మూకలు సీసాలు, బీరుకేన్‌లు విసిరారు. వీరిలో 32 మందిని పోలీసులు అరెస్టు చేశారు. చేమోర్ సముద్రప్రాంతంలో 10 మందిని పోలీసులు అరెస్టుచేశారు. 5 పోలీసు వాహనాలధ్వంస మైనాయి. గ్రేటర్ మాంచెస్టర్‌లో 10 మందిని అరెస్టు చేశారు.

'రాజకీయంగా పోరాడండి'

న్యూఢిల్లీ, జనవరి 6 : రాష్ట్రపతిని కాకుండా రాజకీయంగా తన పోరాటాన్ని సాగించాలని కేంద్రంలో పాలక కాంగ్రెస్(ఐ) పార్టీకి తెలుగు దేశం పార్లమెంటరీ పార్టీనాయకుడు శ్రీవి. ఉపేంద్ర మంగళవారంనాడు సూచన చేశారు.

అధికార దుర్వినియోగం, అక్రమ పక్షపాతం విషయంలో ఏడు అరోపణలు పేర్కొంటూ ముఖ్యమంత్రిపై ప్రొరమిక సాక్ష్యధారాలున్నాయని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఉత్తర్వులు ఏర్పడిన ఈ క్లిష్టదశలో తెలుగుదేశంపార్టీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి అయిన శ్రీ ఎన్.టి.రామారావు వెనుక మొత్తం తె.దే.పార్టీ ఉన్నదని ఆయన అన్నారు.

ఇతర రాజకీయపార్టీల నాయకులకు తమపార్టీ అంతా వివరిస్తుందని, ప్రజాప్రభుత్వాన్ని అస్థిరం చేసేందుకుయత్నిస్తున్న కాంగ్రెస్ (ఐ) అన్ని ప్రయత్నాలను తె. దే. పార్టీ కలంగపరుస్తుందని ఇక్కడ ఒక పత్రికాగోష్ఠిలో మాట్లాడుతూ అన్నారు. కోర్టులను వ్యతిరేకంగా తమపార్టీ ఆందోళన జరపాలనుకోవటల్లేదని, కాని రాజకీయ ప్రయోజనాలకు కోర్టులను దుర్వినియోగం చేయాలనే కాంగ్రెస్ యత్నాలకు వ్యతిరేకంగా ఆందోళన జరుపుతున్నదన్నారు.

కోర్టు తీర్పును శ్రీ ఉపేంద్ర ప్రస్తావిస్తూ అసాధారణ పరిస్థితిలో అది అసాధారణ తీర్పు అని వ్యాఖ్యానించాడు. ఈ తీర్పుపై శ్రీ ఎన్. టి. ఆర్. రాష్ట్రప్రభుత్వం సుప్రీంకోర్టులో అప్పీలు చేస్తుందన్నారు. ఈ కేసుగురించి నాలుగు వారాలపాటు హైదరాబాద్‌లోఉన్న అటార్నీ జనరల్ శ్రీ కె. పరాశరన్ వివరణ సందర్భంగావాదిస్తూ శ్రీ ఎన్.టి.ఆర్. పైన, రాష్ట్రప్రభుత్వంపైన ఎత్తిపొడుపువ్యాఖ్యలు చేశారని శ్రీఉపేంద్ర అన్నారు. ఈ విషయాన్ని తమపార్టీ రాష్ట్రపతి,పార్లమెంటు దృష్టికి తీసుకు వెడుతుందన్నారు.

గత సవంబరు 26న హైదరాబాద్ పర్యటనకు వచ్చిన ప్రధాన మంత్రి శ్రీ రాజీవ్‌గాంధీని సిటిజన్ న్యాయవాది శ్రీ ఎన్. రామచంద్రరావు కలుసుకున్న సందర్భంగా కేసు విషయంపై ఆయనతో ప్రధాని చర్చించారని శ్రీ ఉపేంద్ర అరోపించాడు.

శ్రీ రామారావు రాజీనామా ఇవ్వాలని అందజేయాలా అన్న అలోచనతో తనమనసుకలవుతున్నారు.

సందేశంపై వ్యాఖ్య

రాష్ట్ర ప్రభుత్వ పంచమ వార్షికోత్సవాలు అను పేరుతో కల్పిన ఈ సందేశాన్ని చూసిన అధికారులు ఇదే మిటి అంధ్రప్రదేశ్ ఏర్పడి అయిదు సంవత్సరాలే అయిందా? అని సందేహిస్తూ నవ్వుకుంటున్న దృశ్యాలు కన్పిస్తాయి. (వి)

నవ్యులపాలైన ప్రధాన కార్యదర్శి సందేశం

ఎలూరు, జనవరి 6 : రాష్ట్రప్రభుత్వ అయిదవ వార్షికోత్సవ ఆహ్వాన పత్రికలను ఆయా జిల్లాల వివిధ సంస్థల అధ్యక్షులకు, ప్రజాప్రతినిధులకు, మాజీ విద్యావేత్తలకు తపాలా పంపిణీ చేయడానికి దాదాపుగా అధికారులను వెంటనే సిద్ధం చేయవలసిందిగా జిల్లా కలెక్టర్లకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధానకార్యదర్శి 5వ శేదీన జ్ఞాపిక ఒక సర్కులర్ సందేశంలో ఆదేశించారు.

అధికార యంత్రాంగం ఇప్పుడు ఈ ఆహ్వానపత్రాలను ఎలా ఏర్పాటు చేస్తుందో?

భార్యను తలనరికినభిలార్

[illegible]

మిర్యాలగూడలో కుట్టు శిక్షణ కేంద్రం

మిర్యాలగూడ, జనవరి 6 :

మిర్యాలగూడ పట్టణంలోని మునీ వాడల్లో పట్టణ మౌళిక సేవా కార్యక్రమం క్రింద 24 వార్డుల్లో కుట్టు శిక్షణ కేంద్రాలను యిటీవల ప్రారంభించారు. యు.పి.సి.ఎస్. కేంద్ర ప్రభుత్వం. రాష్ట్ర ప్రభుత్వం, మునిసిపల్ వాటా రసంతో ప్రారంభించిన ఈ పథకంలో భాగంగా 24 వార్డుల మహిళామండలి అధ్యక్షులసమావేశంలో కుట్టు మిషన్లను మున్సిపల్ చైర్మన్ శ్రీ డి. మంగ్యానాయక్ పంపిణీ చేశారు. పట్టణంలోని మురికి వాడలను ఎంపికచేసి శిక్ష సంక్షేమానికి కార్యక్రమం చేపట్టినట్లు కమిషనర్ శ్రీ రాజేశ్వర్ తెలిపాడు. బాల్వాడీలను త్వరలోనే ప్రారంభించగలమని ఆయన అన్నారు.

కుట్టు శిక్షణ కేంద్రాల్లోను,బాల్వాడీల్లోను పనిచేసే టీచర్లకు నెలకు 150 రూపాయల పారితోషికమివ్వగలమని యు.పి.యస్, కోఆర్డినేటర్ శ్రీ షకీల్ అహ్మద్ తెలిపాడు. ప్రతి వార్డులోఉన్న మహిళామండలి బాల్వాడీలను, కుట్టుశిక్షణ కేంద్రాలను పర్యవేక్షిస్తూ, మురికి వాడల్లో వ్యాధి నిరోధక టీకాలు పిల్లలకు యిచ్చేందుకు కృషి చేయగలరని ఆయన అన్నారు. సమావేశంలో వైస్ చైర్మన్ శ్రీ జె. రంగారెడ్డి పలువురు పాల్గొన్నారు.

డైరెక్టర్ జనరల్, నేవల్ ప్రాజెక్టు విశాఖపట్నం

నేవల్ డాక్యార్డు, విశాఖపట్నం-530014వద్ద హెవీ,మీడియం,లైట్ మరియు పోర్టబుల్ టూల్స్, వర్క్‌షాప్ ఎక్విప్‌మెంట్‌వగైరాల్పాటు చేయుటకు కొందరు డాక్యుమెంట్లు జారీచేయుటకై తగినతరగతికి చెందినఆమోదితకాంట్రాక్టర్ల నుండిర దరకాస్తులను డైరెక్టర్ జనరల్,నేవల్ ప్రాజెక్టు, విశాఖపట్నం-014530వారిచే 11-1-88 నాటికి కోరబడుచున్నవి. అందనా జరీదు రూ. 176.1లక్షలదరావత్తు సొమ్ము రూ. 70000వివరాలకు తేది 30.12.87 ఇండియన్ ట్రేడ్‌జర్నల్ చూడండి. ట్రేడ్ జర్నల్ నందు తెలియపర్చినవివరాలలో లేని దరకాస్తులు పరిశీలించబడవు.

davp 681 (100) 87

నేవల్ ప్రాజెక్టు,విశాఖపట్నం

ఈ క్రింది పనులకు కొందరు డాక్యుమెంట్లు జారీ చేయుటకు గాను తగిన తరగతికి చెందిన ఆమోదిత కాంట్రాక్టర్ల నుండి దరకాస్తులనుడైరెక్టర్ జనరల్. నేవల్ ప్రాజెక్టు, విశాఖపట్నం - 530014 వారిచే తేది 15.1.88 వరకు కోరబడుచున్నవి. 1) నేవల్ డాక్ యార్డు, విశాఖపట్నం వద్ద టర్న్‌కీ ప్రాజెక్టుగా రసాయన మరుగు పుట్రపర్చుట మరియు ఎస్టాబ్లిషుమెంట్ బ్రేక్‌డౌన్ అంచనా విలువ రూ॥ 112 లక్షలు దరావత్తు సొమ్ము రూ॥ 70,000 2) నేవల్ డాక్ యార్డు, విశాఖపట్నం వద్ద నాన్-స్టాండర్డ్ ఎక్విప్ మెంట్ ఏర్పాటు చేయుట. అంచనా విలువ రూ॥ 121 లక్షలు దరావత్తు సొమ్ము రూ॥ 7.0000 3) నేవల్ డాక్ యార్డ్ విశాఖపట్నం వద్ద పెట్రోలియమ్ హేండ్లింగ్ ఎక్విప్ మెంట్ఏర్పాటుచేయుట. అంచనావిలువ రూ. 9.00 లక్షలు. దరావత్తు రూ. 13000. వివరాలకు తేది 6-1-88 నాటిఇండియన్ ట్రేడ్‌జర్నల్‌చూడండి ట్రేడ్‌జర్నల్‌నందు తెలియపర్చిన వివరాలలో లేనిదరకాస్తులుపరిశీలించబడవు.

681(102)87

ఆల్ ఇండియా రేడియో

నిజామాబాద్ వద్ద ఆల్‌ఇండియా రేడియోనకు అనుబంధ మల్టీపర్పస్ స్టూడియో సముదాయంను స్టాఫ్‌కు సంబంధించి క్వార్టర్లనిర్మాణం సబ్‌వర్క్స్ టు డి యో కం-ఆఫీసు, సిబ్బంది క్వార్టర్లకు అనుబంధ భవనాలకు లోపలి ఎలక్ట్రికల్ బిగింపులు, వీధి దీపాలు, అనుబంధభవనంనకుస్టెయిర్ కేసు నిర్మాణంపరు సి. పి. డబ్ల్యు. డి. పి. & టి. రాష్ట్ర పి. డబ్ల్యు. డి. వైద్య మరియు ఎం. ఇ. ఎస్.శు చెందిన ఆమోదిత మరియు అర్హులైన కాంట్రాక్టర్ల నుండి సీలు చేసిన అయిదు రేటు టెండర్లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (ఎలక్ట్రికల్) సి.సి.డబ్ల్యు. ఆల్ ఇండియా రేడియో, మద్రాసు వారిచే 15-1-88 నాడు మ॥ 3 గం॥ లకు కోరబడుచున్నవి. అందనా జరీదు రు. 3,83,756/- దరావత్తు సొమ్ము రూ. 9594/- కాల పరిమితి రూ.18 నెలలు టెండర్లు అదేరోజు మ. 3.30 గంటలకు తెరువబడునదరావత్తుసొమ్ము (మినహాయిస్తే తప్ప)ను ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఎలక్ట్రికల్) సి.సి.డబ్ల్యు. ఆల్ ఇండియా రేడియో, మద్రాసు వారిచే రిజర్వేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా నందు డిపాజిట్ చేయవలెను. లేదా ఎఫిడవ

అవతరణపురం శ్రీ లలిత కళాపరిషత్తులో "టిప్‌టాప్ ఆర్ట్స్" బృందం ప్రదర్శించిన "శ్రీకృష్ణ తులాభారం" నాటక ప్రదర్శనను ప్రారంభించి, కళాకారులను సన్మానిస్తున్న జిల్లా సంగ్రహ సహకార బాంకు అధ్యక్షుడు శ్రీ జి. రామన్న చౌదరి.

ఇజ్రాయిల్‌లో రెండురకాల న్యాయం

గాజాసిటీ, జనవరి 6: ఇజ్రాయేల్ న్యాయస్థానాలలో రెండు రకాల న్యాయం అమలులో వున్నట్లు కనిపిస్తోంది.

రెండు వారాలపాటు గాజా, పశ్చిమ తీరాలలో చెలరేగిన హింసాకాండపై సైనిక న్యాయస్థానాలు విచారిస్తున్నాయి. ఖైదులో వున్న శ్రీ మోషే షెపీ న్యాయ స్థానంలో, శేషులు వకాలతా అయి పోతున్నాయి. పశ్చిమతీరంలో వున్న శ్రీ హులేవీ న్యాయస్థానంలో శేషులు వాయిదాలు పడిపోతున్నాయి.

శ్రీ మోషే న్యాయ స్థానంలో 16 మంది పాలస్తీనియన్ల విచారణ సాగింది. నిలంరంగు జైలుదుస్తులలో వున్న వారిని ఎనిమిదేసి మంది ఒక జట్టుగా లోనికి పంపారు. వారికి సాక్షులు లేరు ఈ విచారణ పద్ధతికి విరుద్ధంగా న్యాయవాదులు వస్మై చేస్తూండటంతో వారికి న్యాయ వాదులు లేరు. వారిలో ఒక్కడు తప్ప మిగిలిన వాడు నేరాన్ని అంగీకరించాడు. ఈ కేసులన్నీ 3 నుండి 10 విముషాల వ్యవధిలో ముగిసిపోయాయి.

నిందితులలో కొందరు తమను సైనికులు కొట్టారని ఫిర్యాదు చేశారు. కొందర్ని మోచేతులు, తుంటాలు విరుగు పోయాయి. కొందర కిపిపువాచిపోయింది.

ఇవన్నీ శ్రీ మోషే పక్కనే నిలిచాడు. అయితే వారు సంతకాలుచేసిన నేరాంగీకరపత్రాలనే ఆయన అధికారికంగా ప్రకటించి 20రోజులనుండి 3నెలల శిక్షలు, జరిమానాలు విధించాడు.

అయితే పశ్చిమతీరంలోని శ్రీ హులేవీ కోర్టులో 37మంది నిందితులలో 35మంది శేషులు వాయిదా పేశారు. వారందరికీ న్యాయ వాదులున్నారు. నిందితుల కుటుంబ సభ్యులను అనుమతించారు. కొన్ని సైన్యం కనపడటం లేదని, సాక్షులు సిద్ధంగా లేరని న్యాయమూర్తి శ్రీ హులేవి పిర్యాదు చేశాడు. శేషులు వాయిదా వేయటం న్యాయవ్యవస్థ పక్షపాతంగా పనిచేయటానికి ఆటంకం అని సైనికాధికారులు అంటున్నారు.

"న్యాయం త్వరగా జరిగి తీరుతుంది. ప్రతి నిందితునికీ మామూలు న్యాయస్థానాలలో బొందే అవకాశాలన్నీ లభిస్తాయి" అని బ్రిగేడియర్ జనరల్ అమన్‌స్ట్రాస్పెన్ అన్నారు.

ఈ విచారణల తరతరగం తెలిసిన ఇజ్రాయిల్ పౌరులు మరియు అమెరికా రాయబారులు ఈ విచారణలకు అమెరికా తన పరిశీలకులను పంపిస్తుందని ఇజ్రాయేల్ రక్షణమంత్రి శ్రీ రాబిన్‌కు చెప్పాడు. ఈ విచారణలలో మానవహక్కులు ఉల్లంఘన జరిగే అవకాశం వుందని అమెరికా అందోళన చెందుతోందని ఆయన అన్నాడు. అరబ్ హక్కులు భావలు తెలిసిన ఇద్దరు దౌత్యవేత్తలను పరిశీలకులుగా పంపుతామని ఆయన అన్నాడు.

ఐ.ఎఫ్.సి.ఐ. 40 ఏళ్ల ప్రగతి

హైదరాబాద్, జనవరి 6: భారత పారిశ్రామిక ఆర్థిక సహాయ కార్పొరేషన్ (ఐ.ఎఫ్.సి.ఐ) 40ఏళ్ళ పండుగ చేస్తోంది. లక్ష్యాపాయల నగదు, ప్రశంసాపత్రం, పతకంతో ఒక అవార్డును ఒకర్కొంది.

బాంకింగ్ అభివృద్ధికి విశిష్టసేవ చేసిన వ్యక్తికి ఏటా అవార్డు ఇవ్వాలని సంకల్పించింది. అయితే ఈ అవార్డు దేశీయుల, విదేశీయులో ఎవరికైనా ఇవ్వవచ్చు.

రెంగోడ మండల సమావేశం

తోగిపేట, డిశంబరు 27: మెదక్ జిల్లా రేగోడ్ మండల ప్రజాపరిషత్ వర్షీసభ్య సమావేశానికి అధ్యక్షత వహించిన మండల ప్రజాపరిషత్ అధ్యక్షుడు శ్రీ రాజేశ్వర్‌జోషి ప్రసంగిస్తూ. ఈ మండలం గత 4 సంవత్సరాలుగా అతి వృష్టికి, అనావృష్టికి గురై రైతాంగం జీవనోపాధి గడవలేని స్థితిలో ఉన్నాడు. పశుగ్రాసం కొరత తీవ్రంగా ఉంది. గ్రామాలలో ఇప్పుడే మంచినీటికి కటకట ఏర్పడింది. ఈ సమస్యలను రూపుమాపడానికి మరిన్ని నిధులు విడుదల చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశాడు.

మండలంలోని వివిధ పనులు క్రింద 4 మందికి డి.ఆర్.డి.ఎ నుండి సబ్సిడీ మంజూరైందని ఇందులో రు.30వేల 38 వేలు పొందిన లాభార్థులు 9 మంది యస్.సి., 6 గురు యస్.టి, 27 మంది బి.సి. 5 గురు ఓ.సి. లున్నారని అయన తెలిపాడు. ఈ సమావేశానికి జిల్లా ప్రజాపరిషత్ అధ్యక్షుడు శ్రీ డి. రామకృష్ణ, ఎం.ఎల్.ఎ. శ్రీ ఎం. రాజయ్య ముఖ్యంలోని సర్పంచులు ఉపకార్యదర్శులు పాల్గొన్నారు. ఈ సమావేశానికి విచ్చేసిన వారికి మండలఅభివృద్ధి అధికారి స్వాగతం పలికాడు.

ఈ సందర్భంగా శ్రీ డి. రామకృష్ణ మాట్లాడుతూ ఈ జిల్లాలోని మండలాల పరిస్థితిని పరిశీలించిన మీదటనే ఏ మండలానికి ఎన్ని విధుల అవసరమో జిల్లా కలెక్టర్ సంబంధిత పై అధికారుల సమక్షంలో నిష్పక్షపాతంగా నిధులు కేటాయిస్తామని తెలిపుతూ, ఈ జిల్లా సర్వతోముఖాభివృద్ధికి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్ళి అధిక నిధులకు కృషి చేస్తానని అయన చెప్పాడు.

యం. ఎల్. ఎ. శ్రీ రాజయ్య ప్రసంగిస్తూ, హరిజన, గిరిజన, వెనుకబడిన తరగతుల అభివృద్ధికి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని, వీరు అభివృద్ధి యోధాంలేదు పార్టీ విభేదాలు లేకుండా సర్పంచ్ లందరు కృషి చేసిన నాడే అనుకున్నంత అభివృద్ధి సాధించగలమని తెలుపుతూ ఆశాభావం వ్యక్తం చేశాడు.

శ్రీ బి. శ్రీనివాసరెడ్డి అనేవ్యక్తి 5 ఎకరాల భూమిని ఎం. ఏ. ఏ. భవన నిర్మాణానికి దానరూపంగా వ్రాత పూర్వకంగా ఇవ్వడానికి తెలియజేయగా సర్వం అమోదంతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని మండల అభివృద్ధి అధికారి తెలిపాడు.

బి. సి. కార్పొరేషన్ నుండి వివిధ పథకాలకు 20 శాతం మార్జిన్‌మనీ లోనుగా గుర్తుగా విడుదలచేసినట్లు మొత్తం డబ్బు బ్యాంకువారు మంజూరిస్తే అదే విధానమని, జిల్లా అభివృద్ధి అధికారి అశోకం మేరకు గుట్టలప్రాంతంలో నీటి సౌకర్యం, రోడ్డులాంటి అభివృద్ధి పనులు చేపట్టుట, మద్యాలకాందా ప్రజల సౌకర్యార్థం గీటిపల్లినుండి దుద్యాలగ్రామం వరకు రోడ్లు ఏర్పాటు చేయడానికి యత్నం. అలా 25వేలు అంచనాలతో మెదక్ టౌన్‌రోడ్డు, దోర్‌పెల్ కొరకు రూ. లక్ష

సామాజిక అడవులకు 37 కోట్ల స్వీడిష్ సాయం

రాంచి, జనవరి 6: అంతర్జాతీయ సామాజిక అటవీ సహకారం క్రింద బీహార్‌లోని కొన్ని జిల్లాలో సామాజిక అడవులను పెంచడానికి రూ. 54 కోట్లు మొత్తంలో ఒక బృహత్పథకాన్ని తయారు చేశారు. ఈ మొత్తంలో 70 శాతం మొత్తాన్ని స్వీడిష్ ప్రభుత్వం ఆర్థిక సహాయం చేస్తున్నది.

మూడుసంవత్సరాల క్రితం మొదలు పెట్టిన యీ బృహత్పథకంలో ఇప్పటికి మొక్కలు నాటటం కొట్టివేసిన అడవులను తిరిగి పెంచడం మొదలైందని వీటికిగాను రూ. 11.47 కోట్లు ఖర్చుపెట్టటం జ్యోగిందని సామాజిక అటవీ పథకం పర్యవేక్షకుడు శ్రీ బి.ఎన్.సిన్హా తెలిపాడు.

ఈ పథకం వలన వివరిలంగా కొట్టివేతకు గురైన భోటానాగపూర్ సంతాల్ ప్రాంతాలు మళ్ళీ పచ్చదనం అవుతుందని ఆయన చెప్పాడు.

ఈపథకం క్రింద రాంచి, భోపాల్ దగ్గ, గుంలా, పల్మావు, హజారీబాగ్, గిరిధి, సాహెబ్‌గంజ్, దేవఘర్ జిల్లాలలో సామాజిక అడవులను పెంచుతాడు.

రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల గురించి పర్యవేక్షించడానికి నవంబరు మాసంలో రెండు స్వీడిష్ నిపుణుల బృందాలు మనదేశాన్ని సందర్శించాయి.

బీహార్ అడవుల్లో నక్సలైట్ల చిచ్చు

రాంచి, జనవరి 6: జార్ఖండ్ ఉద్యమంతో ఈ ప్రాంతీయ పార్టీలతో సంబంధంలేకుండా ఉన్న బీహార్ ప్రభుత్వానికి ప్రమాదకరం మావో కమ్యూనిస్టు కేంద్రం (ఎం.సి.సి.) పెద్ద తలనొప్పిగా తయారయింది. కనిపించిన అధికారులను. అమాయక పౌరులను హతమారుస్తున్న ఎం.సి.సి దారుణ మారణ కాండతో బీహార్ ప్రస్తుతం తల్లడిల్లుతోంది. అదిచాలదన్నట్లు నిరక్షరాస్యులైన గిరిజనులను మాటలతో మచ్చిక చేసుకుని ప్రభుత్వంపై తిరగబడమని నక్సలైట్లు వారిని రెచ్చగొడుతున్నారు.

బొకారోజిల్లా అడవులకుంటి తరిమి పేయగా బీహార్ చేరుకున్న ఎం.సి.సి మతాలు అడవుల్లో పొంచిహత్యాకాండ సాగిస్తోంది. ఆంధ్రప్రదేశ్‌లోని తమ హతకులు వారిలోనే వచ్చి ఎం.సి.సి. మరిన్ని ఘాతుకాలకు తలపడవచ్చని అందోళన చెందుతున్నారు. బీహార్ పోలీసు జవాను లకోటి వంటి, మిలిటరీ కాంటర్లలో అనేకమంది అటవీ కాపలా సిబ్బంది ఎం. సి. సి పాయదులు గాయపరిచిన ఇటీవల సంఘటన ఈతీవ్రవాదమవ్వ కార్యకలాపాలకు వచ్చుటనక. హజారీబాగ్, పాలమూ జిల్లాలలో జరిగిన అనేక హత్యలు, బూటలకు కారణం ఈముఠాలే. నక్సలైట్ల కార్యకలాపాలపై ఒక కన్నువేసి ఉంచే పోలీసు సిబ్బంది వారికి అటవీశాఖ రెస్ట్‌హౌస్ ఒక దానిని కూడా నక్సలైట్లు ధ్వంసం చేశారు.

హజారీబాగ్ జిల్లా దక్షిణ పరిధిలో పరిధిలో దత్తమయిన అడవుల్లో సామాన్య మానవులకు కాలక్షేపానికి పాహసించని కీకారణ్యంలో పశరం వేసుకున్న నక్సలైట్ల అక్కడి వీరాసాదను మాటలతో మచ్చిక చేసుకుని వారి అజ్ఞానాన్ని స్వార్థానికి వినియోగించుకుంటున్నారు. ఈఅడవుల్లో ఏవుగాపెరిగే "కాయర్" అనే చెట్లనుంచి తయారుచేసే "కాథేచూ" అనే పత్తువదార్థానికి దేశమంతా గిరాకి ఉంది. అటవీశాఖకు చెందిన ఈ చెట్లు కొట్టి జీవనం సాగించమని నక్సలైట్లు కొండప్రాంత గిరిజనులను ప్రోత్సహిస్తున్నారు. ఈ పత్తువందు కిలోకు 13రూపాయల వంతున గిరిజనుల దగ్గర కొంటారు కనుక దీనివల్ల వారికి కేవలం పొట్టగడుస్తుంది. కాని మార్కెట్లో దీనిరేటు కిలో200రూపాయలుంది. ఇక ప్రభుత్వానికి ఇందు వల్ల వచ్చే నష్టం కోట్ల మీద ఉంది.

త్రిపురకు 27న రాజీవ్ రాక

అగర్తల, జనవరి 6: ప్రధానమంత్రి శ్రీరాజీవ్‌గాంధి యీ నెల 27నఇక్కడికివస్తారు. రెండురోజుల పాటువుంటారు. వచ్చేఅసెంబ్లీఎన్నికలలో ఆం. కాం. తరపున జరిగే ప్రచారంలో పాల్గొంటాడు.

కేంద్ర పెట్రో - కమ్యూనికేషన్స్ సహాయమంత్రి శ్రీసంతోష్‌మోహన్ దేవ్ యీ విషయం వెల్లడిస్తూ మూడు జిల్లాలలో జరిగే అరు సభలలో శ్రీరాజీవ్ ప్రసంగిస్తారని చెప్పాడు.

విలేఖరులతో మాట్లాడుతూ శ్రీదేవ్ కేంద్రమంత్రులు శ్రీ దాన్‌ముస్లీ, శ్రీ అజిత్‌పాంజా ఎన్నికల ప్రచారంలో పాల్గొనగలరని తెలిపాడు. ఈ సారి సం.కాం. విజయావకాశాలు బాగా వున్నాయన్నాడు. పోలింగు ఫిబ్రవరి 2న జరుగుతుంది.

రామారావు రాజీనామా: యాదవ్ డిమాండ్

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 6: రాష్ట్రహైకోర్టు తీర్పును తరసా పహించి, శ్రీరామారావు ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయాలని ప్రదేశ్ కాంగ్రెస్ అర్గనైజింగ్ కార్యదర్శి శ్రీ పి. ఎస్. సత్యనారాయణయాదవ్ డిమాండ్ చేశాడు.

ముఖ్యమంత్రి అధికార దుర్వినియోగం. అవినీతిలకు పాల్పడినట్లు హైకోర్టు అభిశంసించినందున శ్రీరామారావు ఇక ముఖ్యమంత్రి పదవిలో కొనసాగే హక్కును కోల్పోయారని శ్రీ యాదవ్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నాడు.

తీర్పులోని కడుపు, నీటిపన్నుదడి, విద్యుత్‌కోత, ఆర్థిక అనామతేరులు, పాలనా యంత్రాంగంపై పట్టులేక పోవడంవల్ల రాష్ట్రంలో నియంతృత్వం కాంతిక్షద్రకల సమస్యలకు దారి తీస్తున్నట్లు ఆయన అన్నాడు.

కర్నూల్‌లో రిలే నిరాహార దీక్షలు

కర్నూలు, జనవరి 6: చిరకాలంగా వాయిదా పడ్డున్న తమ సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకు రావడానికి కర్నూలుజిల్లా మున్సిపల్ ప్రజారోగ్యశాఖ ఉద్యోగుల సంఘం సోమవారం మున్సిపల్ కార్యాలయం ఎదుట రెండు రోజుల పాటు రిలే నిరాహార దీక్ష జరిపింది.

ఈ నిరాహారదీక్షకు జిల్లా పి.పి.టి. కార్మికుల్లో సమ్మెడు డా. రామచంద్రారెడ్డి ప్రారంభోత్సవం చేస్తూ తమ పోరాటం కార్మికుల, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి పూర్తి సన్నద్ధమవుతున్నదని చెప్పారు.

మున్సిపల్ ఆరోగ్య కార్మికుల సంఘం అధ్యక్షుడు శ్రీ సలీం మాట్లాడుతూ. రాష్ట్ర వ్యాప్తంగా తామెందుకు పోరాడవలసి వస్తున్నది. వివరించి, కార్మికులంతా వ్యాపా న్యాయ బద్ధమైన కోర్కెల కోసం సంఘటితం కావాలని పిలుపు నిచ్చారు.

ఇతర కార్మికసంఘాల నాయకులైన శ్రీయుతులు ఖాజా మోహన్, రామసర్రెడ్డి, మనోహర మాణిక్యం, యెల్లకృష్ణ మున్నగువారు ప్రసంగిస్తూ. 53రోజుల సమ్మెకాలానికి జీతాలను చెల్లించాలని, శాశ్వతిక ఉద్యోగులను పర్మనెంటు చేయాలని కోరారు. ఈ నిరాహార దీక్షలో 30మంది కార్మికులు పాల్గొన్నారు.

ఎం.జి.ఆర్. కు పి.సి.సి. సంతాపం

హైదరాబాదు, జనవరి 6: రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ ఈనెల 26న సమావేశమై శుక్రవారం పరిగణనలోకి తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీఎం.జి. రామచంద్రన్ మృతికి తీవ్ర సంతాపం తెలియజేసింది. ఈ పథకు శ్రీ జలగం వెంగళరావు అధ్యక్షత వహించాడు.



నాశనమవుతున్న సర్కార్ స్క్రాప్ గుట్టలు

హైదరాబాద్, జనవరి 6: చెత్తగుట్టలుగా, స్క్రాప్ గుట్టలుగా సంవత్సరాల తరబడి మట్టిలో కూరుకుపోయి నాశనమై పోతున్నా, అయిటివాడు కాకపోయినా, స్థానికంగా ఉన్న ఆ ప్రాంతం లోని నాయకులు సైతం చీమంత కూడా పట్టించుకోరు.

అటువంటి సంఘటనకు తార్కాణం ఉప్పల్ మునిసిపాలిటీలో, సర్వేఆఫ్ ఇండియాగేటు ముందున్న మూడు మూలల పాయింట్ దగ్గరగా వున్న "స్క్రాప్‌యార్డ్" గాధ.

ఇక్కడ ఉన్న రాష్ట్ర పండాయతీ రాజ్ శాఖకు సంబంధించిన "బోనల్ రిగ్స్‌వర్క్‌షాపు" సూపరింటెండెంట్ అధికారి కార్యాలయం ప్రక్కనే ఉన్న పెద్ద దొడ్డిలో, గత నాలుగైదు సంవత్సరాల నుండి యంత్రాలు, వాహనాలు సామగ్రి, చెడిపోయి గుట్టగా పడి ఉన్నాయి.

ఈ గుట్టలో స్ట్రాట్స్, లారీలు, వ్యానులు, మోటారుసైకిళ్లు, సైకిళ్లు, ఇనుప దూలాలతోపాటు టన్నుల కొద్దీ పడివున్నాయి ఇతర పరికరాలు, తుప్పు పట్టి పాడైపోతున్నాయి.

వస్తువులు ఏమేమిటి, ఉన్నవి ఎన్ని పోయినవి ఎన్ని, దొంగిలింపబడుతున్నవి ఎన్ని, అనేది అక్కడే ఉన్న అధికారులకు కాదు గదా, దేవుడికికూడా తెలియదని ప్రక్కలనే ఉన్న స్థానిక ప్రజలు అంటున్నారు.

బజానాకు తరలించడానికి ఈవస్తువులను అధికారులు ఎందుకు పూనుకోరని స్థానిక ప్రజలు అంటున్నారు.

అదేమంటే అధికారులు దానికిఎన్నో రూల్స్, టెర్లాలు, కానూనాలు, నిబంధనలుఉన్నాయనిచెబుతారు. అనవసరమైన ఎన్నో పనులకు ప్రభుత్వం, అధికారులు నిబంధనలను సైతం వదలించి, ప్రజా వ్యతిరేకమైన పనులు చేసిన సందర్భాలు ఎన్నో ఉన్నాయని సంబంధిత అధికారులు ఇకనైనా వాటిని గుర్తించి, ఉన్నతాధికారులతో సంప్రదించి, తగిన చర్యలు గైకొనవలసిందిగా స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు. (కం)

బారత్ విముక్తి మోర్చా

ప్రముఖ న్యాయశాస్త్రవేత్త శ్రీరాం జెఠ్మలాని నాయకత్వాన ఏర్పాటయిన భారత్‌ముక్తిమోర్చా బలపడుతోందని, రాష్ట్రంలోని మూడు ప్రాంతాలలోను 22మంది గ్రామ సర్పంచులు యిందులో చేరారని శ్రీయుతులు అక్బర్ అహమద్, ఎం. చంద్రశేఖర్‌రెడ్డి ఎన్ రాజు ఒక ప్రకటనలో తెలిపారు. మేధావులు, రైతు, కార్మికనాయకుల మద్దతు లభిస్తోందని న్యూఢిల్లీలో ఈ నెల 3వవారంలో జరిగే సదస్సుకు 3వేలమంది ప్రతినిధులు మన రాష్ట్రం నుంచి పాల్గొంటారని పేర్కొన్నారు.

ఉప్పుగూడలో సౌకర్యాలు లేవు

పాతబస్తీలోనిఉప్పుగూడప్రాంతంలో శ్రీ రామచంద్రస్వామినగర్ నివాసులకు సౌకర్యాలులేవు, రహదార్లు, వీధి విద్యుద్దీపాలు, త్రాగునీరు సదుపాయాలు లేవు. కులికుతుబ్ షాయు, డి.ఎ. వారికి ఎన్నిసార్లు విన్నవించినా పరిశీలన శూన్యం. పాతబస్తీ అభివృద్ధికి కోట్లాది రూపాయలు కేటాయిస్తున్నట్లు ప్రభుత్వం చెపుతున్నా అ డబ్బు ఎక్కడికి పోతోందని నివాసులు ప్రశ్నిస్తున్నారు. విజ్ఞప్తిపత్రాలు చెత్తకుండీలో వేస్తున్నారా? అని అందోళన చెందుతున్నారు.

ఎస్.బి.ఐ. ఉద్యోగుల ఉద్యమం పట్ల వ్యతిరేకత

స్టేట్‌బాంక్ ఆఫ్ ఇండియా ఉద్యోగులు సమాఖ్య అధికారుల సమాఖ్య సాగించదలచిన ఉద్యమం నీ బ్బందికి ముఖ్యంగా షె.కు, షె.తె. వర్గాలవారికి ఎంతమాత్రంలాభించిందని యీ వర్గాల సిబ్బంది సంతోషం సంతోషం తెలిపింది. ఇతర రాజకీయ పార్టీలకు అనుబంధంగా వున్న సంఘాలపై అరోపణలు చేస్తున్న యీ సమాఖ్యలు ఎమర్జెన్సీ కాలంలో జాతీయ కార్మిక కాంగ్రెసు నాయకత్వాన ఆత్రయం పొందినవేనని గుర్తు చేసింది. రిజర్వేషన్ విధానాన్ని యిప్పటికీ వ్యతిరేకిస్తున్నాయని సూచించింది. షె.తె, షె.కు వర్గాల సిబ్బంది యీ సమాఖ్యలు నడిపే ఉద్యమంలో పాల్గొనరాదని కోరింది.

కంప్యూటర్‌లో ఉచిత శిక్షణ

హైదరాబాద్, జనవరి 6: జంటనగరాల్లోని హైస్కూలు విద్యార్థులకు, టీచర్లకు కంప్యూటర్ల వాడకంలో 10 రోజులు ఉదయం 11 నుండి మధ్యాహ్నం 3 వరకు ఎస్.పి. సైన్స్ సెంటర్ జనవరిమొదటివారంలో ఉచిత శిక్షణ నిర్వహిస్తుంది. విద్యార్థులకు, అధ్యాపకులకు వేరు వేరుగా తరగతులు ఉంటాయి. దరఖాస్తులు 14 జనవరిలోగా పంపాలి. శాశ్వత దరఖాస్తు ఫారాలు ఎస్.పి. సైన్స్ సెంటర్, (5-9-1109 మహావీర్ అపార్ట్‌మెంటులకు ఎదుటగా, భారతీయ విద్యాభవన్ దగ్గర, గన్‌ఫౌండ్రీ, హైదరాబాద్ 27) లో దొరుకుతాయి. ఫోన్-235893.

ఉద్యోగ అవకాశములు! ధరఖాస్తులు కోరబడుచున్నవి

రాష్ట్రప్రభుత్వ ప్రభుత్వరంగాలలో స్టాయింగ్ బోర్డర్గాను, ట్రేలరింగ్ బోర్డర్గాను మరియు గవర్నమెంట్ ఆర్డినెన్సులలోను పట్టభద్రులు బోయుచున్న APరాగా నిర్బీకరించబడు స్టాయింగ్ ట్రేలరింగ్, పరిశ్రమలు శిక్షణ (బుక్కీపింగు మొదలగు వర్గాలు ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న సెంట్రల్‌లో శిక్షణ యివబడుచున్నారు

విద్యార్హతలు: 7th PASS TO DEGREE (PASS OR FAIL

* స్టాయింగ్ - శిక్షణ కాలము -- 45 రోజులు మాత్రమే.
* ట్రేలరింగ్ - శిక్షణ కాలము -- 45 రోజులు మాత్రమే.

భోజనము: ఉత్తీర్ణులైనవారు నెలకు రూ.1050/ నుండి 1250 వరకు పొందవచ్చును. (స్త్రీ పురుషులు అర్హులు అర్హులు)

* రేడియో, టి.వి. రిపేరింగ్ T.V. మెకానిజం శిక్షణ కాలము 3 నెలలు మాత్రమే
* ఎలక్ట్రీషియన్ (ఆటా ఫ్యాన్లు, మోటార్లు, స్టార్టర్లు, వైరింగ్ మరియు శిక్షణ కాలము - 45 రోజులు మాత్రమే

అన్నిరకముల ఎలక్ట్రికల్ పనులు నేర్చుకుంటారు)

ముఖ్యగమనిక: పైన పేర్కొన్న అర్హతలు పరీక్షలు పరీక్షకు ఉత్తీర్ణులగా ఉన్నవారు. (స్త్రీ పురుషులకు వేరువేరుగా ట్రేడులు కలవు) బోర్డులవారికి సూచనలు పరీక్షలలో 10 రోజుల బోర్డులు ఉత్తీర్ణులు మరి 7th లోపు పాసయ్యారు మరియు పూర్తి వివరాలు లేక పాల్గొనవచ్చును.

CORRESPONDENT.
ANNAPURNA TECHNICAL TRAINING CENTRE
A.P. GOVT. Regd. No. 36/87
A.T. AGRAHARAM - GUNTUR-522004 (A.P.)

చైనాలో మహిళలకు ఉద్యోగాలు నాస్తి

బీజింగ్, జనవరి 6: చైనాలో పుద్యోగాలు చేసే మహిళల పట్ల వివక్షత చూపుతున్నారని చైనా వార్తల పత్రిక వ్రాసింది. ఈవార్త పత్రికను మహిళా సమాఖ్య నడుపుతున్నది.

లాభార్జన ధ్యేయంగా సాగుతున్న క్రొత్త ఆర్థిక సంస్కరణల ఫలితంగా యజమానులు మహిళలను పుద్యోగాల నుంచి తొలగిస్తున్నారు.

ఉన్నత విద్యకు, లాభసాటి పుద్యోగాలకు, విజయవంతంగా వృత్తిని సాగించేందుకు మహిళలకు గల అవకాశాలు తగ్గిపోతున్నాయి. కొన్ని కంపెనీలు న్యాయసూత్రాలు, నిబంధనలు నిర్లక్ష్యం చేసిన ఫలితంగా మహిళల హక్కులు హరించుకు పోతున్నాయి

కార్మికులను తగ్గించాలని ఏ కంపెనీ అయినా నిశ్చయిస్తే ముందుగా మహిళలను తొలగిస్తున్నారు. అవసర పరిస్థితులలో తప్పనిసరి అయితే స్త్రీలను తాత్కాలికంగా నియమిస్తున్నారు.

పురుషుల అడనెలల ప్రసూతి సెలవు, బయటగావున్న తమ పిల్లలను చూసుకునేందుకు తరచు అనుమతించడం మూలంగా పనికి ఆటంకం కలుగుతున్నందున కూడా వారికి పుద్యోగాలలో ప్రాధాన్యం యివ్వడం లేదు.

సెంట్రల్ చైనాలోని ఉహాన్ నగరంలో పెక్కు మందిని ప్రశ్నించి పరిస్థితులు అధ్యయనం చేయగా పుద్యోగాలకు మహిళలు పురుషులకంటే ఎక్కువ అర్హతలు, ప్రమాణాలు చూపవలసి వస్తున్నట్లు విశదమయింది.

కొన్ని కర్మాగారాలు ప్రసూతి సెలవ యివ్వడంలేదు పైగా శిశు సంరక్షణ కేంద్రాలు మూసివేశాయి. గర్భిణులకు పాలిచ్చే తల్లులకు పుద్దేశించిన విశ్రాంతి విరామాలను కూడా మూసివేశాయి. ఇదంతా సంస్కరణల సరళిమేరకే763సం దిమహిళలఅభిప్రాయాలను యీ పత్రిక పరిశీలించింది.

సినిమారంజని ★ గాంధిటిక్స్ పోటీలో పాల్గొంటున్నారా?

25 వేల రూపాయిల విలువయిన కానుకలు సొంతం చేసుకోండి!!

వివరాలకు "సినిమారంజని" తాజా సంచిక చూడండి!!

సినిమారంజని ★ ఆంధ్రపత్రిక సంస్థ నుంచి మరో అణిముత్యం!!

స్వస్తిక్ యూరియా ఇచ్చే వరం
సుఖ సంపదలిక రైతు పరం

అలలుగా తలలూచే పచ్చని పొలాలు.
సమృద్ధిని దిగుబడి – అన్నీ పచ్చని అనుభూతులు.
నాగుబడి భూములు అలాగే వున్నాయి.
దిగుబడి మాత్రం ద్విగుణీకృతం.
పొలాలకి చెమటోడ్చే కాయకష్టం చాలదు.
స్వస్తిక్ యూరియా వాడాలి. అదే సరైన పద్ధతి. అలాగే,
పొందాలి ముందెన్నడూ లేని లాభాలు.

* మెరిసే తెల్లని గుండ్రని గుళికలు.
* నీటిలో పూర్తిగా కరుగుతుంది.
* పంటల పరిపూర్ణ పుష్టికి అధిక తమ నత్రజని.
* పూర్తిగా నత్రజని ఉపయుక్తం.
* ద్రవంతో క్రిమినాశిని గాని, కీటకనాశిని గాని కలిపి చల్లుకునే వీలు.
* దృఢమైన 50 కిలోల ప్యాకింగులో లభ్యం.

స్వస్తిక్
యూరియా
46x నత్రజనితో కూడినది

ది ఫర్టిలైజర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్.
6-2-30/సి,లకడి-కా-పుల్, హైదరాబాద్-500 004.(ఆం.ప్ర.)

ఒకలేయది యొనరించిన నరవర యప్రియము తన మనంబునకగు దా
నొరులకు నవి సేయుటకి పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్

ఆంధ్రపత్రిక

శివలెంకశంభుప్రసాద్
సంపాదకుడు : 1938-1972

హైకోర్టు తీర్పు

కాంగ్రెస్ (ఐ) నాయకుడు శ్రీ ద్రోణంరాజు సత్యనారాయణ రిట్ పిటిషన్‌పై ఆంధ్రప్రదేశ్ హైకోర్టు నిర్ణయం వెలువడిన అనంతరం రాష్ట్రంలో సహజంగానే పెద్ద సంచలనం చెలరేగింది. ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి. రామారావు తమ పదవికి రాజీనామాచేసి, తెలుగుదేశం శాసనసభా పార్టీ నాయకత్వానికి మరొకరిని ఎన్నుకునేందుకు అవకాశం కల్పించాలని కొందరు వాదిస్తూండగా, అలాంటి అవసరమేమీలేదని మరి కొందరు బల్లగుద్ది చెబుతున్నారు. శ్రీ రామారావు, ఆయన ప్రభుత్వం ఏడు ఆరోపణలకు సంబంధించి అవినీతికి, అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారనటానికి ప్రాథమిక సాక్ష్యాధారాలు ఉన్నాయని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు విస్తృత ధర్మాసనం భావించింది. ఈ ఆరోపణలతో సంబంధం కలవారిని నాలుగు వారాలలో కక్షిదారులుగా చేర్చవలసిందని దరఖాస్తుదారుని ఆదేశించింది.

హైకోర్టు వ్యక్తంచేసిన అభిప్రాయం అంతిమ నిర్ణయం కాకపోయినప్పటికీ, శ్రీ రామారావు కొన్ని సందర్భాలలో అవినీతికి, అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారనడానికి ప్రాథమిక సాక్ష్యాధారాలు కలవని అది భావించినందున పదవి నుంచి తప్పుకోవలసిన బాధ్యత నైతికంగా ఆయనపై ఉన్నదని కాంగ్రెస్ (ఐ)వర్గాల వారు అంటున్నారు. హైకోర్టు ఇప్పుడు ఇచ్చిన నిర్ణయం తుది నిర్ణయం కాదు కాబట్టి శ్రీ రామారావు రాజీనామా చేయనవసరం లేదని తెలుగుదేశం పార్టీ అంటోంది. పైపెచ్చు హైకోర్టుతీర్పుపై సుప్రీంకోర్టుకు వెళ్లదలచినట్లు కూడా ఆ పార్టీ తెలిపింది. ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికైన ప్రభుత్వాన్ని అక్రమంగా కూలద్రోయడానికి కాంగ్రెస్(ఐ) పార్టీ పన్నిన కుట్ర ఇది అని తెలుగుదేశం పార్టీ ఆరోపించింది. కాంగ్రెస్(ఐ) వాదాన్ని సి.పి.ఐ., తెలుగుదేశం పార్టీ వాదాన్ని సి. పి. ఐ. (ఎం) బలపరుస్తున్నాయి. భారతీయ జనతాపార్టీ, తదితర పక్షాల వైఖరి ఏమిటో ఇంకా స్పష్టం కాలేదు.

గతంలో అల్లాబాడు హైకోర్టు శ్రీమతి ఇందిరాగాంధీ ఎన్నిక కేసులో ఆమెకు వ్యతిరేకంగా తీర్పు ఇచ్చినప్పుడు ప్రతిపక్షాలు అనుసరించిన వైఖరికి, ఇప్పుడు శ్రీ రామారావు కేసులో అవి ప్రదర్శిస్తున్న వైఖరికి ఎంతో వ్యత్యాసం ఉన్నదని చెప్పక తప్పదు. సుప్రీంకోర్టులో శ్రీమతి గాంధీ అప్పీల్ తేలే వరకు అయినా ఆగకుండా ఆమె వెంటనే రాజీనామా చెయ్యాలని పట్టుబట్టిన ప్రతిపక్షాలు కారణాలు ఏవైతేనేమి ఇప్పుడు శ్రీ రామారావు విషయంలో అలా కోరటం లేదు. ఇది వాటి ద్వంద్వ ప్రమాణాలకే నిదర్శనం కాదా? ఏది ఏమైనప్పటికీ మాజీ రాష్ట్రపతి శ్రీ నీలం సంజీవరెడ్డి అన్నట్లు రాజీనామా చెయ్యాలో అక్కరలేదో ఆయా వ్యక్తులు స్పందించే తీరుపై ఆధారపడి ఉంటుంది. శ్రీ రామారావు ఏమి చేస్తారో చూడవలసి ఉంది.

టి. యన్. వి. గెరిల్లాల ఘాతుకాలు

త్రిపురలో టి.యన్.వి. గెరిల్లాల ఘాతుకాలు నానాటికీ అదుపులేకుండాపోతున్నాయి. మొన్న త్రిపుర దక్షిణజిల్లాలో 11 మంది గిరిజనేతరులను ఈ టి. ఎన్. వి. గెరిల్లాలు హతమార్చిన సంఘటన ఇందుకు తాజా ఉదాహరణ. త్రిపుర శాసనసభకు ఎన్నికలు ప్రకటించినప్పటి నుంచి ఈ గెరిల్లాలు తమ దాడులను మరింత ఉధృతం చేశారు. గిరిజనులను ఈ ఎన్నికలకు దూరంగా వుండవలసిందిగా ఈ తిరుగుబాటుదారులు ఇటీవల ఒక హెచ్చరిక కూడా చేశారు. వీరు రైతులను, ఎన్నికలలో పాల్గొనే అభ్యర్థులను బెదిరిస్తూ వారి నుంచి డబ్బు వసూలుచేస్తున్నారట కూడా. అంతేకాదు, గిరిజనులు-గిరిజనేతరుల మధ్య వివాహ సంబంధాలు వుండరాదని, ఈ విషయాన్ని ఎవరయినా ఖాతరు చేయకపోతే వారు ప్రతీ పరిణామాలు ఎదుర్కొనవలసివస్తుందని ఈ త్రిపుర జాతీయ వాలంటీర్ల నాయకులు హెచ్చరిస్తున్నారు. ఇదంతా గమనించినపుడు గిరిజనేతరుల పట్ల వీరు చాలా కక్షగా వున్నారన్న విషయం స్పష్టమవుతుంది. కొంతకాలంగా గిరిజనేతరుల వల్ల దోపిడీకి గురిఅయి ఈ గిరిజనులు ఎలాంటి అభివృద్ధికీ నోచుకోకుండా వుండడం వీరి తిరుగుబాటుకు ప్రధాన కారణమని చెప్పుకోవచ్చు. కాని వీరి హింసాయుత చర్యలు శాంతిభద్రతలకు ముప్పు కలిగించడం మాత్రం క్షమించరాని విషయం. కేంద్ర హోంమంత్రి శ్రీ బూటాసింగ్, త్రిపుర ముఖ్యమంత్రి శ్రీ నృపేన్‌చక్రవర్తి కలసి సోమవారం సంతకాలు చేసిన ఒక ఒప్పందం ఈ తిరుగుబాటుదారుల అణచివేతకు సంయుక్తంగా చర్యలు తీసుకోవడానికి ఉద్దేశించబడింది. ఇంతవరకు రాజకీయ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని త్రిపుర రాష్ట్ర ప్రభుత్వం తిరుగుబాటుదారులపై గట్టిచర్యలు తీసుకోడానికి వెనుకాడుతూ వచ్చిందన్న అపప్రద బహుశా ఈ ఒప్పందంతో తొలగిపోవచ్చు. ఈశాన్య ప్రాంతంలోని తిరుగుబాటుదారులు పరస్పర సహకార సంబంధాలు కలిగి వున్నారని, వారికి నక్సలైట్ల మద్దతు కూడా వుందని ఇదివరకే వార్తలు వచ్చాయి. ఈ తిరుగుబాటుదార్ల బెడదను ఎదుర్కొనడానికి కేంద్రం వివిధ రాష్ట్రాల ప్రభుత్వాలు మరింత సమన్వయ కృషి జరపగలవని ఆశించాలి.

న్యాయ విద్య ఆవశ్యకత

ఏ దేశ విద్యాప్రణాళికైనా ఆ దేశ ప్రజల అవసరాలు, ఆదర్శాలు, లక్ష్యాలు అనుగుణంగా రచింపబడ్డప్పుడే అలయినప్పటికీ చాలా సందర్భాల్లో ఆ ప్రణాళికా లక్ష్యాలను అవి చేరుకోలేక పోతున్నాయనేది మాత్రం వాస్తవం. మనదేశ పరిస్థితి కూడా ఇందుకు భిన్నమేమీకాదు. మన దేశంలో విద్యయొక్క ముఖ్యోద్దేశ్యం- విద్యార్థిలో సర్వతోముఖ అభివృద్ధిని సాధించడం ద్వారా చిత్రమైన మనుషుల్ని దాదాపుదేశానికి తీర్చిదిద్దడమే. అందుకోసం మన ప్రభుత్వాలు వివిధ విద్యాసంఘాలు, కమిటీలు చేసిన సూచనలు, సిఫారుసులు మేరకు, కాలానుగుణంగా కంప్యూటర్ సైన్స్ మొదలైన శాస్త్ర, సాంకేతిక విజ్ఞానశాస్త్రాల్లోని పురోగతినంతటినీ ఎప్పటికప్పుడు మన పాఠ్య ప్రణాళికల్లో ప్రవేశపెట్టడం జరుగుతున్నది.

ఇవన్నీ నిస్సందేహంగా హర్షించదగిన పరిణామాలే. కాని ప్రపంచంలోనే పెద్ద ప్రజాస్వామ్యదేశంగా పరివర్తిల్లుతున్న, నువిశాల భారతదేశములో పౌరుడు తన హక్కులు, బాధ్యతలు గుర్తెరిగి; ప్రజాస్వామ్య పరివర్తనకు పాటుపడేందుకు, అవినీతి అక్రమాలను అడ్డుకునేందుకు, స్వార్థ రాజకీయ ప్రయోజనాలకోసం పాలకులు చేసే అక్రమచర్యలను ప్రతిఘటించేందుకు శక్తినిచ్చే "న్యాయవిద్య" (లీగల్ ఎడ్యుకేషన్) మనసనిలబడిపోయేలా పోవటం అమితాశ్చర్యం!

స్వతంత్ర భారతంలోని ఏ విద్యా సంఘంగాని, నిలబన్. కమిటీగాని ఇంతవరకు మన పాఠశాల నిలబన్‌లో న్యాయవిద్య ప్రవేశానికి సిఫార్సు చేయకపోవటం, దురదృష్టకరం, రోదనీయం. ఒకవంక న్యాయం-చట్టానికి సంబంధించిన కనీస జ్ఞానాన్నికూడా అందించలేనివిధంగా పుస్తకాలు చెప్తూనే మరోవంక చట్టం తెలియకపోవటం క్షమార్హంకాదు" అంటున్న మనన్యాయసిద్ధాంతం ఎంత వరకు సమంజసమో ఒక్కసారి ఆలోచించండి! పాఠ్యాంశాల్లో న్యాయ విద్య అవశ్యకతేమిటో బోధపడగలదు.

న్యాయవిద్య పరిజ్ఞాన వ్యక్తికి విస్తృత చర్యలు తీసికోవటం మన ప్రభుత్వాలు: విద్య "ఉమ్మడి జాబితా"లో ఉండినాబట్టి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు,తక్షణమే ప్రారంభించాలి. నిలబన్‌లో న్యాయవిద్యను చేర్చటం నిత్యజీవితంలో రేపటిపౌరుని నేటి బాలుడు, పాలనా సౌలభ్యానికావశ్యకమైన, చట్టబద్ధమైన పాలనం నెలకొనే ప్రభుత్వానికి ఎంతో ఉపయుక్తంగా ఉంటుంది. న్యాయం-చట్టానికి సంబంధించిన ప్రాథమిక విజ్ఞానాన్ని పాఠకులకు పాఠశాలస్థాయిలోనే నేర్పవలసిందే.

అయితే తరగతిగదిలోనికి ప్రవేశించి నిలబడి పాఠంచెప్పటంలోనే సమస్యలు ఉన్నాయి. + 2 విద్యార్థులలో కూడా అన్ని గ్రూపుల వారికి "నాయ్యవిద్య" ను కూడా "భాషలు" వలెనే ఒక కామన్ సబ్జెక్టు (ఉమ్మడి అంశం)గా ఉంచాలి. సార్వత్రిక విశ్వవిద్యాలయాల్లో కూడ వివిధ రకాల న్యాయ విద్యా కోర్సులను ప్రవేశపెట్టాలి. అక్షరాస్యుల శాతం అత్యల్పంగానున్న మనదేశంలో అనియత వయోజన విద్యాం నిలబన్‌లో కూడా దీన్ని తప్పక చేర్చవలిసిదేఅగుతున్న ప్రయోజనం నెరవేరదు. మన రాజ్యాంగం చట్టం-న్యాయానికి సంబంధించిన ముఖ్య ప్రాథమిక సూత్రాలను పత్రికలు, రేడియో, దూరదర్శిని మొదలైన బహుళ సూత్రయ ప్రచార సాధనాల ద్వారా ప్రాంతీయ భాషల్లో విరివిగా ప్రచారం చేయవలసిన అవశ్యకత ఎంతైనా ఉంది. ఈ అతి ముఖ్యాధ్యాయం ప్రాంతీయ భాషల్లో కూడ ముద్రింపజేసి, ఆ క్రమచరణంను (స్వల్పధరలకు) జనులందరికీ అందుబాటులో నుండునట్లు చూడాలి. ఈ విధంగా న్యాయవిద్యాధ్యాపన్యాప్తి జరిగి పనుడు మాత్రమే బాధ్యతగల్గిన పౌరులు తయారై భావితరాలకు పునాదిరాళ్ళవుతారు. ముఖ్యంగా అనాదిగా అణగద్రొక్కబడుతున్న అడజాతి జీవన స్రవంతిలో అశాంతహమార్పులు రాగలవనడంలో సందేహంలేదు.

ఈ విషయంలో ఇటీవలి కాలంలో పత్రికా ప్రచురణం చేస్తున్న కృషి బహుధా ప్రశంసనీయం. దిన, వార, పక్ష, మాస పత్రికలని భేదం లేకుండ తమనాడు దాదాపు అన్ని పత్రికలు "న్యాయ దర్శనం", "న్యాయదీపం", "కోర్టులు-చట్టాలు", "సోదరి! చట్టం తెలిసికో!!" "మా తెలిసికొందాం", "సామాన్యుడి కోసం చట్టం" మొదలైన శీర్షికలలో న్యాయ విద్యకు సంబంధించిన జ్ఞానాన్ని అందిస్తూ తమ (పాఠకుల) దేశపౌరుల వివేచనాశక్తి పెంపొందటంకు, చైతన్యవివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషిచేస్తుండటం అభినందనీయం. ప్రభుత్వంవారు ఈ న్యాయవిజ్ఞానాన్ని నిలబన్‌లో చేర్చేంత వరకు ఎదురుచూడకుండ, తాత్కాలికంగా కర్తవ్యరైన ఉపాధ్యాయులు, తమవంతు కర్తవ్యంగా స్వచ్ఛందంగానైనే అడపాదడపా సందర్భానుసారంగా విద్యార్థులకు న్యాయసూత్రాలకుసంబంధించిన కనీసవిజ్ఞానాన్ని అయినా అందించాలి. మేధావులు, న్యాయశాస్త్ర కోవిదులు, న్యాయమూర్తులు, రాజకీయ నాయకులు, పాత్రికేయులు, రచ్చిదంద్రులు, విద్యార్థులతో సహా సమాజమంతా స్పందించి నిలబన్‌లో న్యాయవిద్య చేర్చుకొరకు ఉద్యమించాలి.

చిట్టెం వెంకటేశ్వర్లు

లేఖలు

భయం

అర్యా, మేము పొంగుల (దొమ్మర) కులానికి చెందినవారము. ఈ గ్రామంలో ఉదాపు 200 సంవత్సరములనుండి 80 కుటుంబాలు స్థిర నివాసమేర్పరచుకొని వ్యవసాయం, వ్యవసాయ కూలీలుగా జీవనాన్ని కొనసాగిస్తూ ఇతర కులాలందే విద్యా, వైద్యానికి, రాజకీయ రంగాలలో అగ్రగామిగా ఉన్నందున కొందరుంది అగ్రవర్ణాలవారు అనుచుపడి మా పిల్లలు 3-12-87 న వేదవన తి. జయరామ్ శంకర్ పొలాలు చెన్నేటప్పుడు అడ్డుకొని పోలాలు చెన్నేటప్పుడు ఆడపిల్లలు ఇష్టము వచ్చినట్లుగా వస్త్రాలోను బరిసెలోను పొడిచి చంపి పోయారని ఉద్దేశ్యంతో విడిచివెళ్ళారు. ఆ విషయమై ప్రభుత్వ హాస్పిటల్ అనంతపురంలో చికిత్స పొందుచున్నారు. మైగా గ్రామములోని మా పశువు, వారికుటుంబాలని ఇండ్లలోను ఉత్తర్వులు వేస్తామని బెదిరిస్తున్నారు. ఆందోళన కారులందరూ కిరాయి గూండాలను పెంచుతూ మా అస్తులను నష్టపరిచేస్తామని అడపాదిరివి లభమాన పరుస్తూనేనిభయపెట్టుచున్నారు.

అనంతపురం జిల్లా పొంగుల, దొమ్మర కుల సంరక్షణ సంఘం ప్రతినిధులు, ముద్దలాపురం.

ట్యాంక్ బండ్‌పై తెలుగులో తప్పులు

అర్యా! జంటనగరాలకు మధ్య హుసేన్ సాగర్ కట్టపై మన తెలుగు దేశం ప్రభుత్వం విగ్రహాలనుఆవిష్కరించడం అందరికి తెలిసిన విషయమే. ఈ నిర్మాణానికి ప్రభుత్వం ఎంతో మంది ఉత్తమ కళావారులు, సాంకేతిక నిపుణులు మరియు తెలుగు పరిశోధకుల సహాయ సహకారము తీసుకొన్నది. ప్రతి విషయములోను తెలుగు తెలుగని జపముచేసే ఈ ప్రభుత్వం, ఈ ప్రభుత్వానికి నేపథ్యము అందించి, స్తుతించే తెలుగువాచ కభవన బృందము, విగ్రహాల క్రింద రాసిన తెలుగు రచ్చలు గమనించక పోవడం విచారించదగ్గవిషయం.

1. రెడ్డు సాంస్కృతిక స్వాగత తోరణంలో కనుపడు "ప్రవాన ఇంజనీరు" అనియున్నది. ఇంజనీరు అను ఆంగ్ల పదమునకు బదులు తెలుగు పదము వాడియుంటే బాగుండేది.

2. అన్నమాచార్య విగ్రహములో ఆంధ్రుడని యున్నది. ఆంధ్రయని యుండాలి.

3. కడపట పంచనం అను పదం కంటె 9వ. పంక్తిలో దాపిలితరాం అను దానికి బదులు ఖ పి త రాం యని యుండాలి.

చిరస్థాయిగా నిలుచు ఈ నిర్మాణం నందరి ఈ చిన్న బాటిని సరిదిద్ది భావితరాల వారి విమర్శలకు గురికాకుండ దని కోరుచున్నాను.

తి. అబ్దుల్ జబ్బార్, కార్యదర్శి శేంద్రోపాధ్యాయ సంఘము, జమ్మలమడుగు.

వృత్తి పన్ను

అర్యా, జూన్ 1987 నుండి ఉద్యోగుల, కార్మికుల జీతములనుండి ప్రతినెల వృత్తిపన్నును వసూలు చేయమని జి.ఓ. నెంబరు 202మ 21-8-87 తేదీని ప్రభుత్వం జారీ చేసింది. బ్రిటిష్ నిరంకుశ పాలనలో కూడా ఉద్యోగులకు, కార్మికులకు వృత్తిపన్ను విధించలేదు. కొన్ని స్థానిక సంస్థలుకూడా వృత్తిపన్నును రాజ్యాంగ రీత్యా వసూలుచేసే అధికారం ఉన్నా రద్దుచేశాయి. ఇతర రాష్ట్రప్రభుత్వాలు కాని, కేంద్రప్రభుత్వంకానిఉద్యోగులు, కార్మికుల నుండి నేడుగా ప్రతినెల వృత్తిపన్నును వసూలు చేయలేదు. ఇటీవల నిలగరేణి కార్మికులకు వృత్తి పన్నును ప్రభుత్వం రద్దుచేసింది. కాబట్టి ప్రజాసేవకులైన ప్రభుత్వ ఉద్యోగులపై విధించిన వృత్తిపన్నును రద్దుపరచవలసినదిగా ప్రభుత్వానికి విజ్ఞప్తిచేస్తున్నాను.

పెంట గంగునాయుడు, బళగ (శ్రీకాకుళం)

సైకిలీరియల్ హిందోళ

కె.కె. రఘునందన

(గత సంచిక తరువాయి)

34 ప్రతిమ అతన్ని వీడలేదు.

బలంగా వాటేసుకుంది.

ముద్దులు కురిపించింది.

అయినా అ స్పర్శకి చంద్రం లొంగిపోలేదు.

గట్టిగా విదిలించాడు.

గడగడ లేచి క్రొవ్వొత్తి వెగ్గించి. ఫీజువేసాడు.

వెలుగొచ్చింది.

"అసలు మీరు ప్రైవేటుకి వస్తున్నారా! లేక నాతో సరసాలాడ్డానికి వస్తున్నారా!" అని కటువుగా అన్నాడు చంద్రం.

"ఔను సరసాలాడ్డానికే! ఏం నేను అందంగాలేనా! నేను ప్రేమించడానికి అర్హురాలిని కాను! ఆ కవణంకూడుడు హిందోళకన్న! నేనేం తక్కువా!! నిజంగా చెబుతున్నాను. మిమ్మల్ని నేను మనస్సూర్తిగా ప్రేమిస్తున్నాను. నా సర్వస్వాన్ని ధారపోయటానికి సిద్ధంగా ఉన్నాను." అని ధృఢంగా చెప్పింది.

"అయితే దానికి జవాబు నేను చెబుతున్నాను. వినండి... నాది పవిత్రమైన ఉపాధ్యాయ వృత్తి. ఇందులో సరసాలకీ శృంగారాలకీ తావులేదు. నా నుండి కోరిన విద్యని యివ్వగలను, అంతేకాని తీరిగ్గా ఎక్కిళ్ళపడితేవార్ని ప్రేమించడానికి సిద్ధంగాలేను. మీ నాన్నగారు గ్రామపెద్ద. ఆయనమాటని కొట్టిపారేయలేక ప్రైవేటు చెప్పడానికి అంగీకరించాను. ఇటువంటి లేనిపోని ఆశలు కల్పించుకున్నారని తెలిస్తే రానిచ్చేవాణ్ని కాను..." అని నిష్కర్షగా చెప్పేసాడు.

అప్పటికతని నాగరాజు ఏమంటాడోననికాని. రాజకీయంగా తనపై ఎలాటివి ప్రయోగిస్తాడోననికాని ఆలోచించలేదు.

"కోరి అడిగితే డబ్బు తక్కువన్నారట. విన్న నేను కోరి ప్రేమించబట్టే మీకు లోకువైపోయాను. చంద్రంగారూ! మీరు ఈ ఊరొచ్చిన మొదట్లోనే నా కళ్ళల్లో నిలిచారు. నేనెంతో ఆశలు పెంచుకున్నాను. మీనాన్న నేనేదంటే అదే చేస్తాడు. నాకు మిమ్మల్ని పెళ్ళాడాలని వుంది." అంది ప్రతిమ చంద్రంవైపే చూస్తూ.

"కావచ్చు కాని. నా దృష్టి మీపట్ల లేదు. సారీ! మీ ప్రేమను తృణీకరిస్తున్నందుకు. ప్రేమించటంకన్నా ప్రేమించబడటం గొప్పే. కాని మిమ్మల్ని చేపుకోడానికి నా కిష్టంలేదు. క్షమించండి." అని సూటిగా చెప్పేసాడు.

ప్రతిమ మొహం వ్లానమైంది.

హృదయం అక్రోశించింది.

అవేశం కట్టలు త్రెంచుకుంది.

"ఓ.కే! ఇదేకదా! మీరిచ్చే జవాబు..." అంది ఉద్రేకంగా.

"ఒకరికి బెదిరి, మిమ్మల్ని చేపుకుంటానటం కలలోనిమాట. ప్రేమనేది హృదయాంతరాళంలోంచి మొగ్గలా మొదలై పువ్వులా వికసించాలి. అంతేకాని మీ నాన్న నుండి కూడ్యం కానిఉద్యోగులు, కార్మికుల నుండి నేడుగా ప్రతినెల వృత్తిపన్నును వసూలు చేయలేదు. ఇటీవల నిలగరేణి కార్మికులకు వృత్తి పన్నును ప్రభుత్వం రద్దుచేసింది. కాబట్టి ప్రజాసేవకులైన ప్రభుత్వ ఉద్యోగులపై విధించిన వృత్తిపన్నును రద్దుపరచవలసినదిగా ప్రభుత్వానికి విజ్ఞప్తిచేస్తున్నాను.

పెంట గంగునాయుడు, బళగ (శ్రీకాకుళం)

మనసు ఎలా అర్పించగలడు.

ఇంతదాకా ఎంతోమంది ఆడపిల్లల్ని- వారి ప్రవర్తనల్ని ప్రత్యక్షంగా చూస్తూనే ఉన్నాడు.

కాని- పరిపూర్ణమైన స్త్రీగా కనిపించిన ఒకేఒక్క వ్యక్తి తనకు సాటెక్కనించింది.

అమె- హిందోళ.

16

ఆరోజు హిందోళ పుట్టినరోజు!

కలంబుకుంది. నిరువైన బోడాలు దుకాణంమీద జీరాడుతున్నాయి. ఉదయపు కాంతి వాటిపైపడి తేనెరంగులో మెరుస్తున్నాయి.

లేతగులాబీ చీరపై నల్లపువ్వులున్న పాలిస్టర్ చీర. బ్రెస్లెట్లా జాకెట్ వేసుకుంది.

అపర రతీదేవిలా ఉందామె.

ఉదయం కాఫీ తీసుకుంటూ తండ్రితో సర్దాగా మాట్లాడింది.

"అమ్మా! సరిగ్గా ఇరవైఏళ్ళక్రితం. మీ అమ్మ నీ పుట్టినరోజాక ఎంత అట్టహాసం చేసిందో! నువ్వు లేకలేక కలిగావని. అర్భాటం చేస్తానంది. మనకు లేదాపాడా అంది. ఇంకా బిడ్డ సిరిగంధమై తే కుటుంబం బాగుపడుతుందని చెప్పింది. మీ కలలు నిజాలై నాయి ఒక్కటితప్ప." అని జీవంలేని నవ్వు నవ్వారాయన.

"అదేమిటో నాకు తెల్సునాన్నా! అయినా నా మనోభావంలో మార్పులేదు! ఏంచేస్తాం? ఎవరికెవడు బందమో! ఇదేసమయంలో మరో విషయం చెప్పాల్సి ఉంది. అదీ నా పెండ్లి విషయం. భవిష్యత్తుని క్రర్దగా ఊహించాక నాకు తోడుగా ఒక వ్యక్తిని ఎన్నుకోవాలనుకుంటున్నాను. అతనెంతో ఉన్నతుడు. మీ మనసుకి ఏమాత్రం కష్టంకల్గించే విధంగా నడవను. నా అభిష్టం నెరవేరడానికి మీరు సహకరించాలి'నా అళ" అంది కాఫీక్రాగి కప్పు దిగువన పెడుతూ.

"హిందోళా నువ్వు నాకొక్కదానొక్క బిడ్డవి. నీకు నచ్చినవాడికి ఇచ్చి చేయాలనే నా ధ్యేయం. ఇంతకీ నువ్వు అరాధించే మనిషి ఎవరమ్మా! చెప్పు!!" తూటరి మనోభావాలు అధ్యయనం చేయడానికి కుతూహలంగా అడిగాడు భైరవ నాయుడుగారు.

"నాన్నా! తినబోయేముందు రుచి అవగటం దేనికి. మీకు జవాబుగా ఈ సాయంత్రం అతన్ని మీకు పరిచయం చేస్తాను." అని నెమ్మదిగా జవాబిచ్చింది.

"సరేనమ్మా! నీ యిష్టం! అల్లుడిని వెతుక్కోవలసిన అవసరం రాకుండా ఉండటం ఎవరికీ దొరకని అదృష్టం. చెప్పుంటిగే పని లేదన్నమాట." అని నవ్వేసాడు.

తర్వాత ఏదో పనివుంది వీధిలోకి వెళ్ళిపోయాడు నాయుడుగారు.

హిందోళ హృదయం ఉత్సాహపూరితంగా ఉందాదినం. అమె మదిలో పరిపరివిధాలైన ఆలోచనలు అల్లిబిల్లిగా తిరుగుతసాగాయి.

కమ్మని తలపులు... తలపు ఉనుకు... మానసవీణపై తీయని సరిగమలు...

సాయంత్రం కొతూంగా మిత్రురాళ్ళందర్నీ పిలిచింది. రమ్య, శ్వేత, శిల్ప, స్వీయ, జయలక్ష్మి, సాగర సంధ్య- వచ్చారు.

అందరూ ఒకసారి "హేపీ బర్త్‌డే టూయూ!" అని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కానుకలు యిచ్చారు.

"నేనేం! మీనుండి కానుకలు ఆశించి పిలవలేదు." అంది నిరాకరిస్తూ.

"మేమిచ్చే ఈ బంగారానికి ఆశపడేరకానివి కాదని మాకూ తెల్సులేవే. అయితేమాత్రం మా స్నేహధర్మం యిది. ఏదాదికి ఒకసారే కదా! మమ్మల్నందర్నీ గుర్తుంచుకుని పిలిచినందుకు థాంక్స్!" అంది శిల్ప.

"అదేంటి మిమ్మల్నందర్నీ అప్పుడే విస్మరించేసుకున్నారా! యింకొక రంటే చెంప వాచినట్టు కొట్టేద్దును" అంది హిందోళ మనసులో నవ్వేస్తూ.

"మేం కానుకలివ్వటమేనా! లేక నువ్వు ఏదైనా కానుకను మళ్ళీ యేదాదికైనా యివ్వదలిచావా." అంది రమ్య.

"ఏమిటి మీకు నేను కానుకగా ఏమివ్వాలి!!" విస్తుపోయి అడిగింది.

"ఆహా అమ్మతానంద... జోజో ముకుందా... లలా..." ఉడికించింది శ్వేత.

(ఇంకా వుంది)

నిత్య భారతం

అమాత్యుల వారు
అధికార దుర్వినియోగానికి
పాల్పడినారట
పాలు పంచుకున్నారట!

భోషి అన్పించుకున్నవారు
దొరతనానికి అర్హులా
దొడ్డిదారి తొక్కినవారు
దొడ్డతనానికి యోగ్యులా!

రాజీనామా చేస్తారో
రాజకీయం పూస్తారో
రామాయణం చూడాల్సిందే
రావణదర్పం అణగాల్సిందే!

శ్రీరమేశ్

"స్వామి మంజునాథ"

ఈ బొమ్మలో కనిపిస్తున్న అబ్బాయి పేరు మంజునాథ. వయస్సు పది సంవత్సరాలు. సుప్రసిద్ధ కథా రచయిత శ్రీ ఆర్. కె. నారాయణ్ రాసిన "స్వామి అండ్ హిస్ ఫ్రెండ్స్" టి.వి. చిత్రంలో అత్యంత సహజంగా నటించి అనితరసాధ్యం అనిపించి "స్వామి మంజునాథ"గా పిలవబడుతున్నాడు ఈ కుర్రవాడు!

చిన్నవాడే కాని అప్పుడే 33 కన్నడ చిత్రాలలో నటించాడు. శశికపూర్ 'ఉత్సవ్' హిందీ చిత్రంలోకూడా ఉన్నాడు. ఉత్తమ బాలనటుడిగా ఈ ఏడు భువనేశ్వర్‌లో వెండి ఏనుగు బొమ్మనికూడా అందుకున్నాడు.

పిల్లలకోసం చిత్రాలు తీసేటప్పుడు ఊహాకి కల్పనకి మాత్రమే ఎక్కువ స్థానం ఇవ్వకుండా అర్థవంతంగాఉండి పిల్లలకి కనువిప్పు కలిగించేలా ఉండాలని ఈ చిన్నారిబాలుడు అనడం వివరిస్తూనైనా ఆలోచింపజేస్తుంది.

ముఖ్యంగా అర్థంపర్థం లేకుండా మసాలా చిత్రాలతో వ్యాపారం చేసుకొంటున్న సినిమా జీవులు ఈ బాలుని మాటలను ఆలకించితీరాలి.

అయినా ఈ వ్యాపారంలో ఎవరు వివరిని పట్టించుకుంటారు?

నేస్తం

ఉత్తరకాండ

యామిజాల పద్మనాభస్వామి

సర్గ - 67

తతః ప్రహస్య తద్రక్షః
శూలం జగ్రాహ పాణినా
వధాయ సానుబంధస్య
మామోహాయుధ ముత్తమమ్ 20

మాంధాత కురిపించిన బాణవర్షం చూసి లవణుడు వెటకారంగా ఒక నవ్వు నవ్వాడు. శూలం చేపట్టాడు. నవ్వైన్యంగా మాంధాతను సంహరించడానికి సంకల్పించి దానిని విడిచిపెట్టాడు.

తచ్ఛూలం దివ్యమానంచ
సభృత్య బలవాహనం
భస్మీకృత్వా నృపంభూయః
లవణస్యాగమ త్కరమ్ 21

ఆ శూలం దుస్సహతేజో విరాజమానమై వచ్చి భృత్యులతో, వీర భటులతో, వాహనాలతోసహా మాంధాతను భస్మం చేసి లవణుని చేతికి వచ్చింది.

ఏవం-వ రాజా సుమహాన్
హత స్సబలవాహనః
శూలస్య తు బలం సాహ్యం!
అప్రమేయ మనుత్తమమ్ 22

శత్రుఘ్నా! అంత వీరాగ్రణి మాంధాత సవైన్యంగా ఆ శూలానికి బలిఅయిపోయాడు. దానిబలం ఊహకిఅందనిది- ఉత్తమోత్తమమున్ను.

శ్వః ప్రభాతేతు లవణం
వధిష్యామి న సంశయః
అగృహీతాయుధం క్షిప్రం
ద్రువోహి విజయస్తవ 23

ఆ శూలం చేతిలోలేని లవణుడ్డి రేపు ప్రభాతకాలమందు నువ్వు చంపగలవు. సందేహం లేదు. నీదే జయం నిశ్చయం.

(సశేషం)

కవితకళాతరంగిణి

మురళీకృష్ణగానమాధురి

ఈ నెల 3వ తేదీ సాయంత్రం స్థానిక కోఠీలో అడిటోరియంలో శ్రీ త్యాగరాజ సంగీత కళానమితి ఆధ్వర్యాన శ్రీ కె. మురళీకృష్ణ (హైదరాబాద్)గారి త్రికచేరి జరిగి అద్యంతం అలరింపజేసింది. శ్రీ సరస్వతీ విపంచీయమాలనిశం(ఆరభి-లది)అంటూ ప్రారంభించి వంప్రజ్యోతి, సస్వీకరం, బిలహరి, హిందోళ, హుసేని, అఠాణా, నాగస్వరావళి, పున్నాగవరాళి, ఆనంద భైరవి, శుద్ధధన్యాసి, మోహన, బృందావని వంటి రాగాలలో పాడిన అంశాలు బాగున్నాయి. బిలహరి, అఠాణా రాగాలు ఆలపించినతీరు హైలైట్. శ్రీ నేతి శ్రీ రామశర్మ వయొలిన్‌పై వాయించిన తీరు, రాగాలు, స్వరాలు పలికించినతీరు అమోఘం. శ్రీ ఎస్.వి రమణ వక్కాని లయను వరిపోషిస్తూ, కచేరిని నడిపించిన తీరు (మృదంగంపై) వినవలసిందే.

పద్మిని వీణియపై ఆమని రాగాలు

ఈ నెల 2వ తేదీ సాయంత్రం స్థానిక గ్రంథాలయంహాలులో శ్రీమతి సమ్మెర పద్మిని వీణావాదనం అద్యంతం శ్రవణ పేయంగా సాగింది. వక్కని సునాదంతో, అతివక్కని కాలనిర్ణయంతో కూడిన స్వరకల్పనలు, రాగ భావాల్ని సంతరించుకొని వాయించిన తీరు అభినందనీయం. దేవగాంధారి పన్నంతో ప్రారంభించిన ఆనాటి కార్యక్రమం వరుసగా, వాతాపి, జానకీరమణ, సామజ వరగమన, నిరవధిసుఖదా, కాయారో హణేశం, నీ వల్ల గుణదోషమేమి, ఏనాటి నోము, రమించు వారెవరు, నిధిచాల సుఖమా వంటి కీర్తనలను వాయించి వినిపించారు. కర్ణాట దేవగాంధారి, భైరవి, కళ్యాణి రాగాలు వాయించిన తీరు బావుంది. కళ్యాణిరాగంలోని ముఖ్యాంశం తదుపరి శ్రీ పతి సుమతి రామమోహనరావు "తన్యా వర్తనం" వీణ బావుంది. శ్రీ అరిపిరాల సత్యనారాయణమూర్తి శ్రీమతి పద్మినికి మృదంగంపై అభినందించారు.

మ్యాజిక్ & మ్యూజిక్

ఇటీవల స్థానిక గ్రంథాలయం హాలులో ఆంధ్ర ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యాన ప్రముఖ ప్రజా ఇంద్రజాలికుడు శ్రీ బోస్‌చే మ్యాజిక్ ప్రదర్శన, శ్రీమతి ఎ. పద్మ కుమారిచే సత్యం గారిని అధ్యక్షులు పర్వతనేని చంద్రశేఖర్‌రావు మెమెంటోనిచ్చి శ్రీ ద్రోణవల్లి రామచంద్ర రావు శాలువ నిచ్చి సత్కరించారు. శ్రీ యం. వి. రమణమూర్తి (సాంస్కృతిక కార్యక్రమములు కన్వీనరు) పూలమాలతో సత్కరించారు. ప్రాచీనమైన ఈ కూచిపూడి నాట్యకళను ప్రజలందరూ ఆదరించాలని శ్రీ సత్యం కోరాడు.

సుమారి కమాలా రెడ్డి "ఆనంద తాండవమాడెనే" అంటూ ముందుగా చేసిన "స్తోత్రం" అంశం లాస్యంతోనూ, తాండవంతోనూ కూడియుండి అలరింపజేసింది. అలాగే సుమారి శశికళ చేసిన "పలుకు తేనెంతల్లి పల్కుతాంచెను" అన్న అంశం కూడాను. (భావం ప్రధానంగా, లాస్యంలో కూడి చేసింది) తదుపరి "శ్రీ కృష్ణ పారిజాతం" నృత్య నాటిక కన్నుల విందుచేసింది. ఇతి వృత్తం అందరకూ తెలిసినదే. కథకు అనుగుణంగా, రంగోపాల తరంగం, భామాకలాపం అన్న అంశాలను ఇందు యథావిధిగా చేర్చికొని మిగిలిన నాటకీయతను శ్రీ భుజంగరాయ శర్మ వ్రాయగా, దర్శకత్వం నట్టువంగం నిర్వహించినవారు శ్రీ వెంపటి చినసత్యం, శ్రీ రామరాజు భానుడు చేర్కొనినట్లు స్వాధీన పతికమే నాయికగా సుమారి కమలారెడ్డి, దెందుపాత్రధారియా సర్వశ్రీయుడు దక్షిణాంధ్రుగా, దక్షిణ నాయకుడు శ్రీకృష్ణుడుగా సుమారి శశిని, ఉత్తమ నాయిక లక్షణం గర్వంలోను, వీరోనూ "స్మితం"ను పరిపోషించిన సత్యభామగా సుమారి శశికళ, కలహాంబులు కడుపై కాలంబు వెళ్ళదీయలేక కలహాసనుండు అయిన నారదుడుగా సుమారి జయప్రియ వారివారి పాత్రలను చక్కగా అభినయించి అనందింపజేశారు

అజ్ఞాత వాసంలో "కీచక సంహారం"

క్రితం నెల 30వ తేదీన కళాక్షేత్రంనందు శ్రీ బాలత్రిపుర కూచిపూడి నాట్యకళాక్షేత్రం తృతీయ వార్షికోత్సవ సందర్భంగా "కీచక వధ" (నర్తనశాల) నృత్యరూపకాన్ని ప్రదర్శించారు. కథా ఇతివృత్తము చాలా మందికి తెలిసియే యుండును. కీచకుడిగా శ్రీ పసుమర్తి వెంకటేశ్వరశర్మ భీముడిగా శ్రీ యేల్లాజోస్యుల రామకృష్ణ, అర్జునుడుగా శ్రీ పై. శ్రీనివాస్ సుదేష్ణగా సుమారి జి. శ్రీదేవి, ఉత్తరగా సుమారి గోమతి, విరాట రాజుగా సుమారి రోధారాణి మాలిని(ద్రౌపది)గా శ్రీ పసుమర్తి శ్రీనివాసశర్మ ధర్మరాజుగా శ్రీ పై. వెంకటేశ్వర్లుద్వారా నటించారు. ఎన్నోఅవార్డులు, బహుమతులందుకొన్న శ్రీ పసుమర్తి శ్రీనివాసశర్మ (అడవేషంలో) ఈ సారి అహార్యంలో మరింత శ్రద్ధ తీసికొని యుంటే బాగుండేది. కీచకుడు మదిర పానం చేయడం, చేతులతో కాలం గడపడం వంటి సన్నివేశాలు ఎలా వున్నా ముక్కచవ్వలారని దారిలచే శృంగారనాయికలుగా బార్యభావతమైన,మానసికపరిపక్వతైనపాత్రలను పోషింప చేయడం ఎచ్చెట్లుగా యుంది, శ్రీ ప్రభాకర్. సుభద్రగానం వీనులందు చేసింది.

ఔత్సాహిక యువగాన రచయిత్రి శ్రీమతి టి. వి. అళ్ళకలం నుంచి వెలువడిన మరో ఆణిముత్యం ఈ నృత్య రూపకం.

—కౌండిన్యస

సత్యభామగా శశికళ

"లలితసంగీతవిభావరి" (పౌరాణిక, సాంఘిక సినిమాలు లోనివి మరియు లలిత గీతాలు), శ్రీ జి. వెంకటేశ్వర్లుచే "మిమిక్రి" అనందింప జేశాయి. శ్రీపతి పద్మ కుమారి గానం చేసిన 12 పాటలు అసాంతం రసజ్ఞులను అలరింపజేశాయి. శ్రీ ఈప్పుగంటి సరళ నిర్వహించగా శ్రీ పెనమకూరు శేషరావు మెమెంటోలనందజేశారు.

తనువిందు చేసిన కృష్ణపారిజాతము

డిసెంబరు 31వ తేదీన ఆంధ్ర జిందాలా అధ్వర్యాన గడచిన సంవత్సరానికి వీడ్కోలు చెప్పుతూ, రాబోవు వత్సరానికి స్వాగతంపలుకుతూ చక్కని కార్యక్రమాలను ఏర్పాటు చేసి అనందింపజేశారు. సాయంత్రం 7గంటల నుంచి రాత్రి 12 దాటేంతవరకూ సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. అ సందర్భంగా శ్రీ వెంపటి చినసత్యం రచ్యంచే "శ్రీ కృష్ణ పారిజాతం" శ్రీ జి. పి. ప్రభాకర్ అండ్ పార్టీచే "లలిత సంగీత విభావరి" జరిగాయి. శ్రీ వెంపటి చిన

కీచక, భీమ పాత్రలో శ్రీ పసుమర్తి వెంకటేశ్వరశర్మ, శ్రీ ల్లాయిజోస్యుల రామకృష్ణ

"చుట్టాలబ్బాయి" లో కృష్ణ, రాధ

సూపర్ స్టార్‌కి సూపర్ స్టార్ పాట

ఆయన. సటకెవడు. నాటికి, నేటికి ఏనాటికీస్టార్, సూపర్‌స్టార్, అదేభావం ధ్వనిస్తూ ప్రతిధ్వనిస్తూ "చుట్టాలబ్బాయి" కోసం వేటూరి రాశారోపాట.

"స్టార్ స్టార్ సూపర్‌స్టార్, దాషింగ్ వీడుడే. దేరింగ్ వీడుడే అందాలరాకృష్ణ మూర్తి

అనే ఈపాటను ఈ మధ్య వి.జి.పి.,లో రాంప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్ కోసం ఈ పాటను కృష్ణ, సుహాసినిని, మరో పాతికమంది డాన్సర్లతో చిత్రీకరించారు.

ఈ పాట చిత్రీకరణతో రెండు పాటలు మినహా మిగిలినచిత్రం అంతా పూర్తయినట్లే. డిసెంబరు 21న డబ్బింగ్ ప్రారంభించి అయిదురోజుల్లో పూర్తిచేశారు. జనవరి మొదటివారంలో రీరికార్డింగ్ కూడా పూర్తిచేసి, ఫిబ్రవరి తొలి వారంలో చిత్రం విడుదల కాదోలోంది.

కృష్ణ సరసన సుహాసిని ఒకనాయికకాగా, రాధ మరోనాయిక. గిరిబాబు,

సినిమా వార్తలు

గొల్లపూడి, సూతన్ ప్రసాద్, శుభలేఖ సుధాకర్, ఎస్. వరలక్ష్మి, నిర్మల, పూర్ణిమ, ప్రహ్లాదరాజు. పై. విజయ కె. కె, శర్మ, చిడతల,హజా, కల్పనా రాయ్, పరిపైసల సుబ్బారావులుమిగిలిన పాత్రధారులు.

నందిగం దేవిప్రసాద్ సమర్పించే ఈ చిత్రానికి కథ : శ్రీనివాస చక్రవర్తి, మాటలు : సత్యానంద్, పాటలు : వేటూరి, సంగీతం : చక్రవర్తి లక్ష్మణ్‌గోరే, సలీం, నాగేశ్వరరావు, రాంచంద్రసింగ్, ఎన్. ఎ. ప్రసాద్, వి. రాము, బాబు, కె. అమరేశ్వరరావులు, ఇతర సాంకేతిక సారథులు, నిర్మాత : ఎన్. రామలింగేశ్వరరావు, స్క్రీన్‌ప్లే దర్శకత్వం : కోడి రామకృష్ణ.

— కె. ఉమామహేశ్వరరావు

శ్రీ లక్ష్మీమూవీస్, జంధ్యాల, ఓంకార్, ప్రసాద్, మహీధర్

జంధ్యాలతో కాట్రగడ్డ చిత్రం.

ఉగాది పండుగరోజున, ప్రముఖ నిర్మాత శ్రీ కాట్రగడ్డ ప్రసాద్ (వనుజాచిత్ర). "హాస్యబ్రహ్మ" శ్రీ జంధ్యాల దర్శకత్వంలో ఓచిత్రాన్ని ప్రారంభిస్తున్నారు.

ఈ చిత్రంలో రాజేంద్రప్రసాద్, గౌతమి, హీరో, హీరోయిన్లు.

పాత్రికేయుడు శ్రీ ఓంకార్ రాసిన కథను, శ్రీ జంధ్యాల ఆమోదించారు.

రచన, చిత్రానువాదం, దర్శకత్వం జంధ్యాల. సంగీతం : మహాదేవన్, కెమెరా : మహీధర్, ద్యాపకుడు: శ్రీలక్ష్మీ మూవీస్, నిర్మాత: కాట్రగడ్డ ప్రసాద్, శ్రీ జంధ్యాలను తనకొక సినిమా చేసిపెట్టమని అడగ్గానే, ఆయన ఆమోదించినందుకు. శ్రీ ప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు.

ఈరోజు మరోచిత్రాన్ని సుమన్‌తో శ్రీ కాట్రగడ్డ ప్రసాద్ తలపెట్టారు. ఈ చిత్రానికి జనవరి చివరి రోజున ముహూర్తం. సుమన్‌తో గౌతమి నటించే ఈచిత్రానికి శ్రీ టి. ఎల్.వి. ప్రసాద్ దర్శకుడు.

జనవరి 1 నుంచి పిబ్రవరి వరకు ఒకే షెడ్యూలులో ఈచిత్రాన్ని పూర్తి చేస్తున్నట్లు, శ్రీ ప్రసాద్ చెప్పారు.

తారాగణం : సుమన్, గౌతమి, శివకృష్ణ, చేబ్రు. వీరభద్రరావు,కల్పన.

సాంకేతికవర్గం : కథ, రచన ఓంకార్, సంగీతం: రాజ్‌కోటి, కెమెరా: మహీధర్. దర్శకత్వం: టి. ఎల్.వి. ప్రసాద్- నిర్మాత: కాట్రగడ్డ ప్రసాద్. మార్చి 4న ఈ చిత్రాన్ని విడుదల చేసే నిర్ణయాన్ని శ్రీ ప్రసాద్ వెల్లడించారు.

—శ్రీనివాస్

మండల రెవెన్యూ ఆఫీసులో పనుల నత్తనడక

కింగనమల, జనవరి 6 : అనంతపురంజిల్లాలోని "గార్లదిన్నె" మండల రెవెన్యూ కార్యాలయంలో పనులు చేసేనుకునేలోగా చంద్ర మండలంహుదా వెళ్ళి రావచ్చని గత నెల 15న గార్లదిన్నెలో జరిగిన మండల సర్వసత్య సమావేశంలో ఇల్లూరు గ్రామ సర్పంచ్ శ్రీ పెద్దన్న చమత్కరించాడు. తమ ప్రాంతంలో ఎందరో పేదలకు పనుపువచ్చ కాగ్దులిచ్చారని, మరికొందరికి అప్లికేషనులు పెట్టి అడనెలయినా కాగ్దులు వారికి రాలేదని ఆయన ఆరోపించాడు. మండలాధ్యక్షులు శ్రీ సి. ఉమామహేశ్వర్ అధ్యక్షతన సర్వసత్య సమావేశం జరిగింది.

సమావేశంలో రెవెన్యూ యంత్రాంగంపై సర్పంచులు ధ్వజమెత్తారు. చిట్టా అడంగల్ కావాలన్నా 20 రూపాయం దాకా యివ్వాలనీ, యిరవయి వెళితే 50 దాకా యివ్వాల్సివుంటోందని చీకులాయి సర్పంచ్ శ్రీ జక్కరయ్య అన్నాడు. డీలర్లు సక్రమంగానిత్యావసర వస్తువులను ప్రజలకు యివ్వటంలేదని, కొన్నిచోట్ల డీలర్లకు ఎదురు యిరవయి వేస్తున్నారని గుద్దాలపల్లి సర్పంచ్ శ్రీ బసిరెడ్డి అరోపణాస్త్రం వదిలాడు. కోడూరు చివరాలు రెవెన్యూవారు తమకంచించటం లేదని పలువురు సర్పంచులు తెలిపారు. వీటికి సమాధానమివ్వాల్సివస్తుందనే వుద్దేశ్యంతోనే రెవెన్యూ అధికార్లు సమావేశానికి హాజరుకాలేదని మండలాధ్యక్షులు సభ్యులకు తెలియజేశారు.

మండలంలోని "అంకంపేట" యందు మంచినీటి సమస్య అధికంగావుందని, వున్నబోర్లు ఛెయిలయాయని సదూర ప్రాంతంనుండి నీరు సైకిళ్ళపై,బిందెలలో తెచ్చుకోవాల్సివస్తున్నదని గుద్దాలపల్లి సర్పంచ్ శ్రీ బసిరెడ్డి అన్నాడు.

బూదేదుస్కూలు పిల్లలచావిడిలో ఆడుగుతోందని, గుద్దాలపల్లి ఇడిగని, చీలిందని, యర్రగుంట్ల, ఎగువపల్లి గ్రామాల పాఠశాలలు "రీసేజ్"ని కలిగియున్నాయని, చాలా పాఠశాలల్లో టర్నిచర్ కొరత కలదని, మండలాలైన నాటి నుండి "కంటెంజెన్సీగ్రాంట్" రాలేదని యీ గ్రాంటు వచ్చేందుకు కృషి సల్పాలని మండల విద్యా విస్తరణాధికారిణి శ్రీమతి రంగమ్మ మండలాధికారిని కోరాడు.

హెచ్.ఎల్.సి.కిజూన్‌లోనీరువదలబోతామని చెబుతూ సెప్టెంబరులో నీరు వదిలారని, డిసెంబరు 15 నాటికి నీరువదలటం అవుతారనీ, ఇందువల్ల కాల్వల క్రింద పంట చేతికందదని, అందువల్ల కాల్వనీరు యధారీతిగా వదలాలని, 16 మంది సర్పంచులు తరపున తాను మాట్లాడుతున్నాననీ, దీనిని తీర్మానంగా సమావేశములో ఛానించాలని గార్లదిన్నె సర్పంచ్ శ్రీ అనంతగిరి రెడ్డి అన్నాడు.

గార్లదిన్నె మండలానికి 200సంచుల పౌష్టికాహారం వచ్చిందని, నీటిసరఫరాకై 39 మందిని ఎన్నుకోవాలని వుందనీ, వాడు అయా గ్రామాలలోని గర్భిణీస్త్రీలకు, చిన్నపిల్లలకు సరఫరా చేస్తారని మండల శిశు సంక్షేమ విస్తరణాధికారిణి శ్రీమతి రాజమ్మ తెలిపారు. కల్లూరు ప్రాంతంలో మెదడు వాపు వ్యాధి ప్రబలే అవకాశం వుందని, దీనిని నివారణకు ముందు జాగ్రత్త చర్యలు తైకొనాలని కల్లూరు సర్పంచ్ శ్రీ అంగడాల సుబ్బన్న అధికారులను కోరాడు. సమావేశానికి యం. డి. ఓ. శ్రీ సదాశివరావు హాజరయ్యారు. (కం)

నార్కట్‌పల్లి మండల సమావేశం

చిట్యాల, జనవరి 6: నల్లగొండజిల్లా నార్కట్‌పల్లి మండల సర్వసత్య సమావేశం నార్కట్‌పల్లి మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు శ్రీ అర్. సత్యింహారెడ్డి అధ్యక్షతన జరిగినది. నల్లగొండ శాసనసభ్యురాలు శ్రీమతి జి. రుద్రమదేవి హాజరైనారు.

వ్యవసాయ కార్యక్రమంపై సమీక్షలో నార్కట్‌పల్లి, మండలంనకు 1,04.000/- రూపాయం విలువగల ఎరువులు, క్రిమిసంహారకమందులు కేటాయింపు కాబడినవని,పట్టి ఎరువులు, రసాయనాలు ప్రతి రెవిన్యూ గ్రామానికి 21.5 ఎకరాలకు రు. 5,375 రూపాయల బ్యాక్సుకు 250/- విలువగల ఆయా గ్రామాల ప్రాథమిక సహకార సంస్థలద్వారా సరఫరా చేయబడునని మండల అభివృద్ధి అధికారి శ్రీ అర్. వెంకట్‌రెడ్డి తెలిపారు.

జాతీయ సూనె విత్తనముల పథకం క్రింద 50 శాతం సబ్సిడిపైమండలానికి 34 హెండ్ స్ప్రేయర్లు మంజూరైనాయని మండల అభివృద్ధి అధికారి తెలుపగా మాధవ యదవల్లి సర్పంచి శ్రీ జి. సత్తిరెడ్డి మాట్లాడుతూ రోగరగ్రామమందాయరీలలో చెడిపోయిన స్ప్రేయర్లను మేలం వేసి అమ్మి ప్రస్తుతం పంపిణీ అయిన స్ప్రేయర్లు గ్రామానికి రెండుదాప్పున మండలంలోని 17 గ్రామాలకు సరిపడా నిష్పత్తిలో పంపిణీ చేయాలని కోరాడు. హరిజనులకు 5వరి మినికిట్స్ కేటాయింపు కాబడినవని అవి పంపిణీ చేయడం జరిగిందని మండల అభివృద్ధి అధికారి తెలిపారు.

పాస్మా పథకం క్రింద మేపనెలగ 1, మినుములు 15, కందులు 2 మొత్తం 18 మినికిట్స్ (విడుదలలు) నన్న, చిన్నకాడు పైదులు పంపిణీకి కేటాయింపు కాబడినవని, 2 కిలోల వరికి విత్తనాల విడుదలలు బి.ఇ.టి. 1444 రకం 5,-బి.అర్. 62 రకం 3,-బి. ఇటి. 2815 రకం 3- అర్.ఎన్.ఎల్. 1446 రకం 3 మొత్తం 14 విడుదలలు కేటాయింపులు బ్యాక్సుకు 90 పైసల సబ్సిడీరేటుపై ఇవ్వబడునని అయన తెలిపాడు.

వరికి ఉపాధి కల్పన పథకం క్రింద 3 లక్షల 40 వేల రూపాయలు నిలువగల 14 పనులు పంజూరైనాయని ఒక్కొక్క 14 వేల నిలువ గల 8 పనులు పూర్తి అయినాయని ఇంకనువాటి క్రింద 30 వేలు చెల్లించ వలసి యున్నదని. అందుకు నిధులు కొరత ఏర్పడిందని ఆయన తెలిపారు.

మండల ప్రజాపరిషత్ నార్కట్‌పల్లి యొక్క 1987-88 సంవత్సరపు సవరణ బడ్జెటు మరియు 1988-89 సంవత్సరపు అంచనా బడ్జెటు అమోదించామని మండల అభివృద్ధి అధికారి శ్రీ అర్. వెంకట్‌రెడ్డి తెలిపారు.

జ్యోతిశ్శాస్త్ర సలహాలు

* పి. వెంకటకళ్యాణి - బళ్ళారి
ఇంతవరకు కాకపోతే శనికి జపం చేయిస్తే 1989 మార్చిలోగా అనగా గురు దశాంతరంలోగా వివాహం నూనన. లగ్నం వృశ్చికం కాదు. కన్యగా గుర్తించాలి. చిత్త 4వ పాదం.

* అచ్యుత - జాత్తాడ.
వృశ్చికరాశి వారికి ఏలినాటి శని అధికంగా వుంది. తగిన గ్రహశాంతి చేయడం మంచిది. అ తరువాత అనుకూలంగా వుంటుంది.

* వెంకట మురళీధరశర్మ,బందరు
ఇంతవరకు రాకపోతే 1988 ఆగస్టు 27 వరకు గల చంద్ర మహాదశాచంద్రాంతరంలో మంచి ఉద్యోగం రావచ్చును.

* వి.ఎస్. రాజే - నంద్యాల
సంతానప్రాప్తికి శస్త్రచికిత్స పరిశీలన కూడా చేయాలి. మీ జాతకరీత్యా 1990 ఏప్రియల్ 2 నుండి వచ్చు కేతుదశాకాలంలో సూచన లేకపోతే ఒక సమస్యగా మిగిలిపోవచ్చు.

* యం. దాక్షాయణి - మదనపల్లి
మకరరాశిరీత్యా ఇప్పుడు ఏలినాటి శనిదోషం అరంతమైనది. విద్యకు ఆటంకాలు రావచ్చు. శనిగ్రహ జపం, తైలాభిషేకం వంటి శాంతిక్రియలు చేయడం మంచిది.

* హెచ్. ఆర్. రంగస్వామి - విజయవాడ.
1990 సెప్టెంబరు 16 వరకు శని మహాదశారాదాంతరం వుంది. ఈ సమయం దాటితే 1993 మార్చి 28నుండి వచ్చు బుధ మహాదశా బుధాంతరంలోనే అయుర్విషయం ఆలోచనీయం కాగలదు.

* హెచ్. కనకదుర్గ - విజయవాడ
వివాహం ఒక సమస్యగా వుంటుంది. అయినా ప్రయత్నిస్తే 1988 మే 22 నుండి సెప్టెంబరు వరకు ఉన్న సమయం కొంత అనుకూలం. శని. రవి వక్రత్రయ - కేతు. రాహువులకు తగిన గ్రహశాంతి చేయడం మంచిది.

* వి. సి. కలికివాయ - రామాపురం
గురు మహాదశా బుధాంతరంలో ఏదో ఒక ఉద్యోగంలో ఉంటాడు.

* మహా కార్తీప్రసాద్ - మన్న
చంద్ర మహాదశ మీకు అనుకూలం కాదు. ఆర్థికంగా ఏ రీత్యా చూసినా మీరే నష్టపోతాడు.

* కె.టి.ఆర్. రావు - కాట్రేనిపాడు.
మీసరాశిరీత్యా 1988 అనుకూలంగా ఉంటుంది.

* టి.వి. రాజేశ్వరి - అనంతపురం
రవి- శని- బుధ- రాహుకేతువులకు తగిన గ్రహశాంతి చేస్తే 1987 సెప్టెంబరు 11 నుండి 1991 జనవరి 11 వరకు గల శుక్ర మహాదశ శుక్రాంతరంలో వివాహ సూచన.

* కె. వి. ఎస్. శేఖర్‌బాబు - సామర్లకోట.
1988 జనవరి 11 నుండి బుధ మహాదశా గురుశ్వంతరం ఆరంభం. ఆ తరువాత నుండి కళత్రత్వం పోయింది. శాంతి కలుగుతుంది.

* వి. అన్నపూర్ణ విశాలాక్షి - రాజోలు.
కుజ- శని- రాహు- కేతువులకు తగిన గ్రహశాంతి చేసి కోపం తగ్గించుకోవాలి. 1988 జూలై 24 నుండి 1990 మే నెలలకు 18 వరకు గల రాహు మహాదశా గురుశ్వంతరంలో వివాహ సూచన.

వైష్ణవర్షన
ఎల్యోటి భానుమూర్తి

గమనిక : తమకు తెలిసిన జాతక చక్రాలు వేరే కాగితంపైనే గ్రహాలు, గ్రహ దశాక్రమం, నక్షత్రం, జననకాల వివరాలు వ్రాసి ఒక వ్రశ్నగల పత్రిక రూపాన జతచేసి పంపాలి. సమాధానాలు వరుసక్రమంలో ప్రచురించబడుతాయి.

గంటల పంచాంగం

శ్రీప్రభవనామ సం. పౌషమాసం
బ. తదియ గురువారం

1988వ సం. జనవరి 7 : గురువారం బ. తదియ : వ. 2.20 ఆశ్రేష. సా. 5.14 వర్జ్యం : లేదు.

1988వ సం. జనవరి 8 : శుక్రవారం బ. తదియ సా. 5-05 మఘ : రా. 8-23 వర్జ్యం : ఉ 6-48 మొదలు 8.36 వరకు. : తె. 5.23 మొదలు.

7-1-1988 గురువారం
శక సం. 1909 పుష్యం - 17

దినఫలం

మేషం: నూతన వ్యక్తుల సహాయం లభిస్తుంది, ఆదాయమున్నది, అనుకూల వార్తాశ్రవణం, రాజకీయాలందు ఏమాత్రం మేలుగాదు. ఊరుకుండే ఉత్తమం.

వృషభం: రాజకీయాలందు మేలు ఉన్నది. కృషి లోపం లేకపోతే అన్ని విధాలా మేలే. కళారంగాన అభివృద్ధి కరమైన దినం. గాయకులకు సరవకాలంటాయి.

మిధునం: అధికారమందు వృద్ధి యున్నది. లిప్తు నేకరణకు ఆస్కారం. శుభకార్యాచరణకు అనుకూలం. వృత్తి యందు విశ్వాసం.

కర్కాటకం: నూతన మిత్ర సమాగమం, వ్యాపారానుకూలం, అయినవారి సంబంధాన్ని గూర్చి చర్చలు, రాజకీయంగా మేలు జరగటం, ధనాదాయం చెప్పదగిన దినఫలం అంశాలు.

సింహం: మాటకు మన్నన లభ్యమవుతుంది. కొందరకు ప్రయాణాలు తప్పనిసరిగా ఇబ్బందిపెడుతాయి. నూతన వ్యక్తుల పరిచయానికి ఆస్కారం. సభాగౌరవం, పత్రికరీత్యా గౌరవం.

కన్య: దూరప్రాంతాలకు పోగల అవకాశాలున్నాయి. కళాసాహితీరంగాన అనుకూలమున్నది. వృత్తిరీత్యా పెంపు చెప్పదగిన దినం.

తుల: రాజకీయంగా మేలు చేకూరుట గ్రహించండి. పదిమందిలో ప్రతిష్ఠ లభ్యమవుతుంది. ఏదో కొనుగోలు చేయాలని ప్రారంభించి వదలుతారు.

వృశ్చికం: ప్రకారంగాన ప్రసిద్ధి ఏర్పడుతుంది. రాజకీయ వ్యవహారాలు ఈ దినం మీకు లాభదాయకాలు కావు. బంధుసంబంధంనిశ్చయింపబడుతుంది. అధికార వ్యక్తుల పరిచయం ఏర్పడుతుంది.

ధనుస్సు: కృషియందు రాణింపు చెప్పదగిన సమయం. వ్యాపారరీత్యా వస్తు సేకరణకు అవకాశం. విరోధి వర్గమున్నది. ఎంతజాగ్రత్తగా వుండే అంత మేలు.

మకరం: సుఖాంతులున్నాయి. ఆదాయమున్నది. ముఖ్య బంధువర్గ మంతనాలు ఫలదాయకం. కృషియందు రాణింపుగలదినం. మాటకు పదిమందిలో మన్నన.

కుంభం: చేసే వ్యాపారం మానుకోవాలని, మరేదో చేయాలని అనవసర ఆలోచనకు గురికాగలరు. వృత్తియందు రాణింపు నిశ్చయం. డబ్బు అందుతుంది.

మీనం: దినఫలం ఉత్తమం. మీ యత్నాలు లాభదాయకమవుతాయి. పదిమందిలో మీకు ప్రసిద్ధి ఏర్పడుతుంది. విదేశీ పర్యటనకు కొందరకు ఆస్కారమున్నది.

—విద్వాన్ కోట సత్యరంగయ్యశాస్త్రి

లలితకళాతరంగిణి

మురళీకృష్ణగానమాధురి

ఈ నెల 3వ తేదీ సాయంత్రం స్థానిక రోటరీ అడిటోరియంలో శ్రీ త్యాగరాజ సంగీత కళానమరి ఆధ్వర్యాన శ్రీ కె. మురళీకృష్ణ (హైదరాబాద్)గారి త్రికచేరి జరిగి ఆద్యంతం అలరింపజేసింది. శ్రీ సరస్వతీ ఏవ పాలయమాంనిశం(ఆరభి-ఆది)అంటూ ప్రారంభించి చంద్రజ్యోతి, సస్వీకరం, దిలీప్‌హరి, హిందోళ, హుసేని, అభేరి, నాగస్వరావళి, పున్నాగవరాళి, ఆనంద భైరవి, శుద్ధధన్యాసి, మోహన, వృందావనీ వంటి రాగాలలో పాడిన అంశాలు రావున్నాయి. దిలీప్‌హరి, అభేరి రాగాలు అలరించినతీరు హైలైట్. శ్రీ నేతి శ్రీ రామశర్మ వయొలిన్‌పై వాయించిన తీరు, రాగాలు, స్వరాలు పలికించినతీరు అద్భుతం. శ్రీ ఎస్.వి రమణ చక్కని లయను పలికిస్తూ, కచేరిని నడిపించిన తీరు (మృదంగంపై) వినవలసిందే.

పద్మిని వీణియపై ఆమని రాగాలు

ఈ నెల 2వ తేదీ సాయంత్రం స్థానిక గ్రంథాలయం హాలులో శ్రీమతి సమ్మంపల్లి వీణావాదనం అధ్యక్షత శ్రవణ వేదంగా సాగింది. చక్కని సునాదంతో, అతిచక్కని కాలనిర్ణయంతో కూడిన స్వరకల్పనలు, రాగధావాల్ని సంతరించుకొని వాయించిన తీరు అభినందనీయం. జేజాగ్ వర్ణంతో ప్రారంభించిన అనాటి కార్యక్రమం వరసగా, వాతాపి, జానకీరమణ, సాధుజనవరగమన, నిరవధిసుఖదా, కాయారో హణేశం, నీ వల్ల గుణదోషమేమి, ఏనాటి నోము, రమించు వారెవరు, నిధిచాల సుఖమా వంటి కీర్తనలను వాయించి వినిపించారు. కర్ణాట దేవగాంధారి, భైరవి, కళ్యాణి రాగాలు వాయించిన తీరు బావుంది. కళ్యాణిరాగంలోని ముఖ్యాంశం తడుపరి శ్రీ మతి సుమతి రామమోహనరావు "త న్యా వర్తనం" తీరు బావుంది. శ్రీ ఆరిసిరాల సత్యనారాయణమూర్తి శ్రీమతి పద్మినికి మైమెంటోనిచ్చి అభినందించారు.

మ్యాజిక్ & మ్యూజిక్

ఇటీవల స్థానిక గ్రంథాలయం హాలులో ఆంధ్ర అర్ట్స్ అకాడమీ ఆధ్వర్యాన ప్రముఖ ప్రజా ఇంద్రజాలికుడు శ్రీ దాస్‌చే మ్యాజిక్ ప్రదర్శన, శ్రీమతి ఎ. పద్మ కుమారిచే సత్యభామగా శశికళ

"లలితసంగీత విభావరి" (పారాడిక, సాంఘిక సినిమాలోని సురియు లలిత గీతాలు), శ్రీ జి. వెంకటేశ్వర్లుచే "మిమిక్రి" అనందింప జేశారు. శ్రీమతి పద్మ కుమారి గానం చేసిన 12 పాటలు ఆసాంతం రసజ్ఞులను అలరింపజేశాయి. శ్రీ రుద్రుగంటి సభను నిర్వహించగా శ్రీ పెనమకూరు కేశవరావు మైమెంటోలనందజేశారు.

తనువిందు చేసిన కృష్ణపారిజాతము

డిసెంబరు 31 వ తేదీన ఆంధ్ర జింఖాన అధ్యర్యాన గడచిన సంవత్సరానికి వీడ్కోలు చెప్పుతూ, రాబోవు వత్సరానికి స్వాగతంచెబుతూ చక్కని కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి అనందింపజేశారు. సాయంత్రం 7గంటల నుంచి రాత్రి 12 దాకాతదపరకూ సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. ఆ సందర్భంగా శ్రీ వెంకటి చినసత్యం రిష్యరూపే "శ్రీ కృష్ణ పారిజాతం" శ్రీ జి. వి. ప్రభాకర్ అండ్ పార్టీచే "లలిత సంగీత విభావరి" జరిగాయి. శ్రీ వెంకటి చినసత్యం గారిని అధ్యక్షులు పర్వతనేని చంద్రశేఖర్‌రావు మైమెంటోనిచ్చి శ్రీ ద్రోణవల్లి రామచంద్ర రావు శాలువ నిచ్చి సత్కరించారు. శ్రీ యం. వి. రమణమూర్తి (సాంస్కృతిక కార్యక్రమముల కన్వీనరు) పూలమాలతో సత్కరించారు. ప్రాచీనమైన ఈ కూచిపూడి నాట్యకళను ప్రజలందరూ ఆదరించాలని శ్రీ సత్యం కోరారు.

కుమారి కమలా రెడ్డి "అనంద తాండవమాడెనే" అంటూ ముందుగా చేసిన "సారో" అంశంలాస్యంలోనూ, తాండవంలోనూ కూడియుండి అలరింపజేసింది. అలాగే కుమారి శశికళ చేసిన "పలుకు తేనెంతల్లిపవ్వళించెను" అన్న అంశం కూడాను. (భావం ప్రధానంగా, లాస్యంలో కూడి చేసింది) తదుపరి "శ్రీ కృష్ణ పారిజాతం"నృత్య నాటిక కన్నుల విందుజేసింది. ఇది వృత్తం అందరకూ తెలిసినదే. కథకు అనుగుణంగా, దాంగోపాల తరంగం, దాహకలాపం అన్న అంశాలను ఇందు యథావిధిగా చేర్చికొని మిగిలిన నాటకీయతను శ్రీ తుజంగరాయ శర్మ వ్రాయగా, దర్శకత్వం సట్టు వంగం నిర్వహించినవారు శ్రీ వెంకటి చినసత్యం, శ్రీ రామరాజు భూషణుడు చేర్చారినట్లు స్వాధీన పతికమే నాయకగా కుమారి కమలారెడ్డి, చెలువ బహుప్రియా సత్యశీలుడు కడిమిందుగా, దక్షిణ నాయకుడు శ్రీకృష్ణుడుగా కుమారి నళిని, ఉత్తమ నాయిక లక్షణం గర్వంలోను, తీవ్రోనూ "స్థిరం"ను పరిపోషించిన సత్యభామగా కుమారి శశికళ, కలహాంతరిత కడవై కాలంబు వెళ్ళరీయలేక కలహసనుండు అయిన నారదుడ్డుగా కుమారి జయప్రియ వారివారి పాత్రలకు చక్కగా అభినయించి అనందింపజేశారు

అజ్ఞాత వాసంలో "కీచక సంహారం"

క్రితం నెల 30 వ తేదీన కళాక్షేత్రంనందు శ్రీ బాలత్రిపుర కూచిపూడి నాట్యకళాక్షేత్రం తృతీయ వార్షికోత్సవ సందర్భంగా "కీచక వధ" (సత్రసకాం) నృత్యరూపకాన్ని ప్రదర్శించారు. కథ ఇతివృత్తము చాలా మందికి తెలిసినదే ఉండును. కీచకుడిగా శ్రీ పసుమర్తి వెంకటేశ్వరశర్మ భీముడిగా శ్రీ యేల్లాబోట్యం రామకృష్ణ, అర్జునుడుగా శ్రీ పై. శ్రీనివాస్ నుదేషగా కుమారి జి. శ్రీదేవి, ఉత్తరగా కుమారి గోమతి, విరాట రాజుగా కుమారి కోధారాణి మాలిని(ద్రౌపది)గా శ్రీ పసుమర్తి శ్రీ నివాసశర్మ ధర్మరాజుగా శ్రీ పై. వెంకటేశ్వర్లు భాగా నటించారు, ఎన్నో అవార్డులు, బహుమతులందుకొన్న శ్రీ పసుమర్తి శ్రీనివాసశర్మ (అడవేషంలో) ఈ సారి అహార్యంలో పరిణత శ్రద్ధ తీసికొని యుంటే బాగుండేది. కీచకుడు మధిర పానం చేయడం, చేతులతో కాలం గడపడం వంటి సన్నివేశాలు ఎలా వున్నా ముక్కచవ్వలాగని బాలికలచే శృంగారనాయికలుగా నాట్యతావతమైన, మానసికపరిపక్వకరమైనపాత్రంను పోషింప చేయడం ఎబ్బెట్టుగా యుంది, శ్రీ ప్రభాకర్. సుభద్రగానం వీనులవిందు చేసింది.

పౌరాణిక యక్షగాన రచయిత శ్రీమతి టి. వి. అత్మకలం నుంచి వెలువడిన మరో ఆణిముత్యం ఈ నృత్య రూపకం.

—కౌండిన్యస

కీచక, భీమ పాత్రలో శ్రీ పసుమర్తి వెంకటేశ్వరశర్మ, శ్రీ ల్లాయెజోస్యుల రామకృష్ణ

"చుట్టాలబ్బాయి" లో కృష్ణ, రాధ

సూపర్ స్టార్‌కి సూపర్ స్టార్ పాట

ఆయన, నటశేఖరుడు, నాటికి, నేటికీ ఏనాటికీస్టార్, సూపర్‌స్టార్, అదేభావం ధ్వనిస్తూ ప్రతిధ్వనిస్తూ "చుట్టాలబ్బాయి" కోసం చేటూరి రాశారోపాట.

"స్టార్ స్టార్ సూపర్‌స్టార్, డాషింగ్ వీరుడే.
డేరింగ్ వీరుడే అందాలరాకృష్ణ మూర్తి

అనే ఈపాటను ఈ మధ్య వి.జి.పి.,లో రాంప్రసాద్ ఆర్ట్ వర్క్స్ కోసం ఈ పాటను కృష్ణ, సుహాసిని, మరో పాతికమంది డాన్సర్లతో చిత్రీకరించారు.

ఈ పాట చిత్రీకరణతో రెండు పాటలు మినహా మిగిలినచిత్రం అంతా పూర్తయినట్లే. డిసెంబరు 21 న డబ్బింగ్ ప్రారంభించి అయిదురోజుల్లో పూర్తిచేశారు. జనవరి మొదటివారంలో రీరికార్డింగ్ కూడా పూర్తిచేసి, ఫిబ్రవరి తొలి వారంలో చిత్రం విడుదల కాబోతోంది.

కృష్ణ సరసన సుహాసిని ఒకనాయికకాగా, రాధ మరోనాయిక. గిరిబాబు, గొల్లపూడి, సూతన్‌ప్రసాద్, శుభలేఖ సుధాకర్, ఎస్. వరలక్ష్మి, నిర్మల, పూర్ణిమ, ప్రహ్లాదరాజు, పై. విజయ కె. కె. శర్మ, చిదంబరం, మూడా, కల్పనా రాయ్, పద్మజాసల సుబ్బారావులుమిగిలిన పాత్రధారులు.

నందిగం దేవిప్రసాద్ సమర్పించే ఈ చిత్రానికి కథ : శ్రీనివాస చక్రవర్తి, మాటలు : సత్యానంద్, పాటలు : వేటూరి, సంగీతం : చక్రవర్తి లక్ష్మీకాంత్, సరీం, నాగేశ్వరరావు, రాంచంద్రసింగ్, ఎస్. ఎ. ప్రసాద్, వి. రాము, బాబు, కె. అనురేశ్వరరావులు, ఇతర సాంకేతిక సారథులు, నిర్మాత : ఎస్. రామలింగేశ్వరరావు, స్క్రీన్‌ప్లే దర్శకత్వం : కోడి రామకృష్ణ.

— కె. ఉమామహేశ్వరరావు

శ్రీ లక్ష్మీమూవీస్. జంధ్యాల, ఓంకార్, ప్రసాద్, మహీధర్

జంధ్యాలతో కాట్రగడ్డ చిత్రం.

ఉగాది పండుగరోజున, ప్రముఖ నిర్మాత శ్రీ కాట్రగడ్డ ప్రసాద్ (వసుధాచిత్ర), "భాగ్యలక్ష్మి" శ్రీ జంధ్యాల దర్శకత్వంలో ఓ చిత్రాన్ని ప్రారంభిస్తున్నారు.

ఈ చిత్రంలో రాజేంద్రప్రసాద్, గౌతమి, హీరో, హీరోయిన్లు.

పాత్రికేయుడు శ్రీ ఓంకార్ రాసిన కథను, శ్రీ జంధ్యాల అమోదించారు.

రచన, చిత్రానువాదం, దర్శకత్వం జంధ్యాల. సంగీతం : మహాదేవన్, కెమెరా : మహీధర్, ద్యానకు: శ్రీలక్ష్మీ మూవీస్, నిర్మాత: కాట్రగడ్డ ప్రసాద్, శ్రీ జంధ్యాలను తనకొక సినిమా చేసి పెట్టమని అడగానే, ఆయన అమోదించినందుకు. శ్రీ ప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు.

ఈరోజు మరోచిత్రాన్ని సుమన్‌తో శ్రీ కాట్రగడ్డ ప్రసాద్ తలపెట్టారు. ఈ చిత్రానికి జనవరి తొలి రోజున ముహూర్తం. సుమన్‌తో గౌతమి నటించే ఈచిత్రానికి శ్రీ వి. ఎస్.వి. ప్రసాద్ దర్శకుడు.

జనవరి 1 నుంచి ఫిబ్రవరి వరకు ఒకే షెడ్యూలులో ఈచిత్రాన్ని పూర్తి చేస్తున్నట్లు, శ్రీ ప్రసాద్ చెప్పారు.

తారాగణం : సుమన్, గౌతమి, శివకృష్ణ, చేలు. వీరభద్రరావు, కల్పన.

సాంకేతికవర్గం : కథ, రచన ఓంకార్. సంగీతం: రాజ్‌కోటి, కెమెరా: మహీధర్. దర్శకత్వం: వి. ఎస్.వి. ప్రసాద్- నిర్మాత: కాట్రగడ్డ ప్రసాద్. మార్చి 4న ఈ చిత్రాన్ని విడుదల చేసే నిర్ణయాన్ని శ్రీ ప్రసాద్ వెల్లడించారు.

—శ్రీనివాస్

మండల రెవెన్యూ ఆఫీసులో పనుల నత్తనడక

కింగనమల, జనవరి 6 : అనంతపురంజిల్లాలోని "గార్లదిన్నె" మండల రెవెన్యూ కార్యాలయంలో పనులు చేసుకునేలోగా చంద్ర మండలంహడా వెళ్ళిరావచ్చని గత నెల 15న గార్లదిన్నెలో జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో ఇల్లూడు గ్రామ సర్పంచ్ శ్రీ పెద్దన్న చమత్కరించాడు. తమ ప్రాంతంలో ఎందరో పేదలకు పనుపుపట్ట కాగ్దులిచ్చారని, పరిశీలించేందుకు అట్టిశేకనులు పెట్టి అడనెలలయినా కాగ్దులు వారికి రాలేదని ఆయన ఆరోపించాడు. మండలాధ్యక్షులు శ్రీ వి. ఉమామహేశ్వర్ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరిగింది.

సమావేశంలో రెవెన్యూ యంత్రాంగంపై సర్పంచులు ధ్వజమెత్తారు. చిట్టా అడంగల్ కావాలన్నా 20 రూపాయం దాకా యివ్వాలనీ, యిరవలు వెళితే 50 దాకా యివ్వాల్సిందేనని పోడు రాయి సర్పంచ్ శ్రీ జక్కరయ్య అన్నాడు. డీంద్లు సక్రమంగానిత్యావసర వస్తువులను ప్రజలకు యివ్వటంలేదని, కొన్నిచోట్ల డీంద్లకు ఎదురు యిరవలు వేస్తున్నారని గుద్దాలవల్లి సర్పంచ్ శ్రీ బసిరెడ్డి అరోపణాస్త్రం వదిలాడు. కోడా వివరాలు రెవెన్యూవారు రమకంచించటం లేదని పలువురు సర్పంచులు తెలిపారు. వీటికి సమాధానమివ్వాల్సివస్తుందనే వుద్దేశ్యంతోనే రెవెన్యూ అధికార్లు సమావేశానికి హాజరుకాలేదని మంగళ ధ్యక్షులు సత్యంకు తెలియజేశారు.

మండలంలోని "అంకంపేట" యందు మంచినీటి సమస్య అధికంగావుందని, పున్నబోట్ల పెయిలయాయని సదూర ప్రాంతంనుండి నీరు సైకిళ్ళపై,బిందెలలో తెచ్చుకోవాల్సివస్తున్నదని గుద్దాంపల్లి సర్పంచ్ శ్రీ బసిరెడ్డి అన్నాడు.

బూదేడుస్కూలు పిల్లదానిదిలో ఇడుగుతోందని, గుద్దాంపల్లి బడిగదు చీలిందని, యర్రగుంట్ల, ఎగువపల్లి గ్రామాల పాఠశాలలు "లీకేజి"ని కలిగియున్నాయని, చాలా పాఠశాలల్లో టీచర్ కొరత కలదని, మండలాలైన నాటి నుండి "కంపెంటెన్సీగ్రాంట్" రాలేదని యీ గ్రాంటు వచ్చేందుకు కృషి సల్పాలని మండల విద్యా విస్తరణాధికారిణి శ్రీమతి రంగమ్మ మండలాధికారిని కోరాడు.

హెచ్.ఎల్.సి.కిజాన్‌లోనీరువదలుతామని చెబుతూ సెప్టెంబరులో నీరు వదిలారని, డిసెంబరు 15 నాటికి నీరువదలటం ఆపుతారనీ, ఇందువల్ల రాబల్సిన క్రింద పంట చేతికందదని, అందువల్ల కాల్వనీరు యధారీతిగా వదలాలని, 16 మంది సర్పంచులు తరపున తాను మాట్లాడుతున్నాననీ, దీనిని తీర్మానంగా సమావేశములో ధాలించాలని గార్లదిన్నె సర్పంచ్ శ్రీ అనంతగిరి రెడ్డి అన్నాడు.

గార్లదిన్నె మండలానికి 200నందుం పాష్టికాహారం వచ్చిందని, సిటిసరఫరాశ్రీ 39 మందిని ఎన్నుకోవలసి వుందనీ, వాడు ఆయా గ్రామంలోని గర్భిణీస్త్రీలకు, చిన్నపిల్లలకు సరఫరా చేస్తారని మండల శ్రీ ఈ సంపేదు విస్తరణాధికారిణి శ్రీమతి రాజమ్మ తెలిపాడు. కల్లూడు ప్రాంతంలో మెదడు వాపు వ్యాధి ప్రబలే అవకాశం వుందని, వీటిని నివారణకు ముందు జాగ్రత్త చర్యలు తైకొనాలని కల్లూడు సర్పంచ్ శ్రీ అంగడాల సుబ్బన్న అధికారులను కోరాడు. సమావేశానికి యం. డి. ఓ. శ్రీ సదాశివరావు హాజరయ్యాడు. (కం)

నార్కట్‌పల్లి మండల సమావేశం

చిట్యాల, జనవరి 6: నల్లగొండజిల్లా నార్కట్‌పల్లి మండల సర్వసభ్య సమావేశం నార్కట్‌పల్లి మండల ప్రజాపరిషత్ అధ్యక్షుడు శ్రీ ఆర్. నర్సింహారెడ్డి అధ్యక్షతన జరిగినది. నల్లగొండ శాసనసభ్యురాలు శ్రీమతి డి. పద్మదేవి హాజరైనారు.

వ్యవసాయ కార్యక్రమంపై సమీక్షలో నార్కట్‌పల్లి, మండలంనకు 1,04.000/- రూపాయలు విలువగల ఎరువులు, క్రిమిసంహారకమందులు కేటాయింపు రాబడినవని, అట్టి ఎరువులు, రసాయనాలు ప్రతి రెవిన్యూ గ్రామానికి 21.5 ఎకరాలు చు. 5,375 చొప్పున ఒక్కొక్కరికి 250/- విలువగల అయా గ్రామం ప్రాథమిక సహకార సంస్థలద్వారా సరఫరా చేయబడునని మండల అభివృద్ధి అధికారి శ్రీ అర్. వెంకట్‌రెడ్డి తెలిపారు.

తాతీడు నూనె విత్తనముల పథకం క్రింద 50 శాతం సబ్సిడితోనుండలానికి 34 హెండ్ స్ప్రేయర్లు మంజూరైనాయని మండల • అభివృద్ధి అధికారి తెలుగూ మాధవ యదవల్లి సర్పంచి శ్రీ ఈ. సత్తిరెడ్డి మాట్లాడుతూ రోగుగ్రామపంచాయతీలో చెడిపోయిన స్ప్రేయర్లను పేలం చేసి అమ్మి ప్రస్తుతం మంజూరైన స్ప్రేయర్లు గ్రామానికి రెండుచొప్పున మండలంలోని 17 గ్రామాలకు నూనె నిమ్మట్టిరో పంపిణీ చేయాలని కోరాడు. హరిజనులకు 5వరి మినికిట్స్ కేటాయింపు కాబడినవని అవి పంపిణీ చేయడం జరిగిందని మండల అభివృద్ధి అధికారి తెలిపారు.

పొస్కా పథకం క్రింద పేదనెనగ 1, మినుములు 15, కందులు 2 మొత్తం 18 మినికిట్స్ (విపసంచులు) నన్న, చిన్నకారు రైతులకు పంపిణీకి కేటాయింపు కాబడినవని, 2 కిలోల చరిత్తనాల విపసంచులు ఐ.ఇ.టి. 1444 రకం 5,ఐ.ఆర్. 62 రకం 3,ఐ.ఇ.టి. 2815 రకం 3- ఆర్.ఎన్.ఆర్. 1446 రకం 3 మొత్తం 14 విపసంచులు కేటాయింపుఅయి ఒక్కొక్కటి 90 పైసల సబ్సిడీరేటుపై ఇవ్వబడునని అయన తెలిపాడు.

విత్తనాల విపసంచులు అందుబాటైన తరువాత సరఫరా చేయుట ద్వారా ప్రభుత్వం ఇవ్వడంవలన వచ్చే ఫలితం శూన్యమేనని మదవయదవల్లి సర్పంచ్ శ్రీ సత్తిరెడ్డి తెలిపాడు.

శ్రీశుభ సంక్షేమఅభికారిణి ప్రసంగిస్తూ నల్లగొండ తమకు సంబంధిత శాఖనుండి నార్కట్‌పల్లి మండలానికి 235 బస్తాల బలవర్ధక ఆహారం కేటాయింపులబడినవని ఇట్టి ఆహారం గర్భిణీస్త్రీలకు- బాలింతలకు చిన్న పిల్లలకు పంపిణీ చేయుటకు గ్రామ పంచాయతీల వారిగా ఇవ్వడం జరిగినదని అమెతెలిపారు. పౌష్టికఆహారం నిమిత్తం వ్యవసాయకూలి గర్భిణీ స్త్రీలకాదిలాత్రీశుభ సంక్షేమశాఖకు పంపబడినదని తెలిపారు.

చి. వెన్నెంట, అక్కెనపల్లినెమ్మాని, యల్లారెడ్డిగూడ, నార్కట్‌పల్లి, చౌటుప్పల్, చెరువుగట్టు, ఎ.చి. లింగోటం, అమ్మనబోలు, చిన్నకారాయణపురం మొత్తం పదిగ్రామాలలో మహిళా మండలాలు పునర్వ్యవస్థీకరించడం జరిగినదని అమె తెలుపగా అక్కెనపల్లి సర్పంచు శ్రీ మనోహర్‌రెడ్డి వారి గ్రామంలో మహిళామండలి యున్నట్లు తనకు తెలియదని అన్నారు.

ఐ.ఆర్.డి.పి కార్యక్రమము క్రింద జిల్లా గ్రామీణాభివృద్ధిసంస్థ నల్లగొండ నుండి క్లిష్టర్ గ్రామాలకు పిపిరవ్యాయం ద్వారా నర్సిడీ ఒక లక్ష 93వేల 213 రూపాయలు మంజూరైనవని మండల అభివృద్ధి అధికారి తెలిపారు. వినుక్తి పథకం క్రింద, ఎ.పి లింగోటం, మాదవ యదవల్లి, నెమ్మాని, గ్రామాలోని హరిజన కాలనీలో ఒక్కొక్క గృహానికి వెయ్యి రూపాయలో పడుగుదొట్లు మంజూరైనాయని అయన తెలిపారు.

ఎన్.ఆర్.ఇ.పి. క్రింద మండలానికి పని సామూహిక బావులు మంజూరైనాయని పనులు చేపట్టబడినవి. అట్టిబావులకు 40 వేల రూపాయలు, 16.52 మెట్రిక్ టన్నుల గోధుమలు కేటాయింపు అయినవనియు ఇట్లా ఒకలక్ష 34 వేల 833 రూపాయలు మంజూరి కొరకు జిల్లా హరిజన సహకార సంస్థకు మంజూరి కొరకు సమర్పించనైనదని తెలిపారు.

ప్రజలకు నిత్యావసర వస్తువులు సక్రమంగా పంపిణీ చేయాలి

జోగిపేట, జనవరి 6 : మెదక్ జిల్లా అందోలు మండలంలోని 27 గ్రామాలలో నిత్యావసర వస్తువులను బొకడిపోకుండా సక్రమంగా పంపిణీ చేయని కారణంగా ప్రజలు అనేక ఇబ్బందులు నెదుర్కొంటున్నారని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, ఫుడ్ అడ్వైజరీ కమిటీ సభ్యుడు శ్రీ డి. వీరభద్రరావు ఒక ప్రకటనలో తెలిపారు.

పట్టణాలలో, గ్రామాలలో ఇంటింటికి తిరిగి రేగన్‌కార్డులను రద్దుచేసి, కార్డులు లేని పేదవారికి అనువచ్చు కార్డులివ్వాలని ఒకప్రక్క ప్రభుత్వం రెవెన్యూ అధికారులను ఆదేశిస్తుంటే, రెవెన్యూ అధికారులు లంచాలకు మరిగి మధ్యవులు చెల్లించినవారికే అనువచ్చుకార్డులు ఇస్తూ, పేదవారికి పనుపుపచ్చ కార్డులిస్తున్నారని ఆయన ఆరోపించారు. కొందరికి లక్షపచ్చ కార్డులిచ్చినా రెండు రూపాయలకు కిలో బియ్యం 25 కిలోలు బదులు అయిదు కిలోలు, పంచకిలోలు ఇస్తూ మేర రహదారిపై నిర్లక్ష్యంగా టూరిజ్జు నడుపుతూ ఒక బాలుని మరణానికి కారకుడైన డ్రైవరు అండ్లూ సర్దార్‌కు, సాదాశివనగర్ మున్సిఫ్ మజిస్ట్రేటు శ్రీ ఇ. భీమ కోటి 3 వేల రూపాయల జరిమానా, సంవత్సరం కఠినకారాగారా శిక్ష విధించారు.

గత నెల అల్లూల్ సల్తాల్ నడుపుతున్న బస్సు ఒక బాలుని ఢీకొనడంలో, బాలుడు మరణించాడు. సాదాశివనగర్ పోలీసులు డ్రైవరును అరెస్టుచేసి కోర్టులో హాజరుపరిచారు.

"గార్లదిన్నె మండలంలో జాతీయ నూనె గింజల వుత్పత్తి పథకం"

కింగనమల, జనవరి 6 : జాతీయ నూనెపిన్నుల పథకం క్రింద గార్లదిన్నె మండలంలోని గార్లదిన్నె, జంబుదిన్నె గ్రామాలలో 50 హెక్టార్లు భూమిని ఎంపికచేసి, వారికి విత్తనాలు, ఎరువులు, క్రిమిసంహారకమందులు ఒక హెక్టారుకు 1200 రూపాయలు ప్రకారం యివ్వటం జరుగుతుందని గార్లదిన్నె మండలాభివృద్ధి అధికారి శ్రీ అర్. సదాశివరావు తెలిపారు. ఇందుకు గాను 60 వేలు మంజూరైందని, అన్ని తరగతులకు చెందిన 36 నుండి అర్హులకు యిందులకు లాభం పొందగలరని ఆయన చెప్పారు.

సామూహిక అకువుల పెంపకం క్రింద సేషనల్ హైవేరోడ్డులో 75% దాకా ప్లాంటేషన్ అయిందని, యిదే పథకం క్రింద కమ్యూనిటీ బావుల క్రింద 15 మందికి 19.5 ఎకరాలలో 2540 "సిట్రస్" మొక్కలు యివ్వనట్లు, వీరికి మూడు సంవత్సరాలదాకా పెంచేందుకు పెట్టుబడి ప్రభుత్వమే భరిస్తుందని యం. డి.ఓ. చెప్పారు.

మండలంలోని కోటంక గ్రామంలో 30 (బి.సి), మర్తాడులో 30 (బి.సి), తె. అగ్రహారంనందు 30 (ఎస్.సి) వర్గాల గృహాల నిర్మాణం జరుగుతున్నదని, ప్రస్తుతం పునాదులు వేయటం జరిగిందని అయనతెప్పారు. (కం)

జ్యోతిశ్శాస్త్ర సలహాలు

* వి. వెంకటకళ్యాణి - బళ్ళారి
ఇంతవరకు కాకపోతే శనికి జపం చేయిస్తే 1989 మార్చిలోగా అనగా గురు దశాంతరంలోగా వివాహం నూదన. లగ్నం వృశ్చికం కాదు. కన్యగా గుర్తించాలి. చిత్త 4వ పాదం.

* అచ్యుత - జ్ఞాత.
వృశ్చికరాశి వారికి ఏలినాటి శని అధికంగా వుంది. తగిన గ్రహశాంతి చేయడం మంచిది. ఆ తదుపరి అనుకూలంగా వుంటుంది.

* వెంకట మురళీధరశాస్త్రి,బందరు
ఇంతవరకు కాకపోతే 1988 ఆగస్టు 27 వరకు గల చంద్ర మహాదశాంతరంలో మంచి ఉద్యోగం రావచ్చును.

* వి.ఎస్. రాజీ - సంధ్యారాణి
సంతానప్రాప్తికి భర్తృజాతక పరిశీలన కూడా చేయాలి. మీ జాతకరీత్యా 1990 ఏప్రియల్ 2 నుండి వచ్చు కేతుదశారంభంలో సూచన లేకపోతే ఒక సమస్యగా మిగిలిపోవచ్చు.

* యం. దాక్షాయణి - మదనపల్లి
మకరరాశిరీత్యా ఇప్పుడు ఏలినాటి శనిదోషం ఆరంభమైనది. విద్యకు ఆటంకాలు రావచ్చు. శనిగ్రహ జపం, తైలాభిషేకం వంటి శాంతిక్రియలు చేయడం మంచిది.

* హెచ్. ఆర్. రంగస్వామి - విజయవాడ.
1990 సెప్టెంబరు 16 వరకు శని మహాదశారావంతరం వుంది. ఈ సమయం దాటితే 1993 మార్చి 28నుండి వచ్చు బుధ మహాదశా బుధాంతరంలోనే అయిర్విషయం ఆలోచనీయం కాగలదు.

* హెచ్. కనకదుర్గ - విజయవాడ
వివాహం ఒక సమస్యగా వుంటుంది. అయినా ప్రయత్నిస్తే 1988 మే 22 నుండి సెప్టెంబరు వరకు ఉన్న సమయం కొంత అనుకూలం. శని. రవులకు వంద్ర. కేతు. రాహువులకు తగిన గ్రహశాంతి చేయడం మంచిది.

* వి. సి. కలికివాయ - రామాడుగుడ మహిళకు బుధాంతరంలో ఏదో ఒక ఉద్యోగంలో ఉంటాడు.

* మహా కాళీప్రసాద్ - నున్న
చంద్ర మహాదశ మీకు అనుకూలం కాదు. ఆర్థికంగా ఏ రీత్యా చూసినా మీరే నష్టపోతారు.

* కె.ఆర్. రావు - కాట్రేనిపాడు.
మీనరాశిరీత్యా 1988 అనుకూలముగా ఉంటుంది.

* టి.వి. రాజేశ్వరి - అనంతపురం
రవి- శని- బుధ- రాహుకేతువులకు తగిన గ్రహశాంతి చేస్తే 1987 సెప్టెంబరు 11 నుండి 1991 జనవరి 11 వరకు గల శుక్ర మహాదశా శుక్రాంతరంలో వివాహ సూచన.

* కె. వి. ఎస్. శేఖర్‌బాబు - సామర్లకోట.
1988 జనవరి 11 నుండి బుధ మహాదశా గురుశాంతరం ఆరంభం. ఆ తదుపరి నుండి శత్రుత్వం పోయింది. శాంతి కలుగుతుంది.

* వి. అన్నపూర్ణ విశాలాక్షి - రాజోలు.
శని. రాహు. కేతువులకు తగిన గ్రహశాంతి చేస్తే కోపం తగ్గించుకోవాలి. 1988 జూలై 24 నుండి 1990 డిశంబరు 18 వరకు గల రాహు మహాదశా గురుశాంతరంలో వివాహ సూచన.

వైద్యశాస్త్ర
తొయ్యేటి భానుమూర్తి

గమనిక : రకరకు తెలిసిన జాతక చక్రాలు వేరే కాగితంపైవేసి గ్రహాలు, గ్రహ దశాక్షేత్రం, నక్షత్రం, జననకాల వివరాలు వ్రాసి ఒక ప్రశ్నగల పత్రిక కూపను జతచేసి పంపాలి. సమాధానాలు వదునక్షరమంలో ప్రచురించబడుతాయి.

గంటల పంచాంగం

శ్రీప్రభవనామ సం. మాఘమాసం
బ. తదియ గురువారం

1988వ సం. జనవరి 7 : గురువారం బ. తదియ : వ. 2.20 ఆశ్రేష. సా. 5.14 వర్జ్యం : లేదు.

1988 వ సం. జనవరి 8 : శుక్రవారం బ. చవితి సా. 5-05 మఘ : రా. 8-23 వర్జ్యం : ఉ 6-48 మొదలు 8.36 వరకు. : తె. 5.23 మొదలు.

7-1-1988 గురువారం
శక సం. 1909 పుష్యం - 17

దినఫలం

మేషం: నూతన వ్యక్తుల సహాయం లభిస్తుంది. ఆదాయమున్నది, అనుకూల వార్తాశ్రవణం, రాజకీయాలందు ఏమాత్రం మేలుగాదు. ఊరుకుండే ఉత్తమం.

వృషభం: రాజకీయాలందు మేలు ఉన్నది. కృషి లోపం లేకపోతే అన్ని విధాలా మేలే. కళారంగాన అభివృద్ధి కరమైన దినం. గాయకులకు సదవకాశాలుంటాయి.

మిధునం: అధికారమందు వృద్ధి యున్నది. లిస్తు సేకరణకు ఆస్కారం. శుభకార్యాదరణకు అనుకూలం. వృత్తియందు వికాసం.

కర్కాటకం: నూతన మిత్రసమాగమం, వ్యాపారానుకూలం. అయినవారి సంబంధాన్ని గూర్చి చర్చలు. రాజకీయంగా మేలు జరగటం, ధనాదాయం చెప్పదగిన దినఫలం అంకాలు.

సింహం: మాటకు మన్నన లభ్యమవుతుంది. కొందరకు ప్రయాణాలు తప్పనిసరిగా ఇబ్బందిపెడుతాయి. నూతన వ్యక్తుల పరిచయానికి ఆస్కారం. సభాగౌరవం, పత్రికరీత్యా గౌరవం.

కన్య: దూరప్రాంతాలకు పోగల అవకాశాలున్నాయి. కళాసాహితీరంగాన అనుకూలమున్నది. వృత్తిరీత్యా పెంపు చెప్పదగిన దినం.

తులా: రాజకీయంగా మేలు చేకూరుట గ్రహించండి. పదిమందిలో ప్రతిష్ఠ లభ్యమవుతుంది. ఏదో కొనుగోలు చేయాలని ప్రారంభించి వదలుతారు.

వృశ్చికం: ప్రకారంగాన ప్రసిద్ధి ఏర్పడుతుంది. రాజకీయ వ్యవహారాలు ఈ దినం మీకు లాభదాయకాలు కావు. బంధుసంబంధంనిశ్చయింపబడుతుంది. అధికార వ్యక్తుల పరిచయం ఏర్పడుతుంది.

ధనుస్సు: కృషియందు రాణింపు చెప్పదగిన సమయం. వ్యాపారరీత్యా వస్తు సేకరణకు అవకాశం. విరోధి వర్గమున్నది. ఎంతజాగ్రత్తగా వుండే అంత మేలు.

మకరం: సుఖాంతులున్నాయి. ఆదాయమున్నది. ముఖ్య బంధువర్గ మంతనాలు ఫలదాయకం. కృషియందు రాణింపుగలదినం. మాటకు పదిమందిలో మన్నన.

కుంభం: చేసే వ్యాపారం మానుకోవాలని. మరేదో చేయాలని అనవసర ఆలోచనకు గురికాగలరు. వృత్తియందు రాణింపు నిశ్చయం. డబ్బు అందుతుంది.

మీనం: దినఫలం ఉత్తమం. మీ యత్నాలు లాభదాయకమవుతాయి. పదిమందిలో మీకు ప్రసిద్ధి ఏర్పడుతుంది. వి

ప్రజల సమీకరణకు మదన్‌మోహన్ ఉద్యమం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, జనవరి 6 :

సంక్షోభిత ప్రాంతీయ దృక్పథంతో అవినీతి పాలన సాగిస్తున్న పాలిస్టు తెలుగుదేశం ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజలను, కాంగ్రెస్ కార్యకర్తలను, సమీకరించేందుకు కాంగ్రెస్ సోషలిస్టు పోరం తరపున తాము త్వరలో రాష్ట్రవ్యాప్త పర్యటన ప్రారంభిస్తామని మాజీమంత్రి శ్రీ ఎ. మదన్‌మోహన్ తెలిపారు.

కాంగ్రెస్ కార్యకర్తలు, మేధావులతో కలసి సమాజంలోని అన్ని వర్గాలు వారిని తమ పర్యటన సందర్భంగా కలుసుకొని ప్రజలను చైతన్యవంతులను చేసే కార్యక్రమం చేపడతామని బుధవారంనాడు ఆయన విలేఖరులతో చెప్పారు.

హిట్లర్ నాజీపార్టీ పద్ధతిలో ఏర్పాటైన తెలుగుదేశంపార్టీ తన ఐదేండ్ల దుష్పరిపాలనలో రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికోసం కాంగ్రెస్ కల్పించిన ప్రాథమిక సౌకర్యాలను చిన్నాభిన్నం చేసిందని ఆయన అన్నారు.

ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి రంగాలలో అభివృద్ధి ఆగిపోయి, వ్యవసాయ ఉత్పత్తి, పారిశ్రామిక ఉత్పత్తి తగ్గిపోయిందని ఆయన విమర్శించారు.

పరుగున వచ్చిన ప్రకృతి వైపరీత్యం వల్ల గ్రామీణ ఆర్థికవ్యవస్థ కుంటుపడిందని ప్రత్యామ్నాయ ఉపాధి కోసం తగిన సహాయక చర్యలు తీసుకోక పోవడంవల్ల నన్నారాదు రైతులు, వ్యవసాయ కూలీలు ఇతర ప్రాంతాలకు వలస వెళ్ళారని వివరించారు.

ప్రజల నుంచి పన్నుల ద్వారా వసూలు చేసిన కోట్లాది రూపాయల్ని సక్రమైన ప్రాధాన్యతా రంగాలపైన ఖర్చు చేయకుండా ప్రజాధనం దుర్వినియోగం చేయటంలో శ్రీరామారావు ప్రభుత్వం ఖర్చు చేస్తున్నదని ఆయన చెప్పారు. 1983-84 తాను కాసన సభలో ప్రతిపక్ష నాయకుడుగా ఉన్నప్పుడు తెలుగుదేశం పార్టీ ప్రభుత్వానికి విధ్వంసాత్మక సహకారాన్ని అందిస్తామని చెప్పామని తెలిపారు. కాంగ్రెస్ లదే పంథాలో సహకరిస్తున్నప్పటికి తన అసమర్థతను కప్పిపుచ్చుకోడానికి కాంగ్రెస్‌ను విమర్శించడం తెలుగుదేశం నాయకత్వం మానలేదని ఆయన విమర్శించారు.

డి. ఇ. ఒ. లకు పాస్‌మార్కులైనా రాలేదు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, జనవరి 6 :

విద్యావిధానాన్ని వరైన తీరులో అమలు పర్చాల్సిన అధికారులే నిర్వహణా విధానంలో కనీసం పాస్ మార్కుల్ని కూడ సంపాదించుకోలేక పోయిన విషయం తెల్సింది.

విద్యావ్యవస్థలు అస్తవ్యస్తంగా వుందని చెప్పుకోటానికి ఇదో ఉదాహరణ. జిల్లా విద్యాశాఖాధికారులు పనితీరుపై పాఠశాలల విద్యా శాఖ డైరెక్టరు నిర్వహించిన ఒక సమీక్షాత్మక పరిశీలనలో ఆ అధికారులందరికి "డి" గ్రేడ్ మార్కులే వచ్చాయని తెలిసింది.

ప్రైమరీ, అప్పర్‌ప్రైమరీ, ఉన్నత పాఠశాలలు, అనియత విద్యాకేంద్రాలను డి.ఇ.ఒలు ప్రతినెలా క్రమం తప్పకుండా తనిఖీ చేయాల్సి వుంటుంది. అయితే ఈ "తనిఖీ" విధానానికి వారు పుల్‌స్టాప్ పెట్టేసినట్లు ఆ పరిశీలనలో తేలిందట! మండల స్థాయి విద్యాశాఖాధికారుల పనితీరునికూడ డి.ఇ.ఒలు పరిశీలించటం లేదని కూడా అందులో తేలిందట!

అప్పర్ ప్రైమరిపాఠశాలలు, ఉన్నత పాఠశాలలు సక్రమంగా పని చేసేలాగా చూడటంతో పాటు ఉపాధ్యాయులు తమ విధులకు క్రమం తప్పకుండా హాజరయ్యేలా చూడటం, పాఠశాలల డిప్యూటీ ఇన్‌స్పెక్టర్లు,డిప్యూటీ విద్యాశాఖాధికారులు పని తీరును కూడ డి.ఇ.ఒలు ప్రతి నెలా సమీక్షించాల్సి వుంటుంది.

అయితే డి.ఇ.ఒలు దీని గురించి ఏమీ పట్టించుకోకపోవటంతో క్రింది అధికారులు తమ పనులకు ఎగనామం పెడ్తున్నారని ఆ పరిశీలనలో తెలియ వచ్చిందట. ఆ కారణంగా గ్రామీణ ప్రాంతాల్లోని ప్రైమరీ, అప్పర్ ప్రైమరీ పాఠశాలలు, ఏకోపాధ్యాయ పాఠశాలలు చాలావరకు నెలల తరబడి మూతపడినాయి.

కొందరు ఉపాధ్యాయులు విధులను ఎగ్గొట్టినా పట్టించుకొనే నాధులే లేకుండా పోయారని తెలిసింది.

గ్రామీణ ప్రాంతాల్లో నిరక్షరాస్యతను రూపుమాపేందుకు ప్రారంభించిన అనియత విద్యా కేంద్రాలను పర్యవేక్షించే సూపర్వైజర్లను సమన్వయం చేసే బాధ్యత కూడ డి.ఇ.ఒలదే! అయితే వారు దీనిని కూడ పట్టించుకోకపోవటంతో నిరక్షరాస్యుల జీవితాలను ప్రకాశవంతం చేయాల్సిన అనియత విద్యా కేంద్రాల్లోని పార్టిసిపెంట్లు పోరడులకు చెల్లించే నామమాత్రపు పారితోషికాన్ని కూడ చెల్లించటంలేదని ఆ పత్రికలో తేలిందట!

జిల్లాలలోఏంపిక చేసిన పాఠశాలల్లో ప్రారంభించిన వృత్తి విద్యా కోర్సుల పోరడుల నిర్వహణ ఎలా కొనసాగుతుందో కూడా డి.ఇ.ఒలు పట్టించుకోవట్లేదు. దీనికి రోజు ఏటా ఒక సారి మండలవిద్యాశాఖాధికారులను, డిప్యూటీ విద్యాశాఖాధికారులను, జిల్లా ప్రణాళికా విద్యాశాఖాధికారులను కూడ తనిఖీ చేయటం వాడు విస్మరించారట.

డి. ఇ.ఒ. ల పనితీరును లెక్కగట్టేందుకు పాఠశాలల విద్యా డైరెక్టర్ ఓ వినూత్న పద్ధతిని అవలంబించి ఈ పరిశీలన జరిపారనీ, తాము చేయాల్సిన పనుల్లో 75 శాతం కన్నా ఎక్కువ పని పూర్తి చేసిన వారికి "ఎ" గ్రేడ్, 50 శాతం కన్నా ఎక్కువ పనిచేసిన వారికి "బి" గ్రేడ్, 50 శాతం కన్నా తక్కువ పని చేసిన వారికి "సి" గ్రేడ్ ఇవ్వాలని నిర్ణయించారట! అయితే అందరు డి.ఇ.ఒలు 25శాతం కన్నా మించి పనులు చేయకపోవటంతో దాదాపుగా "డి" గ్రేడ్ మార్కులు ఇచ్చారని తెల్సింది.

శ్రీలంకలోని భారత శాంతిపరిరక్షక దళానికి ఏ పెన్షన్ సౌకర్యాలుఉన్నాయో వాటినే అక్కడ వున్న భారత కేంద్ర పౌర ఉద్యోగులకు కూడా వర్తింపజేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది.

సముద్రంలో కొట్టుకు పోతున్న జాలర్ల రక్షణ

మెల్బోర్న్ (అమెరికా నౌక), జనవరి 6:

పడవ పగిలి సముద్రం పాలయిన ఇద్దరు భారతీయ జాలర్లను అమెరికా సరాదరణానికివెళ్ళిన ఒక హెలికాప్టర్ సిబ్బంది రక్షించారు.

దానిలోని నలుగురు జాలర్లు చేపలు పట్టడానికి ఉపయోగించే ఒక పాత్రలో (నీళ్ళలో తేలే)కూర్చుని మూడురోజులుగా ప్రాణాలు అరచేతపట్టుకొని గడిపారు.

కవైత్ చమురు ట్యాంకర్లకు రక్షణకు వెళ్ళే అమెరికా నౌకలుగల్ఫ్ గుండా వెడుతుండగా, ఈ నౌకలకు సరుకు సరఫరా చేసే హెలికాప్టరును చూచిఆజాలర్లు తెల్లగుడ్డ వీలికలను వూసి సైలెట్ రక్షణ అర్థించారు.

బొంబాయిలో జయలలితవర్గం 'అజ్ఞాతవాసం'

బొంబాయి, జనవరి 6 :

ఎ.ఐ.ఎ.డి.ఎం.కె. పార్టీలో తమిళనాడు జయలలిత వర్గానికి చెందిన 36 మంది శాసనసభ్యులు బొంబాయిలోఒకహోటల్‌లో 'అజ్ఞాతవాసం' చేస్తున్నారు.

వారు బెంగుళూరు నుండి యిక్కడకు వచ్చారు. పందర్శకులు ఎవరినీ తమ వద్దకు పంపవద్దని వారు ఆదేశించినట్లు హోటల్ యాజమాన్యం తెలిపింది.

ప్రైవేటు విద్యాసంస్థల సమావేశం

హైదరాబాద్, జనవరి 6

గత 2 శతాబ్దాలుగా ఎంతోసేవ చేస్తున్న విద్యాసంస్థలపట్ల అటు ప్రభుత్వానికి, ఇటు ప్రజలకు గూడా చిన్నచూపే వున్న యీ సమయంలో గౌరవ విద్యామంత్రిగారు, విద్యాశాఖ కార్యదర్శి శ్రీ పార్థసారథి విద్యాశాఖ డైరెక్టర్ జమారి సుజాతారావు వాస్తవ దృక్పథంతో ప్రైవేటు విద్యా సంస్థల వారి సమస్యలను గూడా పరిష్కరించడానికి ప్రయత్నించటం పట్ల ఆంధ్రప్రదేశ్ ప్రైవేటు విద్యా సంస్థల సంఘం హర్షం వెలిబుచ్చింది.

ప్రస్తుతం జరగనున్న ప్రభుత్వ 5వ వార్షికోత్సవాలలో ఒక రోజును యీ సంస్థల సమావేశానికి కేటాయించడానికి ముఖ్యమంత్రిని కూడా అంగీకరింప చేసినందుకు సంఘం కృతజ్ఞతలు తెలిపింది.

ఈ సమావేశానికి రాష్ట్రం నలుమూలల నుండి ప్రతినిధులు రావాలని సంఘం విజ్ఞప్తి చేసింది.

ఉప ఎన్నికల్లో అధికార దుర్వినియోగం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, జనవరి 6 :

చిత్తూరు జిల్లా శ్రీకాళహస్తి, హియల్వాడు లోకసభ నియోజక వర్గాలకు జరుగనున్న ఉప ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నదని రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ డి.ఎన్.చంద్రప్రకాశ్ ఆరోపించారు.

మంగళవారంనాడు విడుదల చేసిన ఒక పత్రికా ప్రకటనలో శ్రీ చంద్రప్రకాశ్ పైఆరోపణ చేస్తూ నామినేషన్ల ఘట్టం ముగిసిన రోజే శ్రీ ఎస్.టి.ఆర్ జిల్లా కలెక్టర్‌ను, పోలీసు సూపరింటెండెంట్‌ను బదిలీచేశారని పేర్కొన్నారు.

ఇలాటి అధికార దుర్వినియోగాలకు రాష్ట్రప్రభుత్వం పాల్పడితే కామ సహించబోమని ఆయన అన్నాడు.

నగలదొంగ అరెస్ట్

బద్వేలు, జనవరి 6 :

గత నెల మధ్యలో వారి పట్టి పంచాయతీ శివానగరు నివాసి దర్శికొట్ట పెంచలయ్య ఇంటిలో బద్వేలు హరిజనవాడకు చెందిన చెన్నయ్య అనే వ్యక్తి నాలుగు పేల రూపాయలు విలువ చేయు బంగారు నగలను దొంగతనం చేయగా గోనవరం పోలీసులు నేరస్థుని పట్టుకొని అరెస్టు చేసి అతని నుండి బంగారు నగలను స్వాధీనం చేసుకున్నారు. బద్వాయిని రిమాండుకు పంపారు.

రామజన్మభూమి "గుడికాదు- మసీదుకాదు అది బౌద్ధ ఆరామం"

విదాన్వస్పదమా మారిన రామజన్మభూమి-బాబ్రీమసీదు వివాదంలో మరో కొత్తకోణం శ్రీ సుధీర్ శాస్త్రవారి "అయోధ్యా-మసీదూకాదు-గుడీకాదు" అంటున్నాడు.

ఆయన అంబేద్కర్ విశ్వవిద్యాలయంలోని మధ్య, ఆధునిక యుగ చరిత్ర విభాగంలో రిసర్చ్ స్కాలర్‌గా వున్నాడు. అంబేద్కరుడుండి వెలువడే ఒక పత్రికలో ఆయన తన పరిశోధనాంశాలను వివరించాడు.

అక్కడి అధిష్ఠాన చారిత్రక సాక్ష్యాలను అనుసరించి వివాదానికి గురైన స్థలంలో అయోధ్యాన్ కూడా బుద్ధ మొఖలీ చక్రవర్తి దానధర్మం నిర్మించాడనటానికి ఆధారాలు లేవని ఆయన అన్నాడు. అలాగే అదే స్థలంలో అంతకుముందు ఆలయం వుందా లేదా అనేదికూడా నిర్ధారణ కాలేదని ఆయన అన్నారు. అయితే పురాతనకాలంలో అక్కడ ఏ ఆలయమూలేదని, ఆ స్థలంలో "బౌద్ధ ఆరామం" వుండేదని శ్రీ శ్రీవాస్తవ వాదిస్తున్నాడు.

భారతదేశంలో శ్రీ రాముడు గత 400ఏళ్ళనాటే దేవునిగా ప్రాచుర్యం పొందాడనే వాదాన్ని యీ ప్రతిపాదనలు ఖండిస్తున్నాయి. ఆ హిందీపత్రిక సంపాదకుడు శ్రీ అలోక్‌మిత్ర 'రచిస్తున్న చారిత్రక వ్యాసాలనుబట్టి 10వ శతాబ్దం ఆరంభంలో కూడా శ్రీరాముని పూజించటం వుంది" అని అన్నారు.

గత 400ఏళ్లనాటే శ్రీ రామపూజ చేశారు.

ఏదేనా వివాదం వస్తే దాన్ని ఎదుర్కొనేందుకు ఒక అమాయక పైప్ ఇన్‌స్ట్రూట్ ప్రిన్సిపాల్ పై కేసు మోపి అరెస్టు చేయించినట్లు అక్కడి వాడి ఆరోపించాడు.

జెన్నికల్ రోడ్డు వారి పైప్ పరీక్షా స్థానిక మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో శనివారం నుండి ప్రారంభమైనాయి. శనివారం సాయంత్రం 4 గంటలకు రెండవ బ్యాచ్ పరీక్షానంతరం కళాశాల ఆవరణలో ఒక విద్యార్థిని జనాబు వత్రం కార్తీపేట పైప్ ఇన్‌స్టిట్యూట్ ప్రిన్సిపాల్ శ్రీ ఆంజనేయులుకి దారికి వట్లు తెల్పింది.

ఈ సేవద్యంలో పరీక్ష హాల్లో వాచర్‌గానున్నకళాశాలమేనేజర్ "జనాబు పత్రం"ఒకటిగల్లంతైనవిషయం పనిగట్టి ఆవరణలో వెదకుచుండగా జనాబు పత్రం పైప్‌ఇన్‌స్ట్రూట్ ప్రిన్సిపాల్ చేతిలో కనబడిందని అదిమాని వాచర్ ఆగ్రహించగా అదికాదుం నిర్లక్ష్యపైఖరిని ప్రిన్సిపాల్ తీవ్రంగా విమర్శించినట్లు తెల్పింది.

దీనితో వాదోపవాదాలు చెలరేగి ఇద్దరు ముష్టియుద్ధానికి దిగినట్లుకూడా తెల్పింది. ఈ సందర్భంలో కళాశాల ప్రిన్సిపాల్ హనుమాన్‌దాబు పోలీసులకు ఫిర్యాదుచేయటంతో పట్టాభిపురం ఎస్.ఐ మల్లిఛార్జునరెడ్డి అరెస్టుచేసి అదివారం నాడు రిమాండ్‌కి పంపాడు. (ని)

కనకదుర్గమ్మ వారధి 20న ప్రారంభం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, జనవరి 6 :

విజయవాడవద్ద కృష్ణానదిపై నిర్మించిన కనకదుర్గమ్మ వారధికి రాష్ట్రపతి శ్రీ ఆర్.వెంకట్రామన్ ఈనెల 20న ప్రారంభోత్సవం చేస్తారు.

రోడ్లు, భవనాల శాఖ మంత్రి శ్రీకె.జానారెడ్డి బుధవారంసచివాలయంలో పత్రికల వారితో మాట్లాడుతూ ఈ సందర్భంగా జరిగే సభకు ముఖ్యమంత్రి శ్రీ రామారావు అధ్యక్షత వహిస్తారని చెప్పారు.

రు.27 కోట్లతో నిర్మించిన ఈ వంతెన వల్ల ప్రకాశం బ్యారేజీపై వాహనాల రాకపోకల రద్దీ తగ్గగలదని ఆయన చెప్పారు.

కృష్ణా నదిపై వాడపల్లి వద్ద నిర్మిస్తున్న వంతెన రెండేళ్లలో పూర్తి కాగలదని ఆయనచెప్పారు. ఈవంతెన నిర్మాణానికి రాని పిమెంటు వాడుడు. 1న్నర కోట్లు, రాష్ట్రరోడ్‌రవాణా సంస్థ రు. 2కోట్లు ప్రభుత్వానికిరుణం ఇస్తోంది. రు. 4న్నర కోట్లు వ్యయం కాగల ఈ వంతెనను అయ్యే మిగతా నిధులను ప్రభుత్వం భరిస్తోంది.

నర్సాపురం వద్ద వశిష్టనదిపైనిర్మించే బ్రిడ్జికి అయ్యే ఖర్చులో సగ మొత్తం భరించడానికి నూనె, వనస్పతి వంటల సంస్థ (ఓ.ఎన్.జి.సి) అంగీకరించినట్లు శ్రీ జానారెడ్డి తెలిపారు. ఈ వంతెనకు రు. 12 కోట్లు వ్యయంకాగలదని అంచనావేశారు. మిగతా సగ మొత్తం రాష్ట్ర ప్రభుత్వం భరించడానికి నిర్ణయించినట్లు ఆయన చెప్పారు.

హైదరాబాద్‌లో పనకొనగర్, కాప్రా కాల వద్ద నిర్మాణంలోగల ఓవర్ బ్రిడ్జిలు ఏడాదిన్నర కాలంలో పూర్తి అవుతాయని ఆయన తెలిపాడు.

పుణె, జనవరి 6 :

మార్చి మూడవవారంలో సోవియట్ అంతరిక్ష కేంద్రం నుండి ప్రయోగించబడానికి రూపొందించిన మన వ్యోమనౌక ప్రయోగానికి సర్వసన్నద్ధంగా తయారయింది.

పెండ్లి ముందు తర్వాత
డా. మల్లిక్, ఎం.ఎస్.
మోడరన్ క్లినిక్

రాజీనామా సంగతి ఆయనే తేల్చుకోవాలి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, జనవరి 6 :

ఏడు ఆరోపణలలో ప్రాథమిక సాక్ష్యాధారాలున్నాయని హైకోర్టు తీర్పు ఇచ్చిన దృష్ట్యా పదవికి రాజీనామా చేయాలా వద్దా అనే విషయం ముఖ్యమంత్రి శ్రీరామారావు స్వయంగా నిర్ణయించుకోవాలని రాష్ట్ర వి.జె.సి అధ్యక్షుడు శ్రీ బంగారు లక్ష్మణ్ చెప్పాడు.

అయితే శ్రీ రామారావుపై గల ఏటి వస్తువై అంతిమ తీర్పు వచ్చిన తర్వాత తమ పార్టీ అనుసరించవలసిన విధానం నిర్ణయిస్తామని ఆయన తెలిపాడు. శ్రీ ఎన్. టి. ఆర్. రాజీనామా చేయాలని ప్రత్యేకంగా డిమాండ్ చేయడంవల్ల ఆయనపై గల ఆరోపణం తీవ్రతను తగ్గించినట్లవుతుందని భావిస్తున్నామని ఆయన చెప్పాడు.

నైతిక విలువల పరిరక్షణకు రాజీనామా చేయాలని ప్రత్యేకంగా కోరవలసిన పనిలేదని, అదిముఖ్యమంత్రి స్వయంగా నిర్ణయించుకోవలసిన అంశమని. ఏటి వస్తువు అనుమతించే విషయంలో కోర్టు చెప్పిన సంగతి ఆయన ఉదహరించాడు.

రాష్ట్రం తీవ్ర ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న తరుణంలో పెద్దఎత్తున ఖర్చుచేసి ప్రభుత్వం ఈనెల 9వతేదీన తన ఐదేండ్ల పాలనా విజయోత్సవం నిర్వహించరం తగదని ఆయన అభ్యంతరం ప్రకటించాడు. తెలుగుదేశం ప్రభుత్వం తన విజయాల గురించి ప్రజలకు చెప్పాలనుకుంటే నిరాడంబర కార్యక్రమం ద్వారా చెప్పవచ్చునని ఆయన అన్నాడు.

రాజీవ్ అధ్యక్షతన జాతీయ ఉన్నత విద్యామండలి

న్యూఢిల్లీ, జనవరి 6 :

1988-89 ఆర్థిక సంవత్సరం నుండి పని ప్రారంభించే జాతీయ ఉన్నత విద్యామండలికి ప్రధాని శ్రీ రాజీవ్ అధ్యక్షత వహిస్తారు.

ఈ మండలి ఉన్నత విద్యారంగం అభివృద్ధికి కృషి చేస్తుంది. వివిధ విద్యా వ్యవస్థలకు వనరులు చేటాయింపులో ప్రభుత్వానికి సలహా యిస్తుంది. వివిధ సంస్థల మధ్య, సాంకేతిక సంస్థల, పరిశోధనల మధ్య ఉన్నత విద్యా, పరిశోధన రంగాలలో సమన్వయకార్యక్రమాలను యీ మండలి పెంపొందిస్తుంది.

దేశానికి ఏర్పడిన, ఏర్పడనున్న అవసరాల దృష్ట్యా ఉన్నత విద్యా స్థాయిని పెంపొందించటానికి వివిధ సాంకేతిక సంస్థల నడుమ సాధారణ సాకర్యాలు, పరిశోధిత సమాచారాలను పెంచుకోవటానికి యీ మండలి అవకాశం కల్పిస్తుంది.

ఈ మండలిలో 20మంది సభ్యులు వుంటారు. ప్రత్యేక సెక్రటేరియట్ కూడా వుంటుంది. దానికి కేంద్ర మానవశక్తి వనరుల అభివృద్ధి శాఖ మంత్రి అధ్యక్షతన 10 మంది సభ్యుల కార్యనిర్వాహక వర్గం వుంటుంది.

సభ్యులలో మానవశక్తి వనరుల అభివృద్ధిశాఖ, వ్యవసాయం, ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం శాఖల మంత్రులు, విద్యా, సాంస్కృతిక, శాస్త్రీయ, సాంకేతిక శాఖల సహాయ మంత్రులు, ప్రణాళికా సంఘ ఉపాధ్యక్షుడు, విద్యా, వ్యవసాయ, ఆరోగ్య, శాస్త్రీయ, సాంకేతిక కార్యదర్శులు యు.జి.సి అధిపతి సాంకేతిక విద్యామండలి వ్యవసాయ పరిశోధన మండలి అధ్యక్షులు, ఇందిరాగాంధీ జాతీయ సార్వత్రిక విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు ఈ మండలిలో సభ్యులుగా వుంటారు.

గుత్తి, జనవరి 6 :

గుత్తి మండలం బేతాపల్లి గ్రామంలోని లండన్ మిషన్ ప్రాథమిక పాఠశాలకు చెందిన 110 మంది పేద విద్యార్థులకు గుత్తి మండల విద్యా విస్తరణాధికారి శ్రీ షేక్ దరియా హుసేన్ ఉచితంగా ఒక్కొక్కరికి రెండు జతల దుస్తులు పాఠ్య పుస్తకాలు పంపిణీ చేశారు.

రుణాల వసూలు గడువు పెంచాలని విజ్ఞప్తి

చందూరు, జనవరి 6 :

గత పది సంవత్సరాలుగా నెలకొన్న కరవు దృష్ట్యా, ఈ ప్రాంతంలోని రైతులకు బాంకులు ఇచ్చిన రుణాల వసూలు గడువును పొడిగించాలని పట్రిగూడా మండలంలోని బన్నగూడ రైతు సేవా సహకార పరపతి సంఘం సభ్యులు విజ్ఞప్తిచేశారు.

సంఘం సర్వసభ్యసమావేశానికి శ్రీ కాశులవరం శేషారెడ్డి అధ్యక్షత వహించారు. సంఘం మేనేజింగ్ డైరెక్టరు శ్రీ జి. నరహరి వార్షిక నివేదిక చదివారు. మధ్యవర్తుల బెడద నివారించడానికి సంఘం స్వంత గోదాము తెరవాలని రైతులు కోరారు.

ఫ్లూటో రహస్యాలు

హంబర్గ్, జనవరి 6 : అనంత విశ్వంలోని రహస్యాలను ఒక్కటొక్కటే చేదించుకుంటూ మానవుడు విజ్ఞాన ప్రపంచంలోకి దూసుకుపోతున్నాడు. అంతరమవుతున్న అందాల జాబిల్లిని స్వయంగా వంకరించి వచ్చాడు. ఇతర గ్రహాలకు రోదసీ నౌకలను పంపుతున్నాడు.

ఇప్పుడు ఫ్లూటోగ్రహం రహస్యాల పొరలను తొలగిస్తూ కొత్త సంగతులు తెలుసుకుంటున్నాడు.

సూర్యకుటుంబంలోని అతిచిన్న గ్రహం"ఫ్లూటో"సూర్యుడికిఅత్యంత దూరంలో పరిభ్రమిస్తున్నది. సూర్యునికి, ఫ్లూటోకు వున్న సగటు దూరం 589 కోట్ల కిలో మీటర్లు, ఫ్లూటో ఒక్కసారి సూర్యునిచుట్టూ తిరిగిరావడానికి పట్టే కాలం 248 సంవత్సరాలు.

మనకు ఈగ్రహం అతిదూరంగా వుండటం వల్ల ఫ్లూటో రహస్యాలు తెలుసుకోవడం చాల కష్టంగావుంది. ఖగోళ శాస్త్రవేత్తలు చాల కాలంగా ఫ్లూటో రహస్యాలను చేదించడానికి ప్రయత్నిస్తూనే వున్నారు.

దాన్ (న్యూమెక్సికో)లోని ఖగోళ శాస్త్రవేత్తలుఇటీవల ఫ్లూటోగ్రహానికి సంబంధించి కొత్త విషయాన్ని అవిష్కరించారు.

ఫ్లూటోగ్రహం గతంలో ఊహించినదానికంటె శీతలమైందని వారు తమగుర్తించారు.

ఫ్లూటో నుండి వెలువడే రేడియో తరంగాలుచాలబలహీనంగావున్నాయి. అందుచేత రేడియో టెలిస్కోపులు ఈ తరంగాలను స్వీకరించడం ఇటీవలవరకు సాధ్యం కాలేదు.

వోలో మీటర్ అనేసాధనంవల్ల ఖగోళశాస్త్రజ్ఞులకు ఈ సమస్యపరిష్కారమైంది. ఈ సాధనం ద్వారా బలహీనమైన రేడియో తరంగాలను కూడా స్వీకరించడానికి వీలయింది.

ఫ్లూట్ నుండి వెలువడే రేడియో తరంగాలు ఊహించిన దాని కంటె బలహీనంగా వున్నాయని శాస్త్రవేత్తలు గుర్తించారు.

రేడియో తరంగాలు బలహీనంగా వుండటానికి ఫ్లూటో గ్రహవ్యాసం దాదాపు తక్కువగా వుండటం, లేదా అక్కడి ఉష్ణోగ్రత ఊహించిన దానికంటె తక్కువకావడం కారణాలై వుండవచ్చునని ఖగోళ శాస్త్రవేత్తల అభిప్రాయం వెల్లడించారు. గుడుడు, కని ఉన్న గ్రహాలకు సంబంధించిన వివరాలను తులనాత్మకంగా అధ్యయనం చేసిన తదనంతరమే ఫ్లూటోలోనీతలర్థతకు కారణం గానే రేడియోతరంగాలు బలహీనంగా అందుతున్నాయనే నిర్ధారణకు వచ్చారు.

రేడియో తరంగాల బలం అగ్రహం వ్యాసం, ఉష్ణోగ్రతల మీద ఆధారపడి వుంటుంది.

ప్లూటో 2200 కిలోమీటర్ల వ్యాసం కలిగివుంది.

ప్లూటోలో అత్యధిక ఉష్ణోగ్రత మైనస్ 234 డిగ్రీలు (సెల్సియస్) వుంది. 228 డిగ్రీలు వుంటుందని ఇదివరలో ఊహించడం జరిగింది.

ప్లూటో గ్రహానికి సంబంధించిన మరో రహస్యాన్ని శాస్త్రవేత్తలు కనుగొన్నారు. ఇచ్చేటి తక్కువ పుచ్చుకునేది ఎక్కువఅన్నది ప్లూటోగ్రహానికి అక్షరాలా సరిపోతుంది. శక్తిని ఎక్కువ స్వీకరిస్తుంది. తక్కువ విడుదల చేస్తుంది. గ్రహం బిన శక్తిలో 60 శాతం మాత్రమే విడుదల చేస్తుంది. మిగతా 40శాతం ఏమవుతుందన్నది ప్రశ్నార్థకంగా వుంది.

ప్లూటో ఉపరితలంలో ఏదోమార్పు జరుగుతూ వుండవచ్చునని ప్రొఫెసర్ వెన్‌కర్ ఊహిస్తున్నాడు.

అమెరికా ప్రయోగించిన వాయేజర్ వ్యోమనౌక 1989లో నెప్ట్యూన్ గ్రహాన్ని దాటి వెడుతుంది.

సూర్య కుటుంబంలో వ్యోమనౌక దృష్టికి రాకుండా మిగిలిపోయేగ్రహం ప్లూటో మాత్రమే. అగ్రరాజ్యాలేవీ తమ రోదసీ పరిశోధనలో ప్లూటోను వదిలిపెట్టకుండా ప్లూటోకు సంబంధించిన అనేక రహస్యాలు రహస్యాలుగానే మిగిలిపోవచ్చు.

త్వరలో తేలనున్న దూబే భవిష్యత్

పాట్నా, జనవరి 6 :

బీహార్ నాయకత్వం మార్పు, పై నిర్ణయం ఒక నెల తర్వాత కాంగ్రెస్ (ఐ) అధిష్ఠానవర్గం తీసికోవచ్చునని తెలిసింది. జనవరి ఒకటో తేదీ నుంచి పార్టీ అట్టడుగు స్థాయి నుంచి ప్రారంభించి బీహార్‌లో ఎ.ఐ.సి.సి (ఐ) ప్రారంభించనున్న నెలరోజుల ప్రజా సంబంధాల కార్యక్రమంలోనే బీహార్ ముఖ్యమంత్రి శ్రీ బిందేశ్వరీ దూబే భవిష్యత్తు కూడా నిర్ణయమవుతుందని భావిస్తున్నారు. బీహార్ కాంగ్రెస్-ఐ లెజిస్లేచర్ పార్టీనాయకత్వం సి. పి. సి. సి-ఐ నాయకత్వం మారే అవకాశాలు లేకపోలేదని ఏ ఐ సి సి-ఐ ప్రధాన కార్యదర్శి శ్రీ నరేష్ చంద్ర చతుర్వేది అన్నారు. అయితే ఒక నెల తర్వాతగానే ఇతమిత్థంగా ఏదీ చెప్పలేదని ఆయన తెలియజేశారు. బీహార్‌లో భూసంస్కరణలు అమలు జరగడం లేదనీ, మిగులు భూముల పంపిణీ సక్రమంగాలేదనీ కేంద్ర నాయకులు పి-పి-సి-ఐ సమావేశంలోనూ, ఆ తర్వాత కాంగ్రెస్-ఐ సర్వసభ్య సమావేశంలోను శ్రీ దూబేను విమర్శించారు.

భూసంస్కరణల అమలుకు బీహార్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేయడం లేదనీ, కనీస వేతనాల చట్టం అమలు గందరగోళంగా తయారయిందనీ కిసాన్ సభలో కేంద్రమంత్రి శ్రీ యోగేంద్ర మక్వానా విమర్శించారు. ఏఐసిసి-ఐ కోశాధికారి శ్రీసీతారామ్ కేసరి కూడా ఈ వాదనను బలపరుస్తూ బీహార్‌లో భూసంస్కరణల అమలు మందకొడిగా సాగడానికి బాధ్యుడైన వారిని పదవి నుండి తొలగిస్తామని హెచ్చరించాడు. అయితే కేంద్ర నాయకులు చేసిన విమర్శను బీహార్ ప్రభుత్వంపై ప్రత్యక్ష అభిశంసనగా పరిగణిస్తూ ముఖ్యమంత్రి శ్రీదూబే పి.సి.సి. సమావేశంలోకేంద్రనాయకుల వాదననుసవాలు చేశారు. భూసంస్కరణలు అమలు కావడంలేదంటూ తమ ప్రభుత్వాన్ని నిందిస్తున్న వారంతా ప్రజలమనసుల్లో తికమక సృష్టిస్తున్నారని ఆయన ప్రతి విమర్శ చేశారు. బీహార్ ప్రభుత్వాన్ని దుయ్యబట్టడానికి శ్రీ మక్వానా పార్టీ వేదికను ఎంపిక చేయడంపట్ల ఆయన విచారం ప్రకటించారు.రిక్షాడ్డ స్థాయిలో మిగులు భూములు పంపిణీ చేసిన ఏకైక రాష్ట్రం బీహార్ అని ఆయన బల్లగుద్ది చెప్పారు.

ముఖ్యమంత్రి శ్రీదూబేకు, కేంద్ర నాయకులకు మధ్య వివాదాన్ని గురించి వ్యాఖ్యానిస్తూ శ్రీ మక్వానా ప్రకటనలోని వాస్తవాల గురించి తాను విభేదించడం లేదనీ, కాకుంటే రాష్ట్ర యంత్రాంగం పనిని విమర్శించిన తీరు తనకు నచ్చలేదని శ్రీ చతుర్వేది అన్నారు. బీహార్‌లో ఎం,ఎల్.ఏలు, ఎం.పి.లు, జిల్లా కాంగ్రెస్ నాయకులవంటి వారితో విడివిడిగా సమావేశాలకు మూడు రోజుల పర్యటన ఏర్పాటు చేసుకుని పాట్నా వచ్చిన శ్రీ చతుర్వేది పార్టీ నుంచి ఆశించిన ప్రోత్సాహం లభించక పర్యటన తగ్గించుకోవలసి వచ్చింది.

తప్పు అధికారిది దండన ప్రిన్సిపాల్‌కి

గుంటూరు, జనవరి 6 : అధికారుల నిర్లక్ష్యంవలిగంగా ఓ ప్రభ్నవత్రం కళాశాల ఆవరణలో పడిపోయిన ఉదంతం తెలియవచ్చింది. వారి తప్పిదాన్ని సరిదిద్దుకొనేందుకు ఒక అమాయక పైప్ ఇన్‌స్ట్రూట్ ప్రిన్సిపాల్ పై కేసు మోపి అరెస్టు చేయించినట్లు అక్కడి వాడి ఆరోపించాడు.

జెన్నికల్ రోడ్డు వారి పైప్ పరీక్షా స్థానిక మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో శనివారం నుండి ప్రారంభమైనాయి. శనివారం సాయంత్రం 4 గంటలకు రెండవ బ్యాచ్

రాజీవ్ రాజీనామాకై డిమాండ్

కర్నూలు, జనవరి 6 :

ప్రధాని శ్రీరాజీవ్‌గాంధీ తనపై, తన ప్రభుత్వంపై బోఫార్స్, ఫైర్ ఫాక్స్ వివాదాలల్లో వచ్చిన ఆరోపణలు నిజంకావని నిరూపించుకోవడానికి వెంటనే ప్రభుత్వాన్ని రద్దుచేసి, ఎన్నికలు నిర్వహించాలని కర్నూలు జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు శ్రీ సంపంగిస్వామన్న డిమాండ్ చేశారు. దీనికోసం ఈనెల 20న జిల్లాలో "జైల్‌భరో" కార్యక్రమాన్ని కూడా నిర్వహించనున్నట్లు ఆయన ప్రకటించాడు.

పార్టీ నాయకులు శ్రీ అటల్ బిహారీ వాజ్‌పేయి 61వ జన్మదినోత్సవ సందర్భంగా జిల్లా నలుమూలలనుండి రూ. 2 లక్షం నిధిని జమచేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇప్పటికి జిల్లాలో 18 మండలాల్లో, నాలుగు మున్సిపాలిటీలో పార్టీ కమిటీలను ఏర్పరచడం జరిగిందని, మిగిలినవాటిలో గూడా త్వరలోనే ఏర్పాటు చేస్తామని శ్రీ స్వామన్న ప్రకటించాడు.

తెలుగుదేశం ప్రభుత్వం తన ప్రజా వ్యతిరేక విధానాలను విడనాడాలని మాజీ అధ్యక్షుడు శ్రీ కోన్న విజ్ఞప్తి చేశాడు.

సోమవారంనాడు జరిగిన పార్టీ ఎన్నికలలో తాడిపత్రివాడు ఏకగ్రీవంగా ఎన్నికయ్యాడు. అధ్యక్షుడు: శ్రీ స్వామన్న, ఉపాధ్యక్షులు: శ్రీయుతులు వి. లక్ష్మీనారాయణ, అనంతరెడ్డి బి.ఎస్. గౌడ్, శ్రీమతి రామలక్ష్మి ప్రధాన కార్యదర్శి : జి. నాగప్ప. కార్యదర్శులు: ఇ. గోవిందరాజులుగౌడ్ బాలరంగస్వామి, శ్రీనివాసనాయక్, వి. ఎల్, ఎన్. శర్మ, కోశాధికారి: ప్రహ్లాదారి. (రం)

అసభ్య చిత్రాలను తొలగించండి

కర్నూలు, జనవరి 6:

బహిరంగ స్థలాల్లో చలన చిత్రాలకు సంబంధించిన అసభ్యకరపోస్టర్లను అంటిస్తున్నందుకు ప్రదర్శకులపై చర్యలు తీసుకోవాలని కర్నూలు జిల్లా వ్యాపార సంఘం కార్యదర్శి శ్రీ వి. నాగాంజనేయులు సంబంధిత అధికారులకు విజ్ఞప్తిచేశారు.

ఈ విధమైన అసభ్యకర చిత్రాలు, సాహిత్యం యువకుల తప్పుదోవపట్టిస్తాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

ఇటీవల పట్టణంలో విడుదలైన ఒక శృంగార చిత్రం థియేటర్లలో బహిరంగ ప్రదేశాల్లో కొట్టవచ్చినట్లు కనిపించేటట్లు ఏర్పాటుచేశారని, దీనివల్ల మహిళలు సిగ్గు,అసహ్యానికి లోనౌతున్నారని. వీటిని వెంటనే తొలగించాలని. పట్టాలను ఉల్లంఘిస్తున్న ప్రదర్శకులను కఠినంగాడిండాలని విజ్ఞప్తిచేశారు.

వైద్యవిధాన పరిషత్తు రద్దుకి విజ్ఞప్తి

హైదరాబాద్, జనవరి 6 :

రాష్ట్ర వైద్యఆరోగ్య సర్వీసుల డైరెక్టరేట్ నిబంధి 30వ తేదీన సమావేశమై ఆంధ్రప్రదేశ్ వైద్య విధాన పరిషద్‌ను అనుబంధంగా ఉంచుటం లేదని తీర్మానించాడు. ఆరోగ్య శాస్త్రాలు విశ్వవిద్యాలయాన్ని చేసినట్లే దీన్ని కూడా రద్దు చేయాలని వారు కోరినట్లు ప్రధాన కార్యదర్శి శ్రీ కె. ప్రభునారాయణ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ప్రధాని కావడం పవార్ ఆశయం

బొంబాయి, జనవరి 6 :

మహారాష్ట్రం ప్రధాన కాగలనన్న ఆకాంక్షే శ్రీ శరద్‌పవార్ కాంగ్రెస్-ఐలో చేరాలని కాంగ్రెస్-ఎస్ ఎం. శ్రీకె.వి. ఉన్నికృష్ణన్ వ్యాఖ్యానించాడు. 3నెలల్లో ముఖ్యమంత్రి కావచ్చనీ, ఆతర్వాత నెమ్మదిగా ఏడాదిలోగా దేశ ప్రధాని కావాలనీ కలలుగంటూ కాంగ్రెస్- ఎస్ నుంచి శ్రీ పవార్ వైదొలగి అధికార పక్షంలో చేరారని శ్రీ ఉన్నికృష్ణన్ కాంగ్రెస్-ఎస్ మహారాష్ట్ర సదస్సులో పేర్కొన్నాడు.

ఉన్నికృష్ణన్ ఆరోపణ

బొంగారంగాడ్‌లో ఏడాది క్రితంకాంగ్రెస్-ఎస్ సదస్సు జరిగినప్పుడు ప్రధాని సమక్షంలో కాంగ్రెస్-ఎస్, కాంగ్రెస్-ఐలో విలీనం కావాలని శ్రీ పవార్ ప్రకటించాడు. ఆ తర్వాత ఇప్పటివరకూ మళ్ళీ కాంగ్రెస్-ఎస్ సదస్సు జరగలేదు.

శ్రీ పవార్ ఉద్దేశాలు తెలిసిన వర్గీయు దేవరాజ్ అర్స్ ఆయన్ను పార్టీలో చేర్చుకోవడానికి ఇష్టపడక పార్టీ అనే వస్త్రాన్ని చీల్చివేసినట్లు శ్రీ ఉన్నికృష్ణన్ తెలియజేశాడు. ఉయితే అందుకు ఇప్పుడు తాను విచారిస్తున్నట్లు ఆయన చెప్పాడు. శ్రీ పవార్ 'బర్చీ' (అధికార) రాజకీయాలను ఎదుర్కోవాలని పార్టీ కార్యకర్తలకు ఆయన ఉద్బోధించాడు.

మునిసిపల్ హైస్కూలు నూరేండ్ల పండుగ

కర్నూలు, జనవరి 6 :

కర్నూలు మునిసిపల్ హైస్కూలు పూర్వ విద్యార్థి సంఘం-హైస్కూలు శతజయంతి ఉత్సవాన్ని 1988 లో నిర్వహించాలని నిర్ణయించింది. మొన్నిక్కడ ఈవిద్యార్థి సంఘం ఏర్పడింది. ఈ ఉత్సవాల సందర్భంలోనే విశ్వ విఖ్యాతిచెందిన ప్రముఖ శిల్పం సోదరులు అర్కాట్ రామస్వామి ముదలియార్, అర్కాట్ లక్ష్మణస్వామి ముదలియార్‌ల శతజయంత్యుత్సవాలను కూడా నిర్వహించాలనినిర్ణయించారు. ఈసోదరులిద్దరూ ఒకరు వైద్య రంగంలోను, మరొకరు విద్యారంగంలోను గణతికెక్కారు.

ఈ పూర్వ విద్యార్థి సంఘానికి పూర్వ విద్యార్థి ప్రస్తుతం కర్నూలు ప్రభుత్వ-డిగ్రీ కాలేజి (పురుషులు) అధ్యక్షుడు అయిన శ్రీమేడమ్‌రాధాకృష్ణమూర్తి అధ్యక్షుడుగా ఎన్నికైనాడు. ఈ హైస్కూలు 1859-60లో ఏర్పడిందనీ, మురుగేశ ముదలియార్ ఇలయట్ తంబిపిళ్ళై, కె.ఎస్. రామారావు, వెంకట్రావు, పశుపతి అయ్యర్ వంటి మేధావులు ప్రధానోపాధ్యాయులుగా పని చేశారని శ్రీ మూర్తి అన్నాడు. వీరంతా ఎంతో భక్తిశ్రద్ధలతో, సమర్థతతో తమ విధులు నిర్వహించారన్నాడు.

ఈ హైస్కూలు స్థాపన జరిగి 1959-60నాటికి వందఏండ్లు గడిచిన, కొన్ని అనివార్య కారణాలవల్ల అప్పుడు నూరేండ్ల పండుగ చేసుకోలేకపోయిందనీ, ఇప్పుడు కొందరు పూర్వ విద్యార్థులు ఇందుకు పూనుకోడం హర్షదాయకమనీ అన్నాడు.

ఆంధ్ర తిలక్‌గా ప్రసిద్ధిచెందిన గూడిదెర్ల హరిసర్వోత్తమరావు,అర్కాట్ సోదరులు, మాజీ ముఖ్యమంత్రి సంజీవయ్య, అవధత్త మద్రాసు రాష్ట్రంలో శ్రీ నాయకంటి శంకరరెడ్డి, అంతర్జాతీయ ఖ్యాతి గడించిన నేత్రవైద్యుడు డాక్టర్ వి. శివారెడ్డివంటి ప్రముఖులంతా ఈ హైస్కూల్ పూర్వ విద్యార్థులే.

పూర్వ విద్యార్థుల శతజయంతి భవన శంఖుస్థాపనకూడా ఈ ఉత్సవాల సందర్భంలో జరుగుతుంది.

సూర్యాపేటకు రానున్న ఇటలీ ప్రధాని

సూర్యాపేట, జనవరి 6:

ఈనెల 10వతేదీన ఇటలీ ప్రధాని తన భారత పర్యటనలో భాగంగా స్థానిక కేథలిక్‌చర్చిని దర్శించనున్నాడు.

చివరి 4 ప్రదర్శనలు



రోజూ సా॥ 7గంటలకు
ఆదివారం చివరి ప్రదర్శన మ॥ 2 గం॥
Khan & Sons

వరదలకు మూలం నైసర్గిక వాతావరణం

బొంబాయి, జనవరి 6 :

అమెరికన్లకు జలుబుచేస్తే యూరపియన్లు సొమ్మారన్న సామెత విని గరంలో నవ్వుకునేవాడుకానీ, వాతావరణ శాస్త్ర పరిశోధనల ప్రగతి ఈ సామెతలో ఎంతో నిజమున్నదని అంటుంది అశ్చర్య పోయేస్తుంది. అమెరికా శీతల వాతావరణం మొత్తం ఖండం వాతావరణాన్ని ప్రభావితం చేస్తున్నదని శాస్త్రజ్ఞులు తెలియజేస్తున్నారు. అలాగే మధ్య భారతదేశంలో వరదలకు మూలం సౌత్ చైనా సముద్రమనీ, గంగానదిలో నీటిమట్టాన్ని నియంత్రించేది టిబెట్ వాతావరణ పరిస్థితులనీ-శాస్త్రవేత్తలు అనేక ఆసక్తికరమైన విషయాలు చెబుతున్నారు. దేశంలోని వాతావరణ పరిశోధనా కేంద్రంకు ఒకప్పుడు డైరెక్టర్ జనరల్‌గా పనిచేసిన 80ఏళ్ల అనుభవశాలి డాక్టర్ సి. రామస్వామి 1923.79 మధ్యకాలంలో భారతదేశంలోవచ్చిన వరదల తీరుతెన్నులను పరిశీలించి వాతావరణ శాస్త్ర రీత్యా వరదలకు మూల కారణాలను విశ్లేషిస్తూ ఒక గ్రంథం రాశాడు. వాతావరణశాస్త్ర ఇటీవల ఈ గ్రంథం ప్రచురించింది.

వాతావరణానికి దేశాలు, ఖండాలు అనే ఎల్లలు లేవని డాక్టర్ రామస్వామి తనగ్రంథంలో ప్రచారంగా పేర్కొన్నాడు. అయితే భవిష్యత్ వాతావరణాన్ని అంచనా వేసే శాస్త్రవేత్తలకు వివిధ దేశాల వాతావరణ స్థితిగతులకు సంబంధించిన నిరంతర సమాచారం సులభంగా అందుబాటులో ఉండాలని ఆయన అభిప్రాయపడ్డాడు. ఇండియాలో బ్రిటిష్ పాలన సాగిన రోజుల్లో డాక్టర్ రామస్వామి సలహా వేదవాక్కుగా చెలామణి అయ్యేది. తూర్పు రంగంలో విమానదాడులు జరపాలంటే రక్షణ వ్యూహాన్ని సిద్ధం చేయడంలో ముందు ఆయన్ను సంప్రదించేవాడు. అలాగే చైనాలోని అగ్రశ్రేణి వాతావరణ శాస్త్రవేత్తలు కూడా ఇటీవల డాక్టర్ రామస్వామి సలహా కోరడం విశేషం.

అది రబ్బాదం కాలంలో 63 వరదలను విశ్లేషించిన డాక్టర్ రామస్వామి స్వల్ప కాలానికి కాస్తంత దీర్ఘ కాలానికివాతావరణసూచన చేయడంలోనేర్పరి. వాతావరణాన్ని ముందుగా ఊహించడానికి ఆయన కొన్నివిశ్లేషణాత్మక పద్ధతులను సూచించాడు. ఉదాహరణకు మహానది సారవ్య ప్రాంతం వరదలు ఉప్పొంగడానికి సౌత్ చైనా సముద్ర జలాల్లో అంతర్లీనంగా తలెత్తే మార్పులు కారణమనీ, అలాగే కోసీ, బ్రహ్మపుత్రవరదల కవరికకు టిబెట్‌లోని ఎత్తైన ప్రాంతాలు కారణమనీ ఆయన తెలియజేశాడు. శరవేగమైన సమాచారాన్ని ముందుగా అర్థం చేసుకునే ప్రయత్నం చేయకపోతే, సూపర్ కంప్యూటర్ల ద్వారా వాతావరణ విశ్లేషణ నిరర్థకమని ఆయన అభిప్రాయపడుతున్నాడు.

వరద హెచ్చరిక చేసే ముందు శాస్త్రవేత్తలు చుట్టు పక్కల దేశాల వాతావరణ పరిస్థితుల గురించి పూర్తి అవగాహన ఏర్పరుచుకోవాలని డాక్టర్ రామస్వామి అన్నాడు. వర్షపు జల్లంతా ఒక్కచోట కేంద్రీకృతమై ప్రవహించే అరగాజి ప్రాంతాలు ఏవో శాస్త్రవేత్తలు ఇచ్చితంగా నిర్ధారణ చేసుకోవాలని ఆయన సూచించాడు. అలాగే ఒక్కో ప్రాంతం వాతావరణాన్ని ప్రభావితంచేసే నైసర్గిక ప్రాంతాలు ఏవో వాతావరణ శాస్త్రజ్ఞులు తెలుసుకుని ఉండాలని ఆయన అన్నాడు. ఇక ఆ తర్వాత అందుబాటులో ఉన్న సమాచారాన్ని చకచకా విశ్లేషించి అప్పుడు సూపర్ కంప్యూటర్లను ఉపయోగిస్తే వాతావరణ సూచనకు సంబంధించి పెటుగైన ఫలితాలు వస్తాయనీ ఆయన పేర్కొన్నాడు.

వరదలకు మూలకారణమైన భారీ వర్షాల గురించిన విశ్లేషణకు శాస్త్రవేత్తలు గతంలో అల్పప్రాధాన్యం ఇచ్చేవారని శ్రీరామస్వామి అన్నాడు. ఋతుపవన అల్పపీడన ప్రాంతాల మందగమనం వరదలకు కారణమనీ, ఋతుపవన అల్పపీడన ప్రాంతాల పరంపర వల్ల లేదా ఉపానువల్ల వరదలొచ్చాయనీ శాస్త్రవేత్తలు ప్రకటిస్తుంటారు గానీ, అల్పపీడన ప్రాంతాలు ఎందుకు ఏర్పడ్డాయో వారు కారణాలు చెప్పరని ఆయన వ్యాఖ్యానించాడు. భారత దేశంలోనైతే ఋతుపవనాలు ఒక్కో ప్రాంతానికి పరిమితంకావు. మొత్తం దేశమంతా వ్యాపించి ఉన్న వాతావరణంలో ఒక భాగంగా ఇప్పుడిప్పుడే శాస్త్రజ్ఞులు గుర్తించినట్లు ఆయన చెప్పాడు. భారత ఉపఖండం వెలుపల వాతావరణ పరిస్థితుల ప్రభావం కూడా దేశంలో వరదలు ఏర్పడడంలో ప్రధానపాత్ర వహించగలదన్న సంగతి ఇంతవరకు శాస్త్రవేత్తలు దృష్టిని ఆకట్టుకోలేదని ఆయన పేర్కొన్నారు.

ఎన్జీఓలపై ఇంత ప్రేమ ఎప్పటి నుంచి ?

హైదరాబాద్, జనవరి 6:

రాష్ట్రముఖ్యమంత్రి తనపై వచ్చిన ఆరోపణలు బుజువైనందున, పదవి కాపాడుకోవడానికే పదివాయదంలో ఉద్యోగులతో కల్లిబొల్లి కబుర్లు చెబుతున్నారని రాష్ట్ర హరిజన,గిరిజనసంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీజి.ఎన్. దళరథ్ విమర్శించాడు.

నిజస్వరూపం తెలియటంతో 9న జరిగే సభకు జనం రారేమో అన్న భయంతో కనీసం ఉద్యోగులనైనా పాల్గొనేలా చేయడానికే ముఖ్యమంత్రి యీపని చేశారని ఆయన ఆరోపించాడు.

ఉద్యోగులపై అంత అభిమానమే వుంటే 9లోగా 52రోజుల సమ్మె కాలానికి జీతాలు యిస్తానని, తీసివేసిన ఉద్యోగులను చేర్చుకుంటానని ప్రకటన చేయాలని ఆయన డిమాండ్ చేశాడు. ముఖ్యమంత్రి విషయం మన రందరికీ తెలిసినదే కనుక 9న జరిగే వాక్కోట్సవాలలో పాల్గొనరాదని ఆయన ఉద్యోగులకు, నాయకులకు విజ్ఞప్తి చేశాడు.

బలహీనవర్గాల వారికి ఆర్థిక సహాయం

కర్నూలు, జనవరి6:

ఐ.ఆర్.డి.పి పథకం క్రింద కర్నూలుజిల్లా కల్లూరు మండలం తడకనపల్లి గ్రామంలో బలహీన వర్గాలకు చెందిన 25 మందికి రూ.1.40లక్షల ఆర్థిక సహాయం అందించారు. మైనారిటీ-వర్గాల ఆర్థిక సంస్థ ఎనిమిది మందికి ఆర్థికసహాయం చేసింది.

జిల్లాలోని బలహీన వర్గాల సామాజిక ఆర్థికాభివృద్ధికి ఎన్నో పథకాలుఅమలు చేయబడుతున్నాయని డి. ఆర్. డి. ఎ. డైరక్టర్ శ్రీ పి.ఎస్.చౌదరి తెలిపాడు. ఈ పంపిణీ కార్యక్రమంలో జిల్లా పున్నాలిగాడుంతో పాటు పంజాబ్ నేషనల్‌బ్యాంక్ ప్రతినిధులు కూడా పాల్గొన్నారు.

విజయవాడ.. అలంకార్ 4ఆటలు; విజయవాడ... సాయిరాం 4ఆటలు;
విజయవాడ... బిక్రియక్ 4ఆటలు; కైకూరు.... విజయలక్ష్మి 4ఆటలు;
మచిలీపట్నం... కృష్ణకిషోర్ 4ఆటలు; గుడివాడ... శరత్ 3ఆటలు;
హనుమాన్ చౌరస్తా.... K.S.టాకీస్ 4ఆటలు; నందిగామ... లక్ష్మీపూర్ణ 4ఆటలు;
కంచికచర్ల.... నక్షత్ర 4ఆటలు

నేడే బ్రహ్మాండమైన విడుదల

నేటి నుండి ఆదివారం వరకు రోజూ 4 ఆటలు

వెంకటేశ 70mm ఎ/సి నారాయణగూడ 11.00 2.00 6.00 9.00
రాజధాని 70mm ఎ/సి దిల్‌సుఖ్‌నగర్ 11.45 2.45 6.45 9.45
రామ్ ఎ/సి(లాలాపేట) 11.15 2.15 6.15 9.15
శ్రీదేవి ఎ/సి (లింకంగూడ) 11.45 2.45 6.45 9.45
అశోక్ ఎ/సి (కాంబాగ్) రోజూ ఉ. 10.15 గం.కు
రామాటాకీస్ వరంగల్
అశోక్ హనుమకొండ
నైజాం : శ్రీగణేశ్ సాయివిలింస్, ఫోన్ : 77892ఎ.పి

మీమ్మల్ని కడుపుబ్బ నవ్వించే హాస్య సన్నివేశాలతో శృంగారం జోడించి, అందాలతారలతో నిర్మించిన చిత్రరాజం

నేడే బ్రహ్మాండమైన విడుదల !

స్కైలైన్ 70mm 4 ఆటలు 1.45 3.45 6.45 9.45 మరియు రేపటి నుండి లాంబా 70mm

"నాట్ నా డార్లింగ్"

అడ్వాన్సు బుకింగ్ ఉ॥ 11 నుండి సా. 6 గం. వరకు నిర్విరామంగా గలదు.

నేడు టి.వి.లో

ఉ. 7.30 వందేమాతరం, సుప్రభాత్
7.35 హిందీవార్తలు
7.45 ఉల్టా-పుల్టా
7.50 పెర్సనాలిటీ ఆఫ్ ది వీక్
8.05 ఇంగ్లీషు వార్తలు
8.50 భారత-వెస్ట్ ఇండీస్ జట్ల మధ్యఅహమ్మదాబాద్‌లో జరిగే 5వదిన రోజు అంతర్జాతీయ క్రికెట్ మాచ్ ప్రత్యక్ష ప్రసారం
సా. 6.25 మహిళల కార్యక్రమం
6.40 యువత-శాంతి
6.50 కుటుంబసంక్షేమ కార్యక్రమం
7.05 చిత్రలహరి
7.30 వార్తలు
7.40 చిత్రలహరి తరువాయి భాగం
8.00 ఖనిజ అన్వేషణ
8.10 సుప్రభాతం-సీరియల్

జాతీయ కార్యక్రమాలు

8.40 సమాచార్
9.00 మనోరంజన్-సీరియల్
9.30 ఆంగ్లంలో వార్తలు
9.50 ప్రశ్నమంచ్
10.20 ఇస్మాయిల్‌పర్చంట్‌తో ఇంటర్వ్యూ
10.50 పాశ్చాత్య సంగీతం
11.15 ముఖ్య వార్తలు

ఆంధ్రపత్రిక

పాఠకులకి శుభవార్త!

ఎనిమిది దశాబ్దాలుగా
లక్షలాది మందిని అలరిస్తున్న
ఆంధ్రపత్రిక దినపత్రిక అందిస్తున్న
మరో అనుబంధం
హరివిల్లు !
వినోదం, విజ్ఞానం మేళవించి
వింతలను విశేషాలను రంగరించి
ఆంధ్రపత్రిక దినపత్రిక అందిస్తున్న
రంగు రంగుల అనుబంధం
హరివిల్లు !
ఆదివారం అనుబంధంతో పాటు
ప్రతి ఆదివారం వెలువడే
హరివిల్లు
నవరసాల జల్లు !
10-1-'88 నుంచి ప్రారంభం
ఆంధ్రపత్రిక హరివిల్లు సొరభం!